ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
వరంగల్ : fb.com/vaartha Digital
Published from Warangal, Karimnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
19-4-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 78 పేజీలు: 8+16 వెల: 8.00

పార్లమెంటు నిరవధిక వాయిదా
హర్మూజ్ జలసంధిలో ఐఆర్జీసీ కాల్పులు 5

బిల్లును ఓడించి మహిళల స్వప్నాలను చిదిమేశారు..
రిజర్వేషన్ల కోసం మహిళలు 40 యేళ్లుగా ఎదురుచూస్తున్నారు
పార్లమెంటులో ఏం జరిగిందో దేశం మొత్తం చూసింది
విపక్షాలు చేసిన తప్పునకు నన్ను క్షమించండి
మహిళా లోకం వారిని శిక్షించి తీరుతుంది
జాతినుద్దేశించి ప్రధాని మోడీ

మహిళలకు క్షమాపణ చెబుతున్నా..

నారీశక్తిని అడ్డుకోవాలని విపక్షాలు యత్నించడం బాధాకరం

శనివారం జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించి విపక్షాలు తప్పుచేశాయని ప్రధానిమోడీ ధ్వజమెత్తారు. బిల్లు అమలు చేయనందుకు మహిళలను క్షమాపణ కోరుతున్నానన్నారు. మహిళా రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నామని, కొందరు మాత్రం నారీ శక్తిని ఎదగకుండా మహిళల స్వప్నాన్ని చిదిమేశారని, బిల్లును ఎలా అడ్డుకున్నారో దేశం మొత్తం చూసిందన్నారు. అన్ని రాజకీయపార్టీలతో తాను స్వయంగా మాట్లాడానని, బిల్లుకు మద్దతి వ్వాలని స్వయంగా కోరానని, మహిళా రిజర్వేషన్ల పరంగా అవసరమైతే మీరే ఆ క్రెడిట్ తీసుకున్నా పర్వాలేదని చెప్పానని గుర్తుచేసారు. అయినా కూడా కుటుంబ రాజకీయ పార్టీలు ఈ బిల్లును అడ్డుకున్నాయని ఆవేదన వ్యక్తంచేసారు. దేశ మహిళాలోకానికి క్షమాపణలు చెపుతున్నా నని మోడీ పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలు తమకు చేసిన అవమానాన్ని మహిళలు ఎన్నడూ మర్చిపోరు, మహిళా మనసులో వాళ్లు చేసిన పని ఎప్పటికీ నిలిచిపోతుందని, మహిళ రిజర్వే షన్ల బిల్లును అడ్డుకున్న నాయకులకు క్షేత్రస్థాయిలో మహిళలే సమాధానం చెప్తారని ప్రధాని అన్నారు. కొందరికి దేశం కంటే రాజకీయాలే ఎక్కువని కానీ తమకు మాత్రం దేశ ప్రయోజనాలే ముఖ్యమని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. పార్లమెంటులో ముందురోజు జరిగిన వ్యవహారంపై ఆయన శనివారం జాతినుద్దేశించి ప్రసంగించారు. ఆ క్రమంలోనే విపక్షాలపై ఆయన విరుచుకు పడ్డారు. కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, సమాజ్‌వాదీ వంటి కుటుంబ వారసత్వ పార్టీలు బిల్లుకు వ్యతిరేకంగా చప్పట్లు కొట్టి మహిళల ఆత్మాభిమానంపై దాడి చేశాయన్నారు. మహిళా రిజర్వేషన్లను ఆపి సంబరాలు చేసుకున్నారని మండిపడ్డారు. వారిని మహిళా లోకం >>2

ఓడిన మోడీ అహంకారం

జెడ్పీటీసీ, ఎంపీటీసీ పోల్స్

వేసవి తర్వాతే

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

ఓటర్ల మ్యాపింగ్‌కు ఎన్నికల సంఘం ఆదేశాలు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్18: రాష్ట్రంలో మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణకు త్వరలోనే నోటిఫికేషన్ రాబోతుందని ప్రచారం జరుగుతున్న వేళ ఈ ఎన్నికల నిర్వహణపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఈ వేసవి కాలం ముగిశాకే జెడ్పీటీసీ,ఎంపిటీసీ ఎన్నికలు జరగవచ్చని అన్నారు. శనివారం సచివాయలంలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించిన ఆయన పలు కీలక అంశాలపై స్పందిస్తూ ఎన్నికలు ఈ సమ్మర్ అయ్యాకే నిర్వహించ బోతున్నట్లు స్పష్టం చేశారు. కాగా, మండల పరిషత్,జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణ దిశగా ఈ దిశగా రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్‌ఈసీ) కీలక నిర్ణయం తీసుకున్నది. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి అందిన తాజా ఓటర్ల జాబితా డాటా ఆధారంగా గ్రామ పంచాయతీ వార్డులవారీగా ఓటర్ల మ్యాపింగ్ చేయాలని ఎస్‌ఈసీ ఆదేశాలు జారీ చేసింది. జడ్పీ సీఈవోలు, డీపీవోలు, ఎంపీడీవోలు యుద్ధప్రతిపాదికన ఈ ప్రక్రియను పూర్తిచేయాలని ఎస్‌ఈసీ కార్యదర్శి లింగ్యా నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. 2026 ఫిబ్రవరి 5 నాటి కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా డాటా ఆధారంగా మండలాల వారీగా జాబితాలను రూపొందించాలని ఎస్‌ఈసీ ఆదేశించింది. ఈ జాబితాలను గ్రామ పంచాయతీ వార్డు రోల్స్‌కు మ్యాపింగ్ చేయాల్సి ఉంటుంది. కొత్త డేటాను పాత జాబితాలతో పోల్చి చూసిన ప్పుడు ఏవైనా వ్యత్యాసాలు కనిపిస్తే, వాటిని గుర్తించి ఈనెల 23వ తేదీలోగా నివేదించాలని >>2

చంద్రబాబుకూ

నితీష్ పరిస్థితి

బిజెపితో పొత్తు పెట్టుకునే పార్టీలకు మనుగడ లేదు..

సిఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్18: బిజెపితో పొత్తు పెట్టుకున్న పార్టీలకు మనుగడ ఉండదని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బిహార్ మాజీ సిఎం నితీశ్‌కుమార్,మహారాష్ట్ర మాజీ సిఎం ఏక్‌నాథ్ షిండే పరిస్థితి చూస్తునే ఉన్నామని,భవిష్యత్‌లో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో బిజెపికి సీట్లు తక్కువగా ఉన్నాయని అందుకే టిడిపికి ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. భవిష్యత్‌తో బిజెపి బలం పెరిగితే టిడిపిని పక్కన పెడతారని అన్నారు. ఢిల్లీ పర్యట నలో ఉన్న సిఎం రేవంత్‌రెడ్డి అక్కడ శనివారం మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికేనని వాటిని అమలు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వాలేనని అన్నారు. >>2

న్యూఢిల్లీలో మీడియాతో సిఎం రేవంత్

2023 మహిళా బిల్లుకు వెంటనే మద్దతిస్తాం

నియోజకవర్గాల పునర్విభజనపై అఖిలపక్షం జరపాలి

మూడొంతుల మెజారిటీ వస్తే రాజ్యాంగాన్ని మార్చివేయాలని బిజెపి దురుద్దేశం

తప్పుడు చట్టాలను ఎప్పుడూ తిప్పికొడతాం

ఢిల్లీలో మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్18: మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన, నియోజకవర్గాల పెంపు బిల్లుల ముసుగులో రాజ్యాంగంమార్పు,రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ మరోసారి చేసిన ప్రయత్నాన్ని కాంగ్రెస్ పార్టీ, ఇతర విపక్షా లు కలిసి ఓడించాయని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. బిల్లులు వీగిపోవడం కేవలం కేంద్రంలోని అధికార పార్టీ ఓటమే కాదు బీజేపి చిత్తశుద్ధికూడా అని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి చిత్తశుద్ధి సరిగా లేనందునే రాజ్యాంగసవరణ బిల్లు వీగిపోయిం దన్నారు. పార్లమెంట్‌లో ఓడిపోయింది బీజేపీ ప్రభుత్వ దురుద్దేశ మేనన్నారు. ఈ బిల్లులు వీగిపోవడానికి కారణమైన నేతలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సీఎం తెలిపారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 543 సీట్లలో 1/3 వంతు సీట్లు, రాష్ట్రాల శాసనసభల్లో 1/3 వంతు సీట్లు మహిళలకు రిజర్వేషన్లు కల్పించేలా మహిళా రిజర్వేషన్లపై సోమవారం వరకు కొత్త చట్టాలను రూపొందించి పార్లమెంట్ ముందుకు తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచిం చారు. అలా బిల్లులెస్తే ఇండియా కూటమితో కలిపి >>2

హర్మూజ్ మళ్లీ మూసివేత

ఇచ్చిన హామీలను విస్మరించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్: ఇరాన్ 2

శనివారం జగిత్యాలలో బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కెటిఆర్, హరీష్ తదితరులు

జగిత్యాల నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర

కెసిఆర్ సభ పెడితే కొందరికి గుబులు

అబద్ధాలతో సిఎం రేవంత్ పాలన: కెటిఆర్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని జగిత్యాల నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర మొదలు అవుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారకరామారావు అన్నారు..జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 20 న నిర్వహించనున్న మాజీ సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను మాజీ మంత్రి హరీష్ రావు తో కలిసి కెటిఆర్ పరిశీలించారు.అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని కలిసిన బహిరంగ సభ నిర్వహించే పాత బస్టాండ్ లోని వివేకానంద స్టేడియాన్ని పరిశీలించిన అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మాట్లాడారు.జగిత్యాల లో జీవన్ రెడ్డిచేరిక అంశంతో ఒక పండగ వాతావరణం కనిపిస్తుందన్నారు. రాష్ట్రంలో రాజకీయ పునరేఖీకరన జరుగుతుం దని వివరించారు.సింహంలాగా కెసిఆర్ బయటకు వస్తున్నారంటే గుంటనక్కల గుండెల్లో రైలు పరిగెడుతున్నాయ న్నారు.దాదాపు సంవత్సర తర్వాత కేసీఆర్ బయటకు వస్తుంటే కాంగ్రెస్ కుట్రలు కుతంత్రాలకు తెర లేపుతున్నారని మండిపడ్డారు.జగిత్యాల లో జరిగే జైత్ర యాత్ర సభ ను అడ్డుకునే చిల్లర పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు.ఇంతకాలం గుర్తులేని మేడిగడ్డ కు సీఎం రేవంత్ రెడ్డి వెళ్లి చూస్తారట.. కెసిఆర్ వస్తున్నాడన్న భయంతోనే అదే రోజు రేవంత్ రెడ్డి వెళ్తున్నాడన్నారు. ఆయన ఇక్కడికి వస్తుంటే కోరుట్ల నుండి వచ్చే వాళ్ళను రానీయకుండా చిల్లర పాలిటిక్స్ చేస్తున్న రేవంత్ రెడ్డి ఇక్కడ ఉన్న హైబ్రిడ్ ఎమ్మెల్యే చూస్తున్నారన్నారు.ఎమ్మెల్యే ని క్రాస్ బ్రీడ్ అనాల్నా లేక హైబ్రిడ్ అనాల్నా అర్థం అవ్వడం లేదు.ఏ పార్టీలో ఉన్నాడో ఆయనకే తెలియదన్నారు.జగిత్యాల వేదిక నుండి మేము అందరం మాట్లాడితే జైత్ర యాత్ర, దండయాత్ర మొదలు అవుద్ది.. రేవంత్ భరతం పడతారని సీఎం కు భయం పట్టుకుందన్నారు. అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ జీవన్ రెడ్డి చేరిక ఉత్తర తెలంగాణలో పార్టీకి బలాన్ని ఇస్తుందన్నారు.విలువలతో కూడిన రాజకీయ నాయకుడు జీవన్ రెడ్డి అని పేర్కొన్నారు.లోక్‌సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేనిలోటు తెలుస్తోం దని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పెదవులు మూసు కుని కూర్చున్నారని మండిపడ్డారు. ఈ సమావేశం లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా అధ్యక్షుడు విద్యా సాగర్ రావు, ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, సంజయ్, రాజేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

కేంద్ర ఉద్యోగులకు

2% డిఎ పెంపు

గ్రామీణ సడక్ యోజన మూడేళ్లు పొడిగింపు

ఎపికి రూ.9889 కోట్లతో రైల్వే ప్రాజెక్టులు

కేంద్ర కేబినెట్ నిర్ణయాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: ఆంధ్రప్రదేశ్ తీరప్రాం తంలో రవాణా వ్యవస్థను మరింత బలో పేతం చేసే దిశగా కేంద్ర రైల్వేశాఖ ఒక భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. అత్యంత రద్దీగా ఉండే చెన్నై హౌరా ప్రధాన మార్గం లో భాగంగా, నిడదవోలు నుంచి దువ్వాడ వరకు మూడు, నాలుగో రైల్వేలైన్ల నిర్మాణా నికి ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. ఈ మెగా ప్రాజెక్టు 198 కిలోమీటర్ల నిర్మాణా నికి రూ. 9889 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా.మౌలిక సదుపా యాలు అత్యంత ఆధునికంగా ఉంటాయి. గోదావరి నదిపై 4.3 కిలోమీటర్ల పొడవైన భారీ రైల్వే వంతె నను నిర్మించనున్నారు. 2.67 కిలోమీటర్ల వయాడక్ట్, 3 ప్రధాన బైపాస్ లైన్ల నిర్మాణం చేపట్టనున్నారు. కొత్త అలైన్‌మెంట్ వల్ల ప్రస్తుత మార్గం కంటే దూరం సుమారు 8 కిలోమీటర్లు తగ్గుతుంది, ఇది ప్రయాణ సమయాన్ని ఆదా చేస్తుంది.ఆర్థిక, పర్యావరణ ప్రయోజనాలుఈ ప్రాజెక్టు కేవలం రైల్వేలైన్ మాత్రమే కాదని,ఇది ఒక ఉపాధి కల్పన పొదుపు మార్గం కూడా కేంద్ర రైల్వేశాఖ అభిప్రాయపడింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండుశాతం కరవు భత్యం పెంచేందుకు కేబినెట్‌లోనిర్ణయించారు. ఉద్యోగులు, పింఛను దారు లకు 2026 జనవరి ఒకటవ తేదీనుంచి ఈ కొత్తగా పెంచిన రెండుశాతం డిఎ అమలవుతుంది. ప్రస్తుతం మూలవేతనంలో 58 శాతంగా ఉన్న కరవు భత్యం పెంపును ప్రస్తుత ధరలకు అనుగుణంగా రెండుశాతం >>2

రాష్ట్ర బిజెపి చీఫ్ రాంచందర్ రావు

హౌస్ అరెస్ట్

సిఎం నివాసం ముట్టడికి వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్18: తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రాంచందర్‌రావును పోలీసులు గృహ నిర్బంధం చేశారు. మహిళా బిల్లుకు వ్యతిరేకంగా ఓటేసిన కాంగ్రెస్ వైఖరికి నిరసనగతా దేశ వ్యాప్తంగా ఎన్డీయే నిరసనలకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా రాష్ట్ర బిజెపి నాయకత్వం సిఎం రేవంత్‌రెడ్డి వద్ద నిరసన చేపట్టాలని నిర్ణయించింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆ పార్టీ నేతలను హౌస్ అరెస్ట్‌లు చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు >>2

రేపు రైతు భరోసా నిధుల పంపిణి

భూపాలపల్లి జిల్లాలో విడుదల చేయనున్న సిఎం రేవంత్‌రెడ్డి 2

జగిత్యాలలో బిఆర్ఎస్ బహిరంగ సభ ఎందుకు?

ఆపార్టీని ప్రజలు వ్యతిరేకించారు

కెసిఆర్ మాయాంలో ఖజానా ఖాళీ: మంత్రి అడ్లూరి

జగిత్యాలలో మీడియాతో మంత్రి అడ్లూరి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలోనే రాష్ట్ర ఖజానా ఖాళీ కావడమే కాకుండా లక్షల కొద్ది రాష్ట్రం అప్పుల పాలు అయిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 20వ తేదీన నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ మీటింగ్ జీవన్ రెడ్డి చేరిక సభనా..? బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభనా..? ప్రకటించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలపాలి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మోతే రోడ్ లోని పార్టీ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నందయ్య, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణితో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఎక్కడ బహిరంగ సభలు ఏర్పాటు చేసుకున్న తమకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. ఈనెల 20వ తేదీన జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే సభపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు క్లారిటీ ఇవ్వాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అడ్డగోలుగా అక్రమ సంపాదన చేసిన డబ్బుతో జగిత్యాల సభకు జన సమీకరణ చేస్తున్నారని మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. కేవలం 12వేల నుండి 15వేల మందితో సభ నిర్వహించుకునే స్థలంలో నియోజకవర్గానికి ఒక ఇన్ చార్జీని నియమించి జన సమీకరణ చేస్తున్నారని మంత్రి అన్నారు. సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి పార్టీ వీడడం బాధాకరంగా ఉందని మంత్రి అన్నారు. పార్టీ వీడుతున్న జీవన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలను మంత్రి ఖండించారు. బీఆర్ఎస్ పార్టీ గొప్పగా పనిచేసిందని జీవన్ రెడ్డి అంటున్నారని మరి బీఆర్ఎస్ పార్టీ గొప్పగా పని చేస్తే 2023 ఎన్నికల్లో ప్రజలు ఎందుకు ఓట్లు వేయలేదని మంత్రి ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో ఒక ఎంపీ స్థానంలో బీఆర్ఎస్ పార్టీ గెలవలేదని, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి సాధించిందని, పంచాయతీ ఎన్నికల్లో మున్సిపల్ ఎన్నికల్లో సైతం అధికార కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సీట్లు సాధించిందని మంత్రి వివరించారు. జీవన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించడం తగదని ఎందుకు రేవంత్ రెడ్డి దిగిపోవాలని మంత్రి ప్రశ్నించారు. రాష్ట్రంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డులు ఇచ్చినందుకు..? నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తున్నందుకా..? రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తున్నందుకా..? ఎందుకు రేవంత్ రెడ్డి దిగిపోవాలని జీవన్ రెడ్డి కోరుకుంటున్నారని మంత్రి ప్రశ్నించారు. జగిత్యాల జిల్లాలో మిగిలిపోయిన అభివృద్ధి పనులు పూర్తి చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జిల్లాకు ఆహ్వానించి జగిత్యాల జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జగిత్యాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ తో కలిసి పనిచేస్తా.. ..జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూప్రజా ప్రతినిధిగా ఉన్న ప్రతి ఒక్కరు ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం కావాలని కోరుకుంటారని అందరు ప్రజాప్రతినిధులు లాగా తాను కూడా జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కొనసాగాలని కోరుకుంటున్నాను అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు మంత్రివర్గ సహచరులు తనతో ఆప్యాయంగా మాట్లాడుతారని అందుకే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతో కలిసి పని చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

శనివారం న్యూఢిల్లీలో మీడియాతో కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ. చిత్రంలో జైరామ్ రమేష్

పోల్స్ వేసవి తర్వాతే

>> అధికారులను ఎస్ఈసీ ఆదేశించింది. మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణలో ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా ఉండేందుకు ఈ ప్రక్రియ అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల గడువు సమీపిస్తుండటంతో, ఓటర్ల విభజనతోపాటు వార్డుల వారీగా స్పష్టమైన ఓటర్ల జాబితా సిద్ధం కావడం అత్యవసరం. పంచాయతీ, మండల, జిల్లా స్థాయిలో ఓటర్ల సంఖ్యను కచ్చితంగా నిర్ధారించడం ద్వారా ఎన్నికల నోటిఫికేషన్‌కు మార్గం సుగమం కానున్నది. ఎస్ఈసీ తాజా ఆదేశాలతో జిల్లాల్లోని ఎన్నికల యంత్రాంగం, పంచాయతీరాజ్ అధికారులు ఓటరు లిస్టు మ్యాపింగ్ ప్రక్రియలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించారు. ఇక జిల్లా, మండల పరిషత్ ఎన్నికలే మిగిలాయి. ఓటర్ల జాబితా అప్‌డేట్ ప్రక్రియ యుద్ధప్రాతిపదికన చేపడుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వేసవి కాలం దాటిన తర్వాతే రాష్ట్రంలో పరిషత్ ఎన్నికల నగారా మోగించేందుకు సన్నద్ధమవుతోందని తెలుస్తోంది.

రాంచందర్‌రావు హౌస్ అరెస్ట్

>> బయటకు రాకుండా తార్నాకలోని ఆయన నివాసం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. తనను హౌస్ అరెస్ట్ చేయడం పట్ల రామచందర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో మహిళల గొంతు నొక్కారు.. ఇక్కడ మా గొంతు నొక్కుతున్నారని, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో ప్రదర్శించిన తీరు పూర్తిగా బానిస మనస్తత్వానికి నిదర్శనం. విదేశీయుడైన ఏఓ హ్యూమ్స్ స్థాపించిన పార్టీగా ప్రారంభమైన కాంగ్రెస్.. ఈరోజు ఒక కుటుంబానికి మాత్రమే కట్టుబడి, అదే కుటుంబానికి బానిసలా పనిచేస్తున్న నాయకత్వాన్ని చూస్తున్నామని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం లేదు.. కుటుంబాధిపత్యం మాత్రమే ఉంది. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వంటి ఒకే కుటుంబానికి చెందినవాళ్లే రాజకీయాల్లో ఉండాలి.. సాధారణ మహిళలు ఎదగకూడదనే ఫ్యూడల్ మనస్తత్వం కాంగ్రెస్‌లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. 2023లో మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు అదే బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. మహిళా సాధికారతపై మాటల్లో మద్దతు, కానీ ఆచరణలో వ్యతిరేకత.. ఇదే కాంగ్రెస్ అసలు స్వభావం.మహిళలకు 33శాతం రిజర్వేషన్ వస్తే సామాన్య మహిళలకు అవకాశాలు పెరుగుతాయి. ఇదే కాంగ్రెస్‌కు ఇష్టం లేదు. ఎందుకంటే వారి రాజకీయాలు కుటుంబాల చుట్టూ తిరుగుతాయి. అందుకే ఈ బిల్లును అడ్డుకున్నారు. పార్లమెంట్‌లో జరిగిన ఓటమి కేవలం ఒక బిల్లుదే కాదు.. అది దేశంలోని మహిళల ఆశల ఓటమి.దక్షిణాదిఉత్తరాది అనే వాదనలు, హైబ్రిడ్ ఫార్ములా వంటి అంశాలు అన్నీ కూడా అసలు విషయాన్ని తప్పుదోవ

హైదరాబాద్‌లో శనివారం బిజెపి రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావును హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

పట్టించేందుకు తీసుకొచ్చినవే. అసలు విషయం ఒక్కటే.. మహిళా రిజర్వేషన్‌ను అడ్డుకోవడం.మహిళలకు రిజర్వేషన్ ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుంచో అడ్డంకులు సృష్టిస్తోంది. గత 30 ఏళ్లుగా ఈ బిల్లును వాయిదా వేస్తూ వచ్చింది. ఇప్పుడు మళ్లీ అదే పని చేసింది.మహిళలకు న్యాయం చేయకుండా, మాటల్లో మాత్రం మద్దతు ఇస్తున్నట్లు చెప్పడం కాంగ్రెస్ మోసం. నిజంగా మహిళా రిజర్వేషన్‌కు వ్యతిరేకం కాదంటే, ఎందుకు ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేశారు?మహిళల హక్కులను అడ్డుకున్న కాంగ్రెస్‌ను ఎప్పటికీ క్షమించరాదు. తెలంగాణ మహిళలు ఈ ద్రోహాన్ని గుర్తుంచుకోవాలి.ఈ అన్యాయానికి నిరసనగా మేము సీఎం రేవంత్ రెడ్డి నివాసాన్ని ముట్టడించేందుకు బయలుదేరితే, మమ్మల్ని హౌస్ అరెస్ట్ చేశారు. మాకు నిరసన తెలిపే హక్కును కూడా కాలరాస్తున్నారు.ఒకవైపు మహిళా రిజర్వేషన్‌ను అడ్డుకుంటున్నారు.. మరోవైపు మా నిరసనలను అడ్డుకుంటున్నారు. ఇది పూర్తిగా ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన.ఈరోజు పరిస్థితి చూస్తే తెలంగాణలో ఎమర్జెన్సీ తరహా పరిస్థితులు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ చీకటి రోజులను తిరిగి తీసుకురావడానికి ప్రయత్నిస్తోందన్నారు.

హర్ముజ్ మళ్లీ మూసివేత

ఇచ్చిన హామీలను విస్మరించిన ట్రంప్: ఇరాన్

టెహ్రాన్, ఏప్రిల్ 18: ప్రపంచానికి ఇరాన్ మళ్లీ షాకిచ్చింది. హర్ముజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ప్రకటించిన కొన్ని గంటల్లోనే తిరిగి మూసేసింది. అమెరికా అనుసరిస్తున్న విధానమే దీనికి కారణమని ఆరోపించింది. హర్ముజ్ జలసంధిని మూసేస్తున్నట్లు ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్ఇసి) ప్రకటించింది. ఇటీవల హర్ముజ్ జలసంధిని అమెరికా దిగ్బంధించిన సంగతి తెలిసిందే. అయితే, ఇరాన్ హర్ముజ్ జలసంధిని తెరిచినప్పటికీ, అమెరికా మాత్రం ఈ దిగ్బంధనాన్ని తొలగించలేదు. పైగా తమ నౌకల్ని అమెరికా అడ్డుకుంటోందని ఇరాన్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో హర్ముజ్ జలసంధిని తిరిగి మూసేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. దిగ్బంధనం పేరుతో సముద్రంపై అమెరికా దోపిడీ, దౌర్జన్యానికి పాల్పడుతోందని ఇరాన్ ఆరోపించింది. అమెరికాతో కుదిరిన ఒప్పందం మేరకు హర్ముజ్‌ను తరిచామని, అయితే, ఈ ఒప్పందాన్ని అమెరికా ఉల్లంఘించిందని ఇరాన్ విమర్శించింది. హర్ముజ్‌ను ఇరాన్ తిరిగి మూసేయడంతో మళ్లీ గతంలోలాగే ఇరాన్ సెంట్రల్ మిలిటరీ కమాండ్ పూర్తి పర్యవేక్షణ చేపడుతోంది. సముద్ర జలాలపై గట్టి నిఘా ఉంటుందని తెలిపింది. ఇరాన్ నిర్ణయంతో ఈ జలసంధి నుంచి నౌకల రవాణా నెమ్మదించింది. హర్ముజ్‌ను అమెరికా దిగ్బంధించినంత కాలం తాము జలసంధిని మూసివేసి ఉంచుతామని ఇరాన్ ప్రకటించింది. అయితే, ఈ విషయంలో అమెరికా వైఖరి భిన్నంగా ఉంది. తమరో ఒప్పందం కుదుర్చుకునే వరకుహర్ముజ్ దిగ్బంధనం కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. ఇదే సమయంలో ఇరాన్ తమ దేశంలోని పలు ఎయిర్‌పోర్టులను తిరిగి తెరుస్తున్నట్లు ప్రకటించింది. విమానాలరాకపోకలకు అనుగుణంగా అనుమతులిస్తున్నట్లు ఇరాన్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ ప్రకటించింది.

2% డిఎ పెంపు

>> పెంచాలని నిర్ణయించారు. పెంచిన కరువు భత్యంతో డిఎ, డిఎపరిహారాలు మొత్తం 6791.24 కోట్లు సాలీనా ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం పడుతుంది. ఈ పెంపు వల్ల 50.46 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 68.27 లక్షలమంది పింఛన్‌దారులకు ప్రయో జనం కలుగుతుందని కేబినెట్ అనంతరం సమాచారమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఏడో వేతన సంఘం చేసిన సిఫారసుల ఆధారంగానే ఈ డిఎ పెంపు నిర్ణయించారు. అలాగే సముద్ర బీమా రక్షణకోసం రూ. 12,980 కోట్ల హామీతో భారత్ మారిటైమ్ ఇన్సూరెన్స్ పూల్ ఏర్పాటుచేసేందుకు కేబినెట్ నిర్ణయించింది. బిఎంఐ పూల్‌గా పిలిచే ఈ ప్రాజెక్టుతో భారతీయ నౌకలు విదేశీబీమాపై ఆధారపడటం తగ్గుతుందని నిర్ణయించారు. హాల్, మెషినరీ, కార్గో, పి-ఐ, యుద్ధప్రమా దాలు వంటి అన్ని జలవనరులపై ముప్పులకు ఈ బీమా కవరేజి ఇస్తుంది. బీమాపూల్ సభ్యులుగా ఉన్న బీమాసంస్థలురూ.950 కోట్ల మొత్తం అండర్‌రైటింగ్ సామర్థ్యం ఉపయో గించి పాలసీలు జారీచేస్తాయి. ఈ బీమాపూల్ ఏర్పాటు, పనితీరును పర్యవేక్షించేందుకు ఒకపాలకమండలిని కూడా ఏర్పాటుచేస్తారు. అలాగే ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మీదుగా 15 జిల్లాలను కవర్‌చేస్తూ మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులు ఏర్పాటుచేసేందుకు నిర్ణయించారు. ఈ నెట్‌వర్క్‌తో భారత రైల్వేల నెట్‌వర్క్ సుమారు 601 కిలోమీటర్లు పెరుగుతుంది. ఈప్రాజెక్టుల అంచనా వ్యయం రూ.24,815 కోట్లవరకూ ఉంది. 2030-31 నాటికి ఈప్రాజెక్టులు పూర్తిచేయాలని లక్ష్యం విధించారు. ఘజియాపూర్ సీతాపర్ మూడునాలుగులైన్లనిర్మాణానికి రూ.14,926 కోట్లు కేటాయించారు.

నితీష్ పరిస్థితి

>> 2/3 మెజారిటీ వచ్చినంత మాత్రాన అన్నీ చట్టాలు చేయలేం 2/3 మెజారిటీ ఉందని ప్రధానిగా ఉన్న వ్యక్తి తానే రాజునని చట్టం చేసుకుంటే కుదురుతుందా అని ప్రశ్నించారు. ఏపీలో ప్రతిపక్షానికి కేవలం 11 సీట్లే ఉన్నాయి. తానే రాజునని చంద్రబాబు చట్టం తెస్తే ఒప్పుకుంటారా? డిక్టేటర్‌షిప్‌ను ఎవరూ అంగీకరించరన్నారు. తల్లిని చంపి... బిడ్డను రక్షి ంచారని ప్రధాని మోడీ రాష్ట్ర విభజనపై పలుమార్లు ద్వేషం చూపారని.. ఇప్పుడు ఆయన బాటలోనే ఎంపీ తేజస్వీ సూర్య పయనిస్తున్నారని సీఎం మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఆ పార్టీ ఎంపీ లక్ష్మణ్ ప్రధాని మోడీ దృష్టిని ఆకర్షించి ప్రమోషన్లు పొందేందుకు ప్రయత్నిస్తున్నారనే తప్ప ప్రజల అభిప్రాయాలను పట్టించుకోవడం లేదని సీఎం విమర్శించారు. తాను సూచించిన విధానం కిషన్‌రెడ్డికి నచ్చకపోతే ప్రత్యామ్నా యం ఏమిటో చెప్పాలే తప్ప ఎదురుదాడి చేయడమేమిటని సీఎం ప్రశ్నించారు.

వారం - వర్జ్యం

19-04-2026, ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, అశ్విని కార్తె
విదియ ఉ.10.49
భరణి ఉ.7.10, కృత్తిక తె.4.35
వర్జ్యం : సా.5.52-రా.7.18
దు.సా.4.39-సా.5.29
శుభసమయం: ఉ.9.00-ఉ.10.00
రాహుకాలం - సా.4.30-6.00

వార్తాఫలం

మేషం: రావలసిన మొత్తాలు క్లయిములు చెల్లించవలసిన వడ్డులు పరిష్కారమవుతాయి. మిత్రుల కలయిక.

వృషభం: పిల్లల విద్యా, వివాహ, ఉద్యోగ విషయాలలో శుభ పరిణామాలు కనిపిస్తాయి. వ్యాపారాలలో అనుకూలం.

మిథునం: అనేక లాభదాయక వ్యవహారములు మీకు అనుకూలముగా మారుట వలన సాటివారికి అసూయ పెరుగుతుంది.

కర్కాటకం: సహోదర, సహోదరీ వర్గీయులు కొన్ని కారణముల వలన దూరంగా ఉంటారు. ప్రమోషన్లకు అవకాశం.

సింహం: స్వజనుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. కాంట్రాక్టులు కలిసి వస్తాయి. బంధువుల కలయిక.

కన్య: విద్యా సారస్వత, రాజకీయ రంగాలలోని వారికి వివాదాలు రావచ్చు. విక్రయ ప్రదర్శనలు, అగ్రిమెంటు కలిసి వస్తాయి. వస్త్రలాభం.

తుల : సందర్భోచితంగా వ్యవరించి కార్యక్రమాలను సానుకూల పరచుకోగలుగుతారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

వృశ్చికం: పెద్ద స్థాయిని కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

ధనుస్సు: అన్నీ అనుకూలముగా వున్నా తెలియని చికాకు ఉంటుంది. సోదరుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

మకరం: ఇచ్చిన ఋణములు తిరిగి వసూలు అవుట కష్టమవుతుంది. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

కుంభం: మిత్రులతో చేయు నూతన కార్యక్రమములు ఉత్సాహకరముగా, లాభకరముగా వుంటాయి. ధనలాభం.

మీనం: మీరు చెబితేనే గాని అభివృద్ధి పనులు మీ కార్యాలయములోని వారికి తెలియవు. విందు, వినోదాలు పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఓడిన మోడీ అహంకారం

>> 2023 మాదిరిగా ఆ బిల్లుకు తాము మద్దతు ఇస్తామని, సోమవారం బిల్ పాస్ చేసుకొని... మంగళవారం నుంచే ఈ చట్టాన్ని అమలు చేయవచ్చని సీఎం తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజనకు అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలని, నిపుణులతో చర్చించాలని, ప్రతి రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయాలు తెలుసుకోవాలని, ప్రతి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి జాతీయ ఏకాభిప్రాయ సాధనకు కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆయా రాష్ట్రాలతో సంప్రదించి శాసనసభల్లో స్థానాల సంఖ్య పెంచవచ్చని సీఎం అన్నారు. మూడొంతుల మెజారిటీ వస్తే రాజ్యాంగాన్ని మార్చివేయాలని... అన్ని వర్గాల రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ భావిస్తోంది. అందుకే చార్ సౌ పార్ (400 సీట్లకు మించి) నినాదంతో 2024 ఎన్నికలకు వెళ్లారు. ఆ ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగ మార్పుతో పాటు, రిజర్వేషన్లు తొలగించాలని బీజేపీ భావించింది. ప్రజలు జాగృతమై 240 సీట్లకే బీజేపీని పరిమితం చేశారు. రాజ్యాంగ మార్పు, రిజర్వేషన్ల ఎత్తివేయాలంటే బీజేపీకి 2/3 వంతుల మెజారిటీ కావాలి. ఇప్పుడు అదే ప్రయత్నం చేసిందని. రాజ్యాంగాన్ని మార్చుతానంటే దేశ ప్రజలు ఒప్పుకోరని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని యోచిస్తే...దానిని కాంగ్రెస్ అడ్డుకుందని తమను బద్నాం చేసే పనిలో మోదీ, బీజేపీ పడ్డాయని సీఎం విమర్శించారు. అందులో భాగంగానే ఆందోళనలు చేపట్టారన్నారు.తప్పుడు చట్టాలు తీసుకొస్తే గల్లీ నుంచి పార్లమెంట్ వరకు నిరసన తెలుపుతామని వెల్లడించారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్తశుద్ధి చాటుకోవాలని, సరైన పద్ధతిలో బిల్లులు తయారు చేయాలని సీఎం సూచించారు. పార్లమెంట్‌లో ఓడిపోయింది మోదీ అహంకారం తప్ప మరొకటి కాదన్నారు. కాంగ్రెస్ పార్టీకి దేశం మొదటి ప్రాధాన్యత అని, ఆ తర్వాత ప్రజలు, చివరగా పార్టీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నరేంద్ర మోదీ, బీజేపీకి మాత్రం తొలుత పార్టీ, తర్వాత సొంత విషయాలు, ఆ తర్వాతే దేశమని సీఎం విమర్శించారు. ఉత్తర, దక్షిణాల మధ్య అంతరాలు సృష్టించి అడ్డుగోడలు పెట్టాడని మోదీ, బీజేపీకి సీఎం హితవు పలికారు. దేశంలో దక్షిణాది రాష్ట్రాలు భాగమేనని, దేశంలోనే దక్షిణాది ప్రజలు బతుకుతున్నారని, దేశ సేవలో తాము ఎవరికన్నా తక్కువ కాదని, దేశాన్ని కాపాడుకోవడం తమ బాధ్యత అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహిళా రిజర్వేషన్లపై కాంగ్రెస్, బీజేపీ చిత్తశుద్ధి ఏమిటో తేల్చుకుందామని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. 2011 జనాభా లెక్కలు, ఇతర డేటా ఎన్నికల కమిషన్ దగ్గర ఉన్నాయన్నారు. 2009లో డీలిమిటేషన్ జరిగిందని, ఆ లెక్కలతో ఆగష్టు 15,2026 లోపు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించవచ్చని సీఎం అన్నారు. ఆ రిజర్వేషన్లతో ప్రధాన మంత్రి ప్రాతినిధ్యం వహిస్తోన్న ఉత్తరప్రదేశ్‌లో 2027లో జరిగే ఎన్నికల్లో అమలు చేయవచ్చన్నారు. ఆ విధంగా రిజర్వేషన్లు అమలు చేస్తే, తెలంగాణ సీఎంగా తాను బాధ్యత తీసుకొని దక్షిణాది రాష్ట్రాల సీఎంలు స్టాలిన్, పినరయి విజయన్, సిద్ధరామయ్య, చంద్రబాబు నాయుడు, పుదుచ్చేరి సీఎం రంగసామిలతో చర్చలు జరుపుతానని సీఎం తెలిపారు. ఇండియా కూటమి నేతల మద్దతు కూడగతానని చెప్పారు. 2023లో పాస్ అయిన బిల్లులో సవరణలు చేయాలనుకుంటే ఒక చిన్న మార్పుతో రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కానీ బీజేపీ ఉద్దేశం రాజ్యాంగం మార్పు, రిజర్వేషన్ల ఎత్తివేయడమేనని, పార్లమెంట్ వేదికగా జరిగిన ఈ తీరును 140 కోట్ల మంది దేశ ప్రజలు చూశారన్నారు. దేశ భవిష్యత్‌ను, సమగ్రతను బలహీనపర్చేలా దేశ రాజకీయ చిత్రపటాన్నే మార్చే బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం తీసుకువచ్చిందని, దానిని ప్రతిపక్ష పార్టీలు ఓడించాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతిపక్షాలు అడ్డుకున్నది ప్రమాదకరమైన నియోజకవర్గాల పునర్విభజనే తప్ప మరేం కాదన్నారు. ప్రతిపక్షాలు నిలువరించింది.. ఓడించింది కేంద్ర ప్రభుత్వ ఉద్దేశాన్నేనని సీఎం స్పష్టం చేశారు. బిల్లుల విషయంలో బీజేపీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి నిజాయితీ లేదని సీఎం విమర్శించారు. మహిళా బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేసిందన్నారు. తమకు గంట సమయం ఇస్తే బిల్లును మార్చివేస్తామని అమిత్ షా అన్నారని, సోమవారం వరకు సమయం ఉందని, ప్రస్తుతం ఉన్న 543 సీట్లతోనే బీజేపీ మహిళా బిల్లు తీసుకువస్తే మంగళవారమే పాస్ చేస్తామని తెలిపారు. బీజేపీ తెచ్చిన డీలిమిటేషన్ దక్షిణాది రాష్ట్రాలు, ఈశాన్య రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలను రాజకీయంగా దెబ్బతీసే డీలిమిటేషన్ అని, దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని బలహీనపర్చే డీలిమిటేషన్ అని రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విధానాల ఆధారంగా దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పాటించాయని ఫలితంగా ఆయా రాష్ట్రాల్లో జనాభా తగ్గిపోయిందన్నారు. దేశానికి విధేయంగా వ్యవహరించిన దక్షిణాది రాష్ట్రాలను ప్రోత్సహించాల్సింది పోయి జరిమానా విధిస్తామనడం ఏవిధంగా సరైందని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్‌తోనే మహిళా సాధికారిత...మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని ఏ ఒక్కరూ ప్రశ్నించలేరని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అగ్రరాజ్యం అమెరికాలో ఓటు హక్కు కోసం మహిళలు 150 సంవత్సరాలు పోరాడారని, కానీ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. దేశానికి మహిళా రాష్ట్రపతి, ప్రధానమంత్రిలను కాంగ్రెస్ అందించిందని, లోక్‌సభ స్పీకర్‌గా, అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు, ముఖ్యమంత్రులుగా మహిళలను కాంగ్రెస్ పార్టీ చేసిందని సీఎం తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి స్వాతంత్ర్యానికి పూర్వమే మహిళలు అధ్యక్షులుగా ఎన్నికయ్యారని... స్వాతంత్ర్యనంతరం ఇందిరా గాంధీ, సోనియా గాంధీ అధ్యక్షులుగా సేవలందించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. సోనియా గాంధీ సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పని చేశారని సీఎం తెలిపారు. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తీసుకువచ్చారని... ఫలితమే ఇప్పుడు దేశంలో పలు ప్రాంతాల్లో స్థానిక సంస్థల్లో మహిళల ప్రాతినిధ్యం 50 శాతానికి చేరుకుందన్నారు. 1980లో ఏర్పడిన బీజేపీకి ఇప్పటి వరకు 15 మంది అధ్యక్షులైతే అందులో ఒక్కరూ కూడా మహిళ లేరని సీఎం తెలిపారు. అద్వాణీ, మురళీ మనోహర్ జోషి లాంటి వాళ్లు రెండు మూడు సార్లు అధ్యక్షులయ్యారని, కానీ ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదన్నారు. అలాంటి బీజేపీ మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీని ఎలా విమర్శిస్తుందని సీఎం ప్రశ్నించారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, సురేష్ షెట్కార్, బలరాం నాయక్, విప్‌లు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, బీర్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటు వాయిదా అనంతరం న్యూఢిల్లీలో శనివారం కేంద్ర మంత్రులు అమిత్ షా, కిరణ్ రిజిజు, కాంగ్రెస్ ఎంపి కెసి వేణుగోపాల్, కుమారి సెల్జా తదితరులతో భేటీ అయిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

మహిళలకు క్షమాపణ చెబుతున్నా..

>> ఎప్పటికీ మర్చిపోదని 21వ శతాబ్దపు మహిళలు చూస్తూ ఉపేక్షించరని పేర్కొన్నారు. రిజర్వేషన్లు అడ్డుకున్నవారికి ఎప్పటికైనా శిక్ష తప్పదన్నారు. పార్లమెంట్ సాక్షిగా మహిళా లోకాన్ని అవమానించారని, నారీశక్తి ఎవరి హక్కులనూ లాక్కునేది కాదన్నారు. 40 ఏళ్లుగా ఆగిపోయిన మహిళా రిజర్వేషన్లను 2029 నుంచే అమల్లోకి తెచ్చేందుకు తమ ప్రభుత్వం కృషిచేసిందని, దేశంలోని సగం జనాభాకు అధికారం కల్పించకుండా పవిత్ర ప్రయత్నాన్ని దెబ్బకొట్టారన్నారు. ఉత్తర, దక్షిణ, ఈశాన్య ప్రాంతం అనే తేడా లేకుండా ప్రతి మహిళకు మరింత శక్తి కల్పించాలని తాము చూశామని చిన్న, పెద్ద రాష్ట్రం అనే తేడా లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించే ఆలోచన చేశామని మోడీ అన్నారు. కాంగ్రెస్, వారి మిత్రపక్షాలు భ్రూణ హత్యకు పాల్పడ్డాయని వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. మహిళా రిజర్వేషన్లపై విద్వేషం ప్రదర్శిస్తూనే ఉన్నారని మహిళా రిజర్వేషన్లు తెచ్చే ప్రయత్నం ఎప్పుడు చేసినా కాంగ్రెస్ అడ్డుకుంటూనే ఉందని మండిపడ్డారు. ఇన్నాళ్లు కాంగ్రెస్ పాపాలు కడిగేసుకుంటుందని అనుకున్నామని కానీ అలా జరగలేదని అన్నారు. దేశంలో కాంగ్రెస్ తన ఉనికి కోల్పోతున్నదని, తన ఉనికి కాపాడుకునేందుకు ప్రాంతీయ పార్టీలతో చేతులు కలిపిందన్నారు. ట్రిపుల్ తలాఖ్, ఆర్టికల్ 370 రద్దునువ్యతిరేకించారు, అక్రమ వలసదారులను వెనక్కి పంపే ప్రయత్నాలు చేశారు. నక్సలిజాన్ని అంతంచేసే ప్రయత్నాలను అడ్డుకున్నారు. దేశం కోసం చేసే మంచిపనులను అడ్డుకున్నారుని మండిపడ్డారు. పొరుగుదేశాలతో ఉన్న వివాదాలను పరిష్కరించకుండా కాంగ్రెస్ అవే కొనసాగిస్తూ దేశానికి తీరని నష్టం చేసిందన్నారు. ఇది ఒక బిల్లుకు సంబంధించిన అంశం కాదని కాంగ్రెస్ విధానం, వ్యవహారశైలికి సంబంధించిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ, టీఎంసీ, డీఎంకేలు పదే పదే అదే పనిచేస్తూ వచ్చాయన్నారు. సాంకేతిక అంశాలను సాకుగా చూపుతూ మహిళల అధికారం లాగేసుకుంటున్నారని ప్రధాని అన్నారు. మహిళలకు అధికారం ఇస్తే తమ ఉనికి దెబ్బతింటుందని కుటుంబ వారసత్వ పార్టీలకు భయంపట్టుకుందని మండిపడ్డారు. గ్రామ పంచాయతీల్లో మహిళలు సత్తా చాటారని చట్టసభలకు రావాలని మహిళలు కోరుకున్నారని కానీ కొందరు మాత్రం వారి కలల నిజం కాకుండా చిదిమేసారని మోడీ ఆరోపించారు. కాంగ్రెస్ ఆపార్టీ మిత్రపక్షాలు భ్రూణ హత్యకు పాల్పడ్డాయని ఆరోపించిన ప్రధాని తగిన మూల్యం చెల్లించుకుంటాయన్నారు. కాంగ్రెస్ పార్టీప్రస్తుతం పరాన్నజీవిగా మారిందని, ప్రాంతీయ పార్టీలపైనే ఆధారపడి కొనసాగుతోందని, ఆపార్టీలతో కలిసి ఈ కుట్రచేసిందన్నారు. కాంగ్రెస్ నిజస్వరూపం ప్రజలకు తెలిసిందని అన్నారు. ఎన్డీయే కూటమికి జాతీయ ప్రయోజనాలే సర్వోత్తమమైనవని, అయితే ప్రతిపక్షాలకు పార్టీప్రయోజనాలే సర్వస్వం అయ్యాయని ఎద్దేవాచేసారు. 131 రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం తనకు ఎంతో ఆవేదన కలిగించిందని, విపక్షాలు క్షమించరాని నేరంచేసాయని అన్నారు.

మహిళల ముసుగులో డీలిమిటేషన్ బిల్లు: మహేష్ గౌడ్

హైదరాబాద్, ఏప్రిల్ 18.ప్రభాతవార్త: మహిళా బిల్లు ముసుగులో డి లిమిటేషన్ బిల్లు తేవడం వల్లే దక్షిణాధికి అన్యాయం చేయవద్దని ప్రతిపక్షాలు ఒక్కతాటిపైకి రావడంతో రాజ్యంగసవరణ బిల్లు వీగిపోయిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు.గాంధీ భవన్ లో శనివారం ఆయన మాట్లాడుతూ బిజెపి అక్రమంగా, అశాస్త్రీయంగా బిల్లు పాస్ చేసుకోవాలని చూసిందనీ ఆరోపించారు. బిల్లు వీగిపోవడం మోడీ కి చెంపపెట్టు వంటిదనీ భాష్యంచెప్పారు బిజెపి ప్రధానమంత్రి మోడీ ఒంటెద్దో పోకడతో పోయారు అందుకే ప్రజాస్వామ్యం విజయం సాధించిందనీ అభిప్రాయపడ్డారు. ఉత్తర భారత దేశానికి ఎక్కువ దక్షిణానికి తక్కువ సీట్లు వచ్చే బిల్లును అడ్డుకోవడంలో ఖర్గే, రాహుల్, సోనియా , ప్రియాంక గాంధీ లు సక్సెస్ అయ్యారనీ కొనియాడారు. బిల్లు వీగిపోవడం చూస్తే బిజెపి కి ,ఎన్‌డిఎ కు మహిళల పట్ల ఉన్న చిత్త శుద్ధి అర్థం అవుతుందనీ ఎద్దేవా చేశారు. బిల్లు వీగిపోవాలనే డి లిమిటేషన్ తో లింక్ పెట్టారని అన్నారు. తొలి మహిళ ప్రధాని, స్పీకర్, రాష్ట్రపతిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదనీ స్వాతంత్ర్య ఉద్యమంలో ఏమాత్రం భాగస్వామ్యంలేని బిజెపి ఒక్కసారైనా మహిళను జాతీయ అధ్యక్షురాలినిచేయలేదనీ ఇలాంటివారు మహిళలగురించి మాట్లాడుతున్నారు. ఆర్ఎస్ఎస్ విహెచ్‌పి భజరంగ్‌దళ్, బిజెపిలు మహిళలకు ఎప్పుడూ అవకాశాలు ఇవ్వల

రాష్ట్రంలో మానవరహిత విద్యుత్ రీడింగ్

హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త : రాష్ట్రంలో మానవ రహిత విద్యుత్ మీటర్ల రీడింగ్ అందుబాటులోకి రానుంది. దీనికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ఈ విధానాన్ని అమలు చేసేందుకు ఇప్పటికే ఏర్పాట్లు జరుగుతున్నట్లు విద్యుత్ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ప్రధానంగా విద్యుత్ మీటర్ రీడింగ్ తీసే సమయాల్లో తరచూ ఏర్పడుతున్న పొరపాట్లు, తప్పిదాలతో భారీ మొత్తంలో బిల్లులు రావడాన్ని నియంత్రించడంతో పాటు, బిల్లులను అంద చేయడాన్ని వేగవంతం చేసేందుకు పంపిణీ సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి.

ఈ నేపథ్యంలో మానవ రహితంగా ఆటోమేటిక్ మీటర్ రీడింగ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నాయి. మీటరు రీడింగ్ నమోదులో రోజులు ఆలస్యమైతే స్లాబ్ రేటు మారిపోతుంది. ఈ కారణంగా కరెంటు బిల్లు ఎక్కువగా వస్తోందన్న ఫిర్యాదులు తరచూ వస్తున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు ఏఎంఆర్ విధానాన్ని సంస్థ ఎంచుకుంది. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా కొన్ని జిల్లాలను అధికారులు ఎంపిక చేస్తున్నా రు. మొదటి దశలో 400 హైటెన్షన్ విద్యుత్ సర్వీసులకు ఏఎంఆర్ (ఆటో మేటిక్ మీటర్ రీడింగ్)ను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. పరిశ్రమల్లో మీటరు రీడింగ్‌ను హెచ్‌టి విద్యుత్తు వాడుకునే కేటగిరీలో 55 హెచ్‌పీకి మించి సార్థం ఉంటే ఏడీఈ స్థాయి అధికారి, 55 హెచ్‌పీలోపు ఉంటే ఏఈ స్థాయి అధికారి సేకరిస్తారు. నాన్ స్లాబ్ రీడింగ్‌ని లైన్ ఇన్‌స్పెక్టర్లు, స్లాబ్ రీడర్‌ను ప్రైవేట్, జూనియర్ లైన్‌మెన్లు సేకరిస్తారు.

సీడ్ పథకంలో అర్హులను గుర్తించడానికి సర్టిఫికెట్లు

తెలంగాణ బిసి కమిషన్‌తో జాతీయ డిఎన్‌టి బోర్డు భేటీ

హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖకు చెందిన డినోటిఫైడ్, సంచార, అర్ధసంచార జాతుల అభివృద్ధి సంక్షేమ బోర్డు(జాతీయ డిఎన్‌టి బోర్డు) సభ్యులు తెలంగాణ బీసీ కమిషన్‌తో సమావేశం నిర్వహించారు. జాతీయ డిఎన్‌టి బోర్డు ఆధ్వర్యంలో సంచార, అర్ధ సంచార జాతుల కొరకు చేపడుతున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా బోర్డు సభ్యులు భారత్‌భాయ్, బాబుభాయ్ పాట్ని, ప్రవీణ్ శివాజిరావ్ ఘుగే శనివారం తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ కార్యాలయాన్ని సందర్శించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మితో డిఎన్‌టి బోర్డు సభ్యులు సమావేశమై కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న సీడ్ పథకంలో అర్హులను గుర్తించడానికి డిఎన్‌టి సర్టిఫికేట్ల జారీ గురించి చర్చించారు.

ఈ సందర్భంగా బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని డిఎన్‌టి, సంచార, అర్ధసంచార కులాలను సమగ్ర అధ్యయనం ద్వారా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయడం జరిగిందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం తర్వాత ఆయా కులాల వారికి డిఎన్‌టి సర్టిఫికేట్లు జారీ చేయనున్నట్లు ఛైర్మన్ తెలిపారు. జాతీయ డిఎన్‌టి బోర్డు సభ్యులు మాట్లాడుతూ... దేశంలో ఇప్పటివరకు 7 రాష్ట్రాలలో మాత్రమే డిఎన్‌టి సర్టిఫికేట్లు జారీ చేస్తున్నారని, మిగిలిన రాష్ట్రాలలో కూడా డిఎన్‌టి సర్టిఫికేట్లు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని, ఆయా రాష్ట్రాలను సందర్శించి సంబంధిత అధికారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలుచేస్తున్న ఈ పథకంలో విద్యార్థులు వివిధ ప్రవేశ పరీక్షలు, ఉద్యోగ సంబంధిత పరీక్షల కొరకు శిక్షణ పొందడానికి స్కాలర్‌షిప్‌లు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు

దాంతోపాటు ఉపాధికల్పన, గృహ నిర్మాణం తదితర అంశాల కొరకు లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందిచనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ కుల సంఘాల నాయకులు జాతీయ డిఎన్‌టి బోర్డు సభ్యులను, రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్, సభ్యులను కలిసి రాష్ట్రంలో సాధ్యమయినంత త్వరగా ఈ పథకాన్ని ప్రారంభించాలని కోరారు.

ఏడు రాష్ట్రాల్లోనే డిఎన్‌టి సర్టిఫికెట్లు జారీ

డీలిమిటేషన్‌పై ప్రత్యామ్నాయ సూచనలు భేష్

సిఎం రేవంత్‌రెడ్డికి ప్రియాంకగాంధీ అభినందనలు

ప్రతిపక్ష ఐక్యతకు మద్దతుగా నిలిచినందుకు ప్రియాంకగాంధీకి సిఎం కృతజ్ఞతలు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 18: నియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదనలకు సంబంధించి బీజేపీ విధానంలో లోపాలను ప్రజల ముందుంచడంతో పాటు ప్రత్యామ్నాయ సూచనలు చేసి దక్షి ణాది రాష్ట్రాల ఐక్యతకు కృషి చేసినందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అభినందించారు. ఢిల్లీలో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం కలిశారు. ఈ సందర్భంగా దక్షి ణ భారతదేశంతో పాటు ఈశాన్య రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలను బలహీనపరిచే లక్ష ్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రజాస్వామ్య విరుద్ధ రాజ్యాంగ సవరణను అడ్డుకోవడం, దేశ భవిష్యత్తును కాపాడేందుకు ప్రతిపక్ష శక్తులను ఏకతాటిపైకి తీసుకురావడంలో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలకు మద్దతుగా నిలిచినందుకు తెలంగాణ ప్రజల తరపున ప్రియాంక గాంధీకి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

రెండోరోజు కొనసాగిన మాజీఎమ్మెల్యే కుమారుడి విచారణ

హైదరాబాద్ (జూబ్లీహిల్స్), ఏప్రిల్ 18, ప్రభాతవార్త: జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 45లో జరిగిన హిట్ అండ్ రన్ కేసులో నిందితుడైన బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు రాహేల్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు రెండో రోజైన శనివారం విచారించారు. జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో రాహేల్‌ను విచారణ చేపట్టారు. ప్రమాదం జరిగిన తరువాత నేరుగా ఎక్కడికి పారిపోయారు, ఎవరిని సంప్రదించారని ప్రశ్నించారు. అంతేకాకుండా దుబాయికి పారిపోవడానికి వెనుక ఎవరు న్నారని ప్రశ్నించారు. డ్రైవర్‌ను మార్చాలనే ఆలోచన వెనుక ఉన్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అయితే ఈ కేసు ఇప్పటికీ దాదాపు నాలుగేళ్లు కావడంతో రాహేల్ స్పష్టంగా సమాధానాలు చెప్పలేదని తెలుస్తుంది. కేవలం ప్రమాద భయంతోనే తాను కారు వదిలి పారి పోయినట్లు పోలీసుల దృష్టికి తీసుకొచ్చినట్లు తెలుస్తుంది. అంతేకాకుండా డ్రైవింగ్ తానే చేశానని, అయితే డ్రైవర్ మార్పు విషయం కుటుంబ సభ్యుల మధ్యనే ఉందని తేల్చిచెప్పినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే పోలీసులను తప్పుదోవ పట్టించినట్లు సమా చారం. మరింత సమాచారాన్ని రాబట్టేందుకు రాహేల్ విచారణను కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ శాఖ

జిల్లా కలెక్టర్ కార్యాలయం, కరీంనగర్
ఫారం - VI
(ప్రాథమిక ప్రకటన)

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము-2013, కేంద్ర చట్టము నెం. 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రూల్ 19 సబ్ రూల్ (1) ను అనుసరించి)

ప్రో.నెం. జి1/1057/2026 తేది: 13.04.2026

తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టరు, కరీంనగర్ గారి ఆదేశానుసారము దిగువ నిర్దిష్ట పరచిన గంగాధర మండలంలోని గట్టుబుత్కూర్ గ్రామ పరిధిలో గల, ఈ దిగువ షెడ్యూలు నందు చూపబడిన భూమి మొత్తము విస్తీర్ణం ఎ.19-25 గుం.ల భూమి ప్రజా ప్రయోజనార్థమై అనగా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్, స్టేజ్-II, ఫేజ్-I క్రింద "కుడి ప్రధాన కాలువ యొక్క డిస్ట్రిబ్యూటరీ-4 యొక్క 5-ఎల్ మైనర్ కి.మీ. 0.700 నుండి కి.మీ. 5.275 వరకు (విస్తీర్ణం: ఎ.15.25గుం.)," కుడి ప్రధాన కాలువ యొక్క డిస్ట్రిబ్యూటరీ-4 యొక్క 5 ఎల్ యొక్క 2 ఆర్ సబ్ మైనర్ కి.మీ. 0.000 నుండి 0.975 వరకు (విస్తీర్ణం : ఎ.3.34గుం.) మరియు కుడి ప్రధాన కాలువ యొక్క డిస్ట్రిబ్యూటరీ-4 యొక్క 5 ఎల్ యొక్క 1ఎల్ సబ్ మైనర్ కి.మీ. 0.000 నుండి కి.మీ. 0.750 విస్తీర్ణం: ఎ.0.06గుం.)" వరకు కాలువల త్రవ్వుట కొరకు అవసరమున్నదని తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, కరీంనగర్ గారు భావిస్తున్నందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము-2013లోని సెక్షన్ 11(1) అనుసరించి ఈ ప్రకటన జారీ చేయడమైనది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ ఉత్తర్వు నెం. 47, ఐఅండిఎడి (ఎల్.ఎ.ఆర్&ఆర్/ ఎ2), శాఖ, తేది: 25.07.2017 ద్వారా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్, స్టేజ్-II, ఫేజ్-IIమ భూసేకరణ చట్టము, 2013 (30/2013)లోని చాప్టర్-II & IIIలలోని నిబంధనల నుండి మినహాయింపు ఇస్తూ ఆదేశాలు జారీ చేసినారు.

కావున కరీంనగర్ జిల్లాలో గంగాధర మండలంలోని గట్టుబుత్కూర్ గ్రామ పరిధిలో గల ఎక్కువ లేదా అంతకంటే తక్కువ విస్తీర్ణంలో ఉన్న భూమి ప్రాహమిక కొలతల విస్తీర్ణం ఎ.19.25 గుం.ల భూమి యొక్క వివరములతో ఈ క్రింద చూపిన విధముగా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయనైనది.

షెడ్యూలు

గ్రామము: గట్టుబుత్కూర్ మండలము : గంగాధర జిల్లా : కరీంనగర్

సర్వే నెం.	భూమి రకం (మెట్ట/తరి) & భూమి విధం (పట్టా/ ప్రభుత్వ ఇనాం మొ.)	భూసేకరణ చేయు విస్తీర్ణం (ఎకరము. గుం. లలో)	పట్టాదారు (ల) పేరు (లు) తండ్రి/భర్త పేరుతో సహా	అనుభవదారు(ల) పేరు(లు) తండ్రి/భర్త పేరుతో సహా	ఇతర వివరములు (నిర్మాణములు, చెట్లు, వగైరా)
1	2	3	4	5	6
కుడి ప్రధాన కాలువ యొక్క డిస్ట్రిబ్యూటరీ-4 యొక్క 5-ఎల్ మైనర్ కి.మీ. 0.700 నుండి కి.మీ.5.275 వరకు					
531	పట్టా/ మెట్ట	0.15 ¼	బొగరం కిషన్‌రెడ్డి (మల్లారెడ్డి) బొగరం మనుజ (కిషన్‌రెడ్డి)	బొగరం కిషన్‌రెడ్డి (మల్లారెడ్డి) బొగరం మనుజ (కిషన్‌రెడ్డి)	లేవు
532	పట్టా/ మెట్ట	0.00 ¼	కంకణాల కృష్ణారెడ్డి (అజ్జారెడ్డి) కంకణాలకిషన్‌రెడ్డి (జగన్నాథరెడ్డి) కంకణాల వెంకటరామ్‌రెడ్డి (అజ్జా రెడ్డి) కంకణాలబుచ్చిరాంరెడ్డి (అజ్జా రెడ్డి) కంకణాల కరుణాకర్ రెడ్డి (కిషన్ రెడ్డి)	కంకణాల కృష్ణారెడ్డి (అజ్జారెడ్డి) కంకణాలకిషన్‌రెడ్డి (జగన్నాథరెడ్డి) కంకణాల వెంకటరామ్‌రెడ్డి (అజ్జా రెడ్డి) కంకణాల బుచ్చిరాంరెడ్డి (అజ్జా రెడ్డి) కంకణాల కరుణాకర్ రెడ్డి (కిషన్ రెడ్డి)	లేవు
		0.04¾	రోడ్డు	రోడ్డు	లేవు
1003	పట్టా/ మెట్ట	0.20 ¼	మారాజుకొమురయ్య (మల్లయ్య) మారాజురామల్లయ్య (నాంపెల్లి) బుర్ర సత్తయ్య (రాజయ్య) బుర్ర ఎల్లయ్య (రాజయ్య) మారాజు లచ్చయ్య (మల్లయ్య) మారాజు రాజయ్య (పోచయ్య) గోనెపల్లి ఎల్లమ్మ(రాములు) మారాజు భూమయ్య(మల్లయ్య) మారాజు నర్సయ్య(మల్లయ్య) గోనెపల్లి కర్ణాకర్(మల్లయ్య) గోనెపల్లి పీరయ్య(మల్లయ్య) అకునూరి శ్రీనివాస్(నమ్లేశం)	మారాజుకొమురయ్య (మల్లయ్య) మారాజురామల్లయ్య (నాంపెల్లి) బుర్ర సత్తయ్య (రాజయ్య) బుర్ర ఎల్లయ్య (రాజయ్య) మారాజు లచ్చయ్య (మల్లయ్య) మారాజు రాజయ్య (పోచయ్య) గోనెపల్లి ఎల్లమ్మ(రాములు) మారాజు భూమయ్య(మల్లయ్య) మారాజు నర్సయ్య(మల్లయ్య) గోనెపల్లి కర్ణాకర్(మల్లయ్య) గోనెపల్లి పీరయ్య(మల్లయ్య) అకునూరి శ్రీనివాస్(నమ్లేశం)	లేవు
1004	పట్టా/ మెట్ట	0.11 ¾	మారాజుకొమురయ్య (మల్లయ్య) కడవత్తి సుధాకర్‌రావు (మల్లారావు) మారాజురాజేష్ (ఎల్లయ్య) మారాజులచ్చయ్య (ఎల్లయ్య)	మారాజుకొమురయ్య (మల్లయ్య) కడవత్తి సుధాకర్‌రావు (మల్లారావు) మారాజురాజేష్ (ఎల్లయ్య) మారాజులచ్చయ్య (ఎల్లయ్య)	లేవు
1005	పట్టా/ మెట్ట	0.25 ¾	పెండ్యాల జగన్‌పాల్ రెడ్డి (వెంకట్ రెడ్డి) పెండ్యాల వెంకటరెడ్డి(పర్వయ్య) బొమ్మడి గోపాల్‌రెడ్డి (అజ్జారెడ్డి) రామంచ అంజయ్య (మర్రయ్య) కడవత్తి సుధాకర్‌రావు (మల్లా రావు) పొరెడ్డి శ్రీ హరిరెడ్డి (రామయ్య) పొద్దుబూరి శ్రీనివాస్ (శంకరయ్య)	పెండ్యాల జగన్‌పాల్ రెడ్డి (వెంకట్ రెడ్డి) పెండ్యాలవెంకటరెడ్డి(పర్వయ్య) బొమ్మడి గోపాల్‌రెడ్డి (అజ్జారెడ్డి) రామంచ అంజయ్య (మర్రయ్య) కడవత్తి సుధాకర్‌రావు (మల్లా రావు) పొరెడ్డి శ్రీ హరిరెడ్డి (రామయ్య) పొద్దుబూరి శ్రీనివాస్ (శంకరయ్య)	లేవు
1013	పట్టా/ మెట్ట	0.20 ¼	కంకణాల రత్నమ్మ (వెంకట్ రెడ్డి) బొడ్డు పాన్నయ్య (సంధయ్య) మాధగోని సత్తయ్య (వెంకటయ్య) బోటిగే పద్మ (మల్లేశం) బొడ్డు గట్టయ్య (సంధయ్య) బొడ్డు ఎల్లమ్మ (అంజయ్య) నీటిపారుదల ప్రాజెక్టులు	కంకణాల రత్నమ్మ (వెంకట్ రెడ్డి) బొడ్డు పాన్నయ్య (సంధయ్య) మాధగోని సత్తయ్య (వెంకటయ్య) బోటిగే పద్మ (మల్లేశం) బొడ్డు గట్టయ్య (సంధయ్య) బొడ్డు ఎల్లమ్మ (అంజయ్య) నీటిపారుదల ప్రాజెక్టులు	లేవు
1077	పట్టా/ మెట్ట	0.12	వెకుబండి రాజగోపాల్ రెడ్డి (నారాయణరెడ్డి) చేర్యబండి సుహిత (వెంకటరారెడ్డి) చేర్యబండి ప్రహాన (రాజగోపాల్ రెడ్డి)	వెకుబండి రాజగోపాల్ రెడ్డి (నారాయణరెడ్డి) చేర్యబండి సుహిత (వెంకటరారెడ్డి) చేర్యబండి ప్రహాన (రాజగోపాల్ రెడ్డి)	లేవు
1079	పట్టా/ మెట్ట	0.01 ¾	కదారి ఒదయ్య (భూమయ్య)	కదారి ఒదయ్య (భూమయ్య)	లేవు
1080	పట్టా/ మెట్ట	0.25 ¾	బొడ్డు భూమయ్య (పోచయ్య) బొడ్డు వెంకయ్య (పోచయ్య)	బొడ్డు భూమయ్య (పోచయ్య) బొడ్డు వెంకయ్య (పోచయ్య)	లేవు
1081	పట్టా/ మెట్ట	0.11 ½	కంకణాల లింగారెడ్డి (రాజిరెడ్డి) కంకణాల నారాయణరెడ్డి (వెంకటరామయ్య) కంకణాల శ్రీమతి (లింగారెడ్డి) కంకణాల మధుసూదన్ రెడ్డి (రాజిరెడ్డి) రామంచ శ్రీనివాస్ (భూమయ్య) రామంచ మోహన్ దాస్ (భూమయ్య) సి ఓ జగదీశ్వర్ రెడ్డి (సంధమోళి) రామంచ వర్షయ్య (మర్రయ్య) రామంచ అంజయ్య (హన్మయ్య) రామంచ ప్రకాష్ (హన్మయ్య) వెల్లి స్వాతి (భాస్కర్ రావు)	కంకణాల లింగారెడ్డి (రాజిరెడ్డి) కంకణాల నారాయణరెడ్డి (వెంకటరామయ్య) కంకణాల శ్రీమతి (లింగారెడ్డి) కంకణాల మధుసూదన్ రెడ్డి (రాజిరెడ్డి) రామంచ శ్రీనివాస్ (భూమయ్య) రామంచ మోహన్ దాస్ (భూమయ్య) సి ఓ జగదీశ్వర్ రెడ్డి (సంధమోళి) రామంచ వర్షయ్య (మర్రయ్య) రామంచ అంజయ్య (హన్మయ్య) రామంచ ప్రకాష్ (హన్మయ్య) వెల్లి స్వాతి (భాస్కర్ రావు)	లేవు
1148	పట్టా/ మెట్ట	0.26 ¼	మారాజు లింగయ్య (పోచయ్య) కంకణాల శ్రీధర్ రెడ్డి (రాంరెడ్డి) ముజేష్ గజలే (కిషన్ రావు) గోనుల మల్లయ్య (కొమురయ్య)	మారాజు లింగయ్య (పోచయ్య) కంకణాల శ్రీధర్ రెడ్డి (రాంరెడ్డి) ముజేష్ గజలే (కిషన్ రావు) గోనుల మల్లయ్య (కొమురయ్య)	లేవు
			బొడ్డు వెంకటేష్ (శంకరయ్య) బొడ్డు రాజేందర్ (శంకరయ్య) బొడ్డు మహేందర్ (శంకరయ్య)	బొడ్డు వెంకటేష్ (శంకరయ్య) బొడ్డు రాజేందర్ (శంకరయ్య) బొడ్డు మహేందర్ (శంకరయ్య)	
1150	పట్టా/ మెట్ట	0.10 ¾	సాయిల్లు భూమయ్య (మల్లయ్య) ముజేష్ గజలే (కిషన్‌రావు)	సాయిల్లు భూమయ్య (మల్లయ్య) ముజేష్ గజలే (కిషన్‌రావు)	లేవు
1151	పట్టా/ మెట్ట	1.07 ¼	సాయిల్లు భూమయ్య (మల్లయ్య) సాయిల్లు పద్మ (బక్కయ్య) కొండపల్లి నరేష్ (కృష్ణమూర్తి)	సాయిల్లు భూమయ్య (మల్లయ్య) సాయిల్లు పద్మ (బక్కయ్య) కొండపల్లి నరేష్ (కృష్ణమూర్తి)	లేవు
1152	పట్టా/ మెట్ట	0.12	ఎనుగుల కనుకయ్య (ముత్తయ్య) ఎనుగుల కొమురయ్య (ముత్తయ్య) ఎనుగుల శ్రీనివాస్ (ముత్తయ్య) ఎనుగుల రవి (రాజమల్లు) బొడ్డు లక్ష్మి (ఎల్లయ్య)	ఎనుగుల కనుకయ్య (ముత్తయ్య) ఎనుగుల కొమురయ్య (ముత్తయ్య) ఎనుగుల శ్రీనివాస్ (ముత్తయ్య) ఎనుగుల రవి (రాజమల్లు) బొడ్డు లక్ష్మి (ఎల్లయ్య)	లేవు
1153	ఇతరులు	0.09¼	ముజేష్ గజలే (కిషన్‌రావు)	ముజేష్ గజలే (కిషన్‌రావు)	లేవు
1154	ఇతరులు	0.21½	గుడాల కిషన్‌రావు (ఎల్లాజీ రావు) ముజేష్ గజలే (కిషన్ రావు)	గుడాల కిషన్‌రావు (ఎల్లాజీ రావు) ముజేష్ గజలే (కిషన్ రావు)	లేవు
1155	ఇతరులు	0.15½	గుడాల కిషన్‌రావు (ఎల్లాజీ రావు) ముజేష్ గజలే (కిషన్ రావు)	గుడాల కిషన్‌రావు (ఎల్లాజీ రావు) ముజేష్ గజలే (కిషన్ రావు)	లేవు
1157	పట్టా/ మెట్ట	0.20½	కంకణాల జగన్నాథ్ రెడ్డి (మోహన్‌రెడ్డి) కంకణాల మల్లారెడ్డి (మోహన్‌రెడ్డి) శ్రీగోపేనేని నరేష్ కుమార్ (భోగవారు నాయుడు) ముజేష్ గజలే (కిషన్‌రావు)	కంకణాల జగన్నాథ్ రెడ్డి (మోహన్‌రెడ్డి) కంకణాల మల్లారెడ్డి (మోహన్‌రెడ్డి) శ్రీగోపేనేని నరేష్ కుమార్ (భోగవారు నాయుడు) ముజేష్ గజలే (కిషన్‌రావు)	లేవు
1158	సీలింగ్ పట్టా	0.30	సాయిల్లు కొమురయ్య (పోచయ్య) సాయిల్లు కనుకయ్య (పోచయ్య) సాయిల్లు ఎల్లయ్య (పోచయ్య) సాయిల్లు లస్యయ్య (పోచయ్య) రామంతా శ్రీనివాస్ (భూమయ్య) ముత్త పోచన్నబక్కయ్య) వగైరా దయ్యాలరమేష్ (సాయిలు)	సాయిల్లు కొమురయ్య (పోచయ్య) సాయిల్లు కనుకయ్య (పోచయ్య) సాయిల్లు ఎల్లయ్య (పోచయ్య) సాయిల్లు లస్యయ్య (పోచయ్య) రామంతా శ్రీనివాస్ (భూమయ్య) ముత్త పోచన్నబక్కయ్య) వగైరా దయ్యాలరమేష్ (సాయిలు)	లేవు
1159	పట్టా/ మెట్ట	1.15	సాయిల్లు కొమురయ్య (పోచయ్య) శ్రీ కంకర రమేందర్‌రెడ్డి (అజ్జారెడ్డి) వేన్నలఅంజయ్య (కొండయ్య) వెన్నల శ్రీను (కొండయ్య) కంకర్ రమేందర్‌రెడ్డి (అజ్జారెడ్డి)	సాయిల్లు కొమురయ్య (పోచయ్య) శ్రీ కంకర రమేందర్‌రెడ్డి (అజ్జారెడ్డి) వేన్నలఅంజయ్య (కొండయ్య) వెన్నల శ్రీను (కొండయ్య) కంకర్ రమేందర్‌రెడ్డి (అజ్జారెడ్డి)	లేవు
1160	ప్రభుత్వం	0.02¾	ప్రభుత్వ భూములు	ప్రభుత్వ భూములు	లేవు
1161	పట్టా/ మెట్ట	0.28 ¾	కంకణాల లింగారెడ్డి (రాజిరెడ్డి) కంకణాల నారాయణరెడ్డి (వెంకటరామయ్య) కంకణాల లలితమ్మ (తిరుపతి) గంగాధర మురళి (దేవయ్య) గంగాధర సంధ్య(మురళి)	కంకణాల లింగారెడ్డి (రాజిరెడ్డి) కంకణాల నారాయణరెడ్డి (వెంకటరామయ్య) కంకణాల లలితమ్మ (తిరుపతి) గంగాధర మురళి (దేవయ్య) గంగాధర సంధ్య(మురళి)	లేవు
1162	పట్టా/ మెట్ట	0.03 ½	బొమ్మడి లక్ష్మారెడ్డి (బాలరెడ్డి) వగైరా మెదిపిల్లి అంజారి (పీరయ్య) బొడ్డురామమ్మ (ఎల్లయ్య) బొడ్డు మనోజ్ (ఎల్లయ్య) దుబ్బాసి సుజాత (కవి) దిల్లు అలియాస్ బండి అనూరా (సుధాకర్) పాలోజీ విశ్వేశ్వర్ రావి (బుచ్చారి) పాలోజీ విష్ణుహారి (బుచ్చయ్య) పాలోజీ వీరప్రసాద్‌రావి (బుచ్చారి)	బొమ్మడి లక్ష్మారెడ్డి (బాలరెడ్డి) వగైరా మెదిపిల్లి అంజారి (పీరయ్య) బొడ్డురామమ్మ (ఎల్లయ్య) బొడ్డు మనోజ్ (ఎల్లయ్య) దుబ్బాసి సుజాత (కవి) దిల్లు అలియాస్ బండి అనూరా (సుధాకర్) పాలోజీ విశ్వేశ్వర్ రావి (బుచ్చారి) పాలోజీ విష్ణుహారి (బుచ్చయ్య) పాలోజీ వీరప్రసాద్‌రావి (బుచ్చారి)	లేవు
1179	పట్టా/ మెట్ట	0.17 ¾	సాయిల్లు కొమురయ్య (పోచయ్య) సాయిల్లు కనుకయ్య (పోచయ్య) ఎనుగుల రాజు (రాజా మల్లయ్య) కంకణాల రాజామనోహర్‌రెడ్డి (రామనరెడ్డి) కంకణాల చంద్రరెడ్డి (రామనరెడ్డి) భూమల్ల నాంపల్లి (పీరయ్య)	సాయిల్లు కొమురయ్య (పోచయ్య) సాయిల్లు కనుకయ్య (పోచయ్య) ఎనుగుల రాజు (రాజా మల్లయ్య) కంకణాల రాజామనోహర్‌రెడ్డి (రామనరెడ్డి) కంకణాల చంద్రరెడ్డి (రామనరెడ్డి) భూమల్ల నాంపల్లి (పీరయ్య)	లేవు
1180	పట్టా/ మెట్ట	0.29 ¼	సాయిల్లు కొమురయ్య (పోచయ్య) సాయిల్లు కనుకయ్య (పోచయ్య) గంటిటి సుజాత(రమేందర్ రెడ్డి) ఎనుగుల రాజు(రాజమల్లయ్య) సాయిల్లు కనుకమ్మ (ఎల్లయ్య) సాయిల్లు కొమురయ్య (పోచయ్య) ఎనుగుల పుష్పలత (రాజు)	సాయిల్లు కొమురయ్య (పోచయ్య) సాయిల్లు కనుకయ్య (పోచయ్య) గంటిటి సుజాత(రమేందర్ రెడ్డి) ఎనుగుల రాజు(రాజమల్లయ్య) సాయిల్లు కనుకమ్మ (ఎల్లయ్య) సాయిల్లు కొమురయ్య (పోచయ్య) ఎనుగుల పుష్పలత (రాజు)	లేవు
1181	పట్టా/ మెట్ట	1.30 ¾	సాయిల్లు కుటయ్య (కొమురయ్య) జగీట పేజుగోపాల్ రెడ్డి(లచ్చిరెడ్డి) కేతిరెడ్డి అరుణ (జగన్ మోహన్‌రెడ్డి) ఎనుగుల భారతి(ఓదేలు) అలుగువెల్లి కవిత (ప్రభుత్ రెడ్డి) ఎనుగుల లక్ష్మి (రాజు)	సాయిల్లు కుటయ్య (కొమురయ్య) జగీట పేజుగోపాల్ రెడ్డి(లచ్చిరెడ్డి) కేతిరెడ్డి అరుణ (జగన్ మోహన్‌రెడ్డి) ఎనుగుల భారతి(ఓదేలు) అలుగువెల్లి కవిత (ప్రభుత్ రెడ్డి) ఎనుగుల లక్ష్మి (రాజు)	లేవు
1217	పట్టా/ మెట్ట	0.11	కంకణాల రాజగోపాల్ రెడ్డి (రామ్‌రెడ్డి) జాతరకొండరాజయ్య(పంటయ్య) దయ్యాల కనుకయ్య (మల్లయ్య) దయ్యాల బుధమ్మ (కొమురయ్య) ధన్యకుల సంతోష్‌రెడ్డి(రాజిరెడ్డి) ధన్యకుల శ్రీనివాస్‌రెడ్డి(రాజిరెడ్డి) ఎగ్గల శ్రీనివాస్ (కనకయ్య) దయ్యాలబీరయ్య (దిన్నఎల్లయ్య)	కంకణాల రాజగోపాల్ రెడ్డి (రామ్‌రెడ్డి) జాతరకొండరాజయ్య(పంటయ్య) దయ్యాల కనుకయ్య (మల్లయ్య) దయ్యాల బుధమ్మ (కొమురయ్య) ధన్యకుల సంతోష్‌రెడ్డి(రాజిరెడ్డి) ధన్యకుల శ్రీనివాస్‌రెడ్డి(రాజిరెడ్డి) ఎగ్గల శ్రీనివాస్ (కనకయ్య) దయ్యాలబీరయ్య (దిన్నఎల్లయ్య)	లేవు
1218	పట్టా/ మెట్ట	0.22 ¼	దయ్యాలాయుడు (కొమురయ్య) జాతరకొండరాజయ్య(పంటయ్య) సాయిల్లు మల్లేష్ (కొంరయ్య) సాయిల్లురాజకుమార్(కొమురయ్య)	దయ్యాలాయుడు (కొమురయ్య) జాతరకొండరాజయ్య(పంటయ్య) సాయిల్లు మల్లేష్ (కొంరయ్య) సాయిల్లురాజకుమార్(కొమురయ్య)	లేవు
1220	పట్టా/ మెట్ట	0.25 ½	కంకణాల రాంరెడ్డి (నర్సయ్య) దోసపాటిమంయ్య (వెంకటరెడ్డి) జాతరకొండ మల్లయ్య నలుమాసు(శ్రీనివాసరెడ్డి(రాగయ్య) దెయ్యాలాయుడు (కొమురయ్య) నలుసు రామనరెడ్డి(రాజిరెడ్డి)	కంకణాల రాంరెడ్డి (నర్సయ్య) దోసపాటిమంయ్య (వెంకటరెడ్డి) జాతరకొండ మల్లయ్య నలుమాసు(శ్రీనివాసరెడ్డి(రాగయ్య) దెయ్యాలాయుడు (కొమురయ్య) నలుసు రామనరెడ్డి(రాజిరెడ్డి)	లేవు
			సాయిల్లుకనుకయ్య (మల్లయ్య) ఎగ్గల్లశ్రీనివాస్ (కనుకయ్య) వమ్ల లక్ష్మి (ఎల్లయ్య) దోసపాటిప్రభాంత్‌రెడ్డి(వెంకట్‌రెడ్డి)	సాయ

ప్రకృతి సిద్ధంగా రావాల్సిన కాలాలు వెనకబడిపోతున్నాయి. వాతావరణంలో సంభవిస్తున్న అనూహ్యమార్పులు సామాన్యుడిని బెంబేలెత్తిస్తున్నాయి. నిన్నమొన్నటివరకు చలితో వణికిన ప్రజలు, ఒక్కసారిగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలను చూసి ఆందోళన చెందుతున్నారు. ఈఏడాది ప్రారంభంలోనే శీతాకాలం తన ప్రభావాన్ని కోల్పోయి, ఫిబ్రవరి నుండే వేసవి ఛాయలు మొదలయ్యాయి. గత 11 ఏళ్లుగా దేశంలో ఉష్ణోగ్రతలు వరుసగా రికార్డుస్థాయిలో నమోదవుతుండటం వాతావరణ మార్పుల తీవ్రతకు అద్దం పడుతోంది. పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడినఎల్‌నినో ప్రభావం వాతావరణాన్ని చల్లబరచాల్సి ఉన్నప్పటికీ, గ్లోబల్ వార్మింగ్ ఆ ప్రభావాన్ని పూర్తిగా అధిగమించింది. సముద్రపు ఉష్ణోగ్రతలు కూడా ఈ నెలకుగాను ప్రపంచవ్యాప్తంగా రెండవ అత్యంతవేడిగా నమోదయ్యాయి, ఫలితంగా ఫిబ్రవరిలోనే ఎండతీవ్రత పెరిగి, అనేక రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు సాధారణంకంటే 5నుండి 7డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. వర్షపాతం విషయానికి వస్తే, ఫిబ్రవరిలో ఏకంగా 81శాతం లోటు నమోదైంది. కేవలం ఎండ మాత్రమేకాకుండా, గాలిలో తేమశాతం పెరగడంవల్ల వెట్‌బల్బ్‌టెంపరేచర్ స్థాయిలు పెరుగుతున్నాయి. సాధారణంగా గాలిపొడిగా ఉన్నప్పుడు ఎండను తట్టుకోవచ్చు. కానీ, తేమపెరిగితే చెమట ద్వారా శరీరం చల్లబడే శక్తిని కోల్పోతుంది. దీనివల్ల వడదెబ్బ, తీవ్రమైన డీహైడ్రేషన్ వంటి సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా ముంబై వంటి తీరప్రాంత నగరాల్లో ఈ ప్రభావం ఎక్కువగా ఉంది. మార్చి ప్రారంభంలోనే ముంబైలో 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదుకావడం దీనికి నిదర్శనం. ఇప్పుడది 45 డిగ్రీలు దాటి నమోదవుతున్నాయి. పర్యావరణ పరిరక్షణ పట్ల ఇప్పటికైనా అప్రమత్తం కాకపోతే, భావితరాలకు మండుతున్న భూమిని కానుకగా ఇవ్వాల్సి వస్తుంది.

నిప్పుల కొలిమిలా తెలుగు రాష్ట్రాలు

సిహెచ్ వి వి రఘుబాబు

ఎల్‌నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వేసవిలో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాధారణంగా మే నెలలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. కానీ ఈసారి ఏప్రిల్‌లోనే ఎండలు ముదిరాయి. ఇండియాలో అత్యధిక ఉష్ణోగ్రతలు రాజస్థాన్ థార్ ఎడారి ప్రాంతంలో నమోదవుతుంటాయి. ఇక్కడ 50 డిగ్రీలకు పైగా ఉంటాయి. 2024లో ఢిల్లీలోని ముంగేష్‌పూర్‌లో 52.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డైనట్లు వార్తలు వచ్చాయి. రాజస్థాన్‌లోని ఫలోడిలో 19 మే 2016న 51 డిగ్రీల ఉష్ణోగ్రత అత్యధిక రికార్డుగా పరిగణించబడుతోంది. అయితే ఈ రికార్డును ఈసారి తెలుగు రాష్ట్రాలు బద్దలుకొడతాయా అనే స్థాయిలో టెంపరేచర్స్ నమోదవుతున్నాయి. ఎండలు, వడగాలుల విషయంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలు పోటీ పడుతున్నాయి. ఈ రెండు రాష్ట్రాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఒకచోటుకు మించి మరోచోట అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దేశంలో ఎండల తీవ్రత పెరిగి పలు చోట్ల 44 డిగ్రీల నుండి 45డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మహారాష్ట్రలోని అకోలా, కర్ణాటకలోని కలబురగి ప్రాంతాల్లో 44 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో భానుడు తీవ్రరూపం దాల్చుతున్నాడు. రెండు రాష్ట్రాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. 45డిగ్రీల వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎండ వేడితో పాటు వడగాల్పులు, ఉక్కబోతతో జనాలు భయపడిపోతున్నారు. రానున్న కొద్ది రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లా ఒంటిమిట్టలో 45 డిగ్రీలు, నంద్యాల జిల్లా సంజామలలో 44.2 డిగ్రీలు, తిరుపతి జిల్లా వరదయ్యపాలెంలో 43.8డిగ్రీలు వంటి గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల నుండి 48 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని, ప్రజలు వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లా సంజామలలో అత్యధికంగా ఉష్ణోగ్రత రికార్డవ్వగా, 200కు పైగా మండలాల్లో 43 డిగ్రీలకు పైగా ఎండలు మండుతున్నాయి. రాబోయే రోజుల్లో 46మండలాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విజయనగరం, పోలవరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని 301 మండలాల్లో తీవ్ర వడగాల్పులు

వీస్తాయని హెచ్చరికలు జారీ చేసింది. ఇక 55 మండలాల్లో సాధారణ వడగాలులు ఉంటాయని తెలిపింది. ఇక పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు,రాయలసీమ, పార్వతీపురం మన్యం జిల్లాల్లో 43 నుంచి 45 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తాజాగా అధికారులు హెచ్చరించారు. ఇక తెలంగాణలో ఎండలు దంచికొడుతున్నాయి. హైదరాబాద్ సహా రాష్ట్రంలోని పలునగరాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 43 నుంచి 44 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయి. అత్యధికంగా వరంగల్ జిల్లాలో 44 డిగ్రీలు నిర్మల్ జిల్లా తానూరులో 43.5 డిగ్రీలు, నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్‌లో 43.5 డిగ్రీలు నమోదయ్యాయి. ఇక రాబోయే రోజుల్లో ఈ ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని కొన్ని జిల్లాల్లో ప్రస్తుత ఉష్ణోగ్రతల కంటే 2,3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వివిధ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయబడింది. ఎండల తీవ్రత క్రమంగా పెరగడంతో జిల్లాల్లో వడగాలులు నమోదయ్యాయి. మల్కాజిగిరి (మేడిపల్లి), దుండిగల్ (గండిమైసమ్మ, బాచుపల్లి), సంగారెడ్డి (హత్నూర, వట్పల్లి, సిర్గాపూర్, జిన్నారం, అమీన్‌పూర్), సిద్దిపేట (అక్కన్నపేట, సిద్దిపేట గ్రామీణం, అర్బన్) ,రంగారెడ్డి (కందుకూరు, యాచారం, గండిపేట, షాబాద్), కామారెడ్డి (పాల్వంచ,దోమకొండ), నల్గొండ (దేవరకొండ, అడవి దేవులపల్లి, చింతపల్లి), మెదక్ (కుల్చారం, చేగుంట), నిజామాబాద్ (బాల్కొండ, ముప్కల్), జిల్లాల్లో హీట్ వేవ్స్ నమోదయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలో 44.4 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠఉష్ణోగ్రత నమోదయింది. ఈఏడాదిలో ఇంతవరకు ఇదే రికార్డు స్థాయిలో నమోదుకావడంగమనార్హం. మరో 9 జిల్లాల్లో ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నల్గొండ, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, సిద్దిపేటలో 44 డిగ్రీల సెల్సియస్ దాటింది. 8 జిల్లాల్లో 43 నుంచి 43.8 డిగ్రీల మధ్య 11 జిల్లాల్లో 42 నుంచి 42.9 మధ్య, 4 జిల్లాల్లో 41.541.8 మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టింది. ఈమేరకు జిల్లాలకు తక్షణ చర్యలకు ఆదేశాలను జారీ చేసింది. జిల్లా కలెక్టర్లను నోడల్ ఆఫీసర్లుగా నియమిస్తూ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.దానకిశోర్ ఆదేశాలు జారీచేశారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి వైద్య, రెవెన్యూ, పంచాయతీరాజ్, పురపాలక, నగరపాలక, మిషన్ భగీరథ, అగ్నిమాపక,కార్మిక తదితర శాఖల ఆధ్వర్యంలో ఉపశమన చర్యలు చేపట్టాలని ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. ఐదు రోజులుగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు ఉమ్మడి ఖమ్మం, నిజామాబాద్,వరంగల్, నల్గొండ జిల్లాల్లో వడగాలులతో, సంబంధిత రుగ్మతలతో 10 మందికిపైగా మృత్యువాత పడ్డారు.రానున్న 6రోజులు మరింత అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యేందుకు అవకాశాలున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3.30వరకు హీటవేవ్స్ వీచే అవకాశాలున్నాయి. ఈ హీట్ వేవ్స్ నమోదైన ప్రాంతాలను రెడ్ అలెర్ట్ జోన్లుగా పరిగణించాలని నిర్ణయించారు. ఈ ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు తీసుకునేవిధంగా ప్రభుత్వ శాఖలు దృష్టికేంద్రీకరించాల్సి ఉంటుంది. ప్రధానంగా పాఠశాలల పనివేళలు కుదించాలి. లేదా తరగతులను రద్దు చేయడం ఉత్తమం. విద్యార్థులు సమయానికి నీళ్లు తాగేలా విద్యాలయాల్లో నీటి గంటలు కొట్టాలి. ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ, చల్లదనం విషయంలో చర్యలు తీసుకునేవిధంగా విద్యాశాఖను అప్రమత్తం చేయాలని విపత్తుల నిర్వహణశాఖ కలెక్టర్లను ఆదేశించింది. దీంతోపాటు పలు చర్యలను సూచించింది. పలుచోట్ల కూలింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలి. బస్టాండ్లు, రద్దీ ప్రాంతాల్లో షెడ్లను నిర్మించాలి. వడగాలుల ముప్పున్న ప్రాంతాలు, అధిక ఉష్ణోగ్రత నమోదయ్యే చోట్ల చలివేంద్రాలు (మంచినీళ్లు), మజ్జిగ పంపిణీని చేపట్టాలి. వడగాలులకు సంబంధించిన కేసులు హాస్పిటల్‌లో నమోదైతే ప్రభుత్వానికి వెంటనే సమాచారం ఇవ్వాలి. బాధితులకు ఐస్‌ప్యాక్స్, కూలర్లు, ఏసీలు ఏర్పాటు చేసి ఉపశమనం కల్పించాలి.ఎండవేళ కార్మికులు విశ్రాంతి తీసుకునేలా చర్యలు చేపట్టాలి. భవన నిర్మాణాలు,ఇతర నిర్మాణ ప్రదేశాల్లో చల్లని నీళ్లు, నీడప్రాంతాలను ఏర్పాటు చేయాలి.వృద్ధులు, బాలింతలు, గర్భిణులు, చిన్నారులు హీటవేవ్స్ బారినపడే ప్రమాదం ఉన్నందున స్త్రీ,శిశు సంక్షేమ, వైద్య శాఖలు ముందస్తు చర్యలు తీసుకోవాలని విపత్తు నిర్వహణశాఖ అప్ర మత్తం చేసింది. ఇదే సమయంలో తెలంగాణ జిల్లాలకువర్షాల పైన అలర్ట్స్ జారీఅయ్యాయి. దక్షిణ తెలంగాణలోనిజిల్లాలపై వర్ష ప్రభావం ఎక్కువగా ఉండనుంది. జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్ కర్నూల్, నల్గొండ,రంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడాఉరుములు, మెరు పులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈజిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లోఅలర్ట్ జారీచేసింది. రానున్న ఆరు రోజుల పాటు అత్యధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశముందని హైద రాబాద్ వాతావరణశాఖ స్పష్టం చేసింది.19వ తేదీన ఖమ్మం, మెదక్, జగిత్యాల, ములుగు, కామారెడ్డి, భద్రాద్రికొత్తగూడెం, భూపాలపల్లి జిల్లాల్లో వర్షాలు పడనుండగా 20న నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, కరీంనగర్ జిల్లాల్లో వానలు పడతాయని అంచనా వేసింది. మొత్తంగా ఈ ఏడాది రోహిణీ కార్తి రాకుండానే భానుడి నిప్పుల వర్షానికి ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు.

వర్తమానం

బీహార్

'కమలం' కమతం!

ఎ.వి.వి ప్రసాద్

ఎన్నో యేళ్ల కల మొత్తానికి ఫలించింది. మూడున్నర దశాబ్దాల క్రితం జరిగిన ఒక పరాభవం.. ఎట్టకేలకు అధికార పీఠాన్ని అందించింది.బిజెపి ఎంతో వ్యూహాత్మకంగా తన 'సమ్రాట్టు'ను అందలంపై నిలిపింది. ఒకప్పుడు బీహార్ అనగానే గుర్తొచ్చే పేరు లాలూయే. ఆయన హవా సాగిన కాలంలో బిజెపి ఎన్నో ఎదురు దెబ్బలు తింది. 1990 అక్టోబర్‌లో అద్వానీ రథయాత్రతో దేశమంతా సంచలనం సృష్టిస్తున్నపుడు ఆ యాత్రను అడ్డుకొనడానికి లాలూ అద్వానీ అరెస్టుకు ఆదేశించి అంత సంచలనాన్నీ సృష్టించారు. అది మొదలు బీహార్‌లో పట్టు పెంచుకొనడానికి ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్నీ చేసింది బిజెపి. స్థాన బలాన్ని క్రమంగా పెంచుకుంటూ వచ్చింది. తొలుత నితీష్ జెడియుతో పొత్తు కుదుర్చుకోవడం ద్వారా వేళ్లను విస్తరించిన బిజెపి ఇప్పుడు ఏకంగా ముఖ్యమంత్రి సీటునే కైవసం చేసుకొంది. అనారోగ్య కారణాలు కావొచ్చు,లేక ఇతరేతర ప్రయోజనాలు కావొచ్చు. నితీష్ సిఎం పదవి త్యజించడానికి నిర్ణయించడం బిజెపికి బాగా కలిసి వచ్చింది. ఆ నిర్ణయం ఆయన వ్యక్తిగతంగా తీసుకున్నదా, లేక ఒత్తిడులకు తలొగ్గారా అన్నది వేరే విషయం. ఇప్పటికే ఆయన ఓ పదిసార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. అనేక సార్లు రాజీనామాలు చేసి పొత్తులు మార్చారు,అధికారం కొనసాగించారు.ఎన్నిరంగులు మార్చినా అధికార హంగు జారకుండా జాగ్రత్త పడ్డారు. అందుకు ఆయన అనుసరించే వ్యూహాలు లాలూ వంటి ప్రత్యర్థులను సైతం ఆశ్చర్యపరిచేవి. తన అధికారం నిలుపుకొంటూనే,బిజెపితో పొత్తుతో ఆ పార్టీ బలపడడానికి కూడా ఆయనే దారులు వేశారు. ఇప్పుడు పూర్తిగా అధికారాన్ని అప్పగించి తాను రాజ్యసభలో 'పెద్దరికం' ప్రదర్శించడానికివెళ్లారు. అద్వానీకి జరిగిన అవమానం తర్వాత నుంచి బిజెపి చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తూ క్రమంగా రాష్ట్రమంతా తన బలాన్ని పెంచుకొంది.పార్టీ గత మూడున్నర దశాబ్దాలలో పెంచుకొన్న ఓట్ల శాతం చూస్తే ఈ విషయం అర్థమవుతుంది. 1990లో కేవలం 11శాతం ఉన్న ఓట్లు 2025 నాటికి 20శాతానికి పెరిగాయంటే చిన్నవిషయం కాదు. 2015లో 24 శాతం దాకా కూడా వెళ్లి తర్వాత కొంత మేరతగ్గి, మళ్లీ పెరిగాయి.2020 లో ఓట్లు19శాతానికి తగ్గినా,సీట్లు74కు చేరాయి. బీహార్ బిజెపి చరిత్రలో ఇది కీలక పరిణామం. క్రమంగా లాలూ ఆర్జేడీ బలహీనపడడం బిజెపి పరిధిని బాగా పెంచింది.గత బుధవారం (14, ఏప్రిల్) ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన సమ్రాట్ చౌధరి కూడా అప్పట్లో ఆర్జేడీలోనే రాజకీయ జీవితం ఆరంభించారు. తర్వాతనితీష్

సమ్రాట్ చౌధరి

నాయకత్వంలోని జెడియులోకి, ఆ తర్వాత బిజెపిలోకి వలస బాట పట్టారు. ఈ మధ్యలో ఆయన ఏ పార్టీలోఉన్నా కీలకమైన పదవుల్లోనే కొనసాగడం గమనించవలసిన అంశం. ఆర్జేడీ హయాంలో మంత్రిగా ఉన్న ఆయన నితీష్ పంచన చేరాక డిప్యూటీ సీఎం అయ్యారు. 2014 లో బిజెపిలోకి వచ్చిన తర్వాత కొంత కాలానికి పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు స్వీకరించి చక్రం తిప్పడం మొదలు పెట్టారు. బీహార్‌లో రాజకీయంగా బలమైన కుష్వాహా సామాజిక వర్గానికి చెందిన వారు కావడం, తండ్రి, తల్లి కూడా పట్టు ఉన్న రాజకీయ నేతలుకావడంతో తేలికగానే పలుమెట్లు ఎక్కగలిగారు. యాదవుల తర్వాత ఒబిసిలలో కుష్వాహాలు బలమైన సామాజిక వర్గం కావడంతో, ఆ వర్గం నేతగా సమ్రాట్టుకు బిజెపి తగిన ప్రాధాన్యం ఇవ్వడమే గాక అత్యున్నత స్థానాన్ని అందించింది. కొన్ని సందర్భాల్లో నితీష్‌తో పూర్తిగా విభేదించిన సమ్రాట్టు ఆయనసముఖ్యమంత్రి పీఠం నుంచి దింపేదాకా తాను ధరించిన తలపాగా తీయనంటూ శపథం కూడా చేశారు. అయితే 2024 జూలైలో బిజెపితో జెడియు పొత్తు కుదుర్చుకోవడం, ఆ తర్వాత ఎన్డీయే కూటమి రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో తన ఒట్టును తీసి గట్టుమీద పెట్టి నితీష్‌తో చేతులు కలిపారు. కూటమి ప్రభుత్వాన్ని గౌరవిస్తున్నట్లుగా చెప్పి తలపాగాను అయోధ్యలో తీసేశారు. గతసంవత్సరం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బిజెపి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడుతుందనీ, సమ్రాట్టు సిఎం అవుతారనే అంతా భావించారు. ఆ ఎన్నికల్లో బిజెపికి 20 శాతం ఓట్లతో 74 సీట్లు రాగా, జెడియుకి 15 శాతం ఓట్లతో 43 సీట్లు మాత్రమే వచ్చాయి. అయితే వ్యూహంలో భాగం కావొచ్చు, నితీష్ నాయకత్వంలోనే ప్రభుత్వం ఏర్పడింది.రెండున్నరేళ్ల తర్వాత నితీష్ వైదొలగి సమ్రాట్టుకు అవకాశం ఇవ్వొచ్చని కూడా అప్పట్లో వినిపించింది. అయితే ఈలోగా బిజెపి వ్యూహం మారిందో, జెడియు వ్యూహం మారిందో కానీ నితీష్ రాజ్యసభకు దారి మార్చుకోవడం, వెంటనే సమ్రాట్టు ఆ స్థానంలోకి రావడం జరిగిపోయాయి.మూడేళ్ల క్రితం ఎవరు తనకు వ్యతిరేకంగా పనిచేశారో, ఆ సమ్రాట్టునే నితీష్ ముఖ్యమంత్రి సీటుకు ప్రతిపాదించడం ఆసక్తికర పరిణామం. రాజకీయాల్లో ఎప్పుడు ఎవరు ఎటువంటి పావులు కదుపుతారో చెప్పలేమనడానికి ఇదే తాజా ఉదాహరణ. ఈ మొత్తం ఉదంతంలో నితీష్ కుమారుడు నిశాంత్ కనబడకపోవడమే ఆశ్చర్యం కలిగించే అంశం. తండ్రిరాష్ట్ర రాజకీయాల నుంచి తప్పుకోనున్నారనే వార్తలు వ్యాపించిన తర్వాత నిశాంత్ హఠాత్తుగా జెడియు తీర్థం పుచ్చుకున్నారు. నితీష్ తర్వాత ఏర్పడే బిజెపి ప్రభుత్వంలో నిశాంత్‌కు డిప్యూటీ సిఎం పదవి లభించగలదనే ప్రచారం కూడా జరిగింది. అయితే సమ్రాట్టు కొలువులో నిశాంత్‌కు ఎలాంటి పదవి లభించనేలేదు. దీనిని బట్టి చూస్తే నితీష్ వ్యూహం కొంతవరకే ఫలించిందేమో! అనిపిస్తుంది. నితీష్ ఇక రాష్ట్ర రాజకీయాలలో తలదూర్చకపోవచ్చని కూడా తెలుస్తోంది. అంతా ఇక కమలం 'కమతమే సాగవచ్చు. ఆర్జేడీతో పాటు జెడియు కూడా నామమాత్రంగా మారేసూచనలు కనిపిస్తున్నాయి. సమ్రాట్టు పాలనా విధానాలు ఎలా ఉంటాయనే దానిని బట్టి బిజెపి భవిష్యత్తు నిర్ణయమవుతుంది.

విశ్లేషణ

హంగేరీ

ఏకపక్ష పాలనకు చరమగీతం!

గన్ని మోహన్

ఐరోపాలోని చిన్నదేశంగా ఉన్న హంగెరీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో దశాబ్దాలపాటు పాలించిన విక్టర్ ఒర్బాన్ పాలనకు తెరపడింది. టిస్జా పార్టీ నేత పీటర్ మాగ్యార్ 70శాతం సీట్లను గెలుచుకుని కొత్త పాలనకు శ్రీకారం చుడుతోంది. టిస్జా పార్టీ గత వారం జరిగిన ఎన్నికల్లో 52శాతం ఓట్లు సాధించింది. 199 స్థానాలున్న హంగెరీ జాతీయ అసెంబ్లీలో ఒర్బాన్ పార్టీ ఫిడెస్జ్ 135 స్థానాల నుంచి 53 సీట్లకు పడిపోయింది. ప్రత్యర్థి మాగ్యార్ టిస్జాపార్టీ 140 స్థానాలు గెలుచుకున్న ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది.కొత్త పార్లమెంటు ఏర్పాటు కోసం మాగ్యార్ అధ్యక్షుడు తామస్ సుల్యోక్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు విజ్ఞప్తి చేసారు. వచ్చేనెల నాలుగోతేదీ లోపు పార్లమెంటు సమావేశం అయి పీటర్‌మాగ్యార్‌ను తమ నేతగా ఎన్నుకోవడం కేవలం లాంఛనప్రాయం మాత్రమే. మీడియా స్వేచ్ఛను హరించడం వంటి పాత ప్రభుత్వం అనుసరించిన విధానాలన్నింటినీ ఆయన తొలగిస్తామన్న వాగ్దానం కూడా ఇచ్చేసారు. అధికారంలోకి రాగానే ఇకపై హంగెరీ పార్లమెంటులో కేవలం ఎవరు ఎన్నికైనా కేవలం రెండుపర్యాయాలు మాత్రమే ప్రధానిగా పనిచేసే విధంగా చట్టాన్ని తీసుకొస్తామని కూడా ప్రకటించేసారు. పాలనాపరమైన సంస్కరణలు అత్యవసరమని, అనివార్యమని పేర్కొంటున్న మాగ్యార్ అన్నిరంగాల్లోను సంస్కరణలు అవసరమని పేర్కొంటున్నారు. ఓటమిని అంగీకరించిన ఒర్బాన్ కొత్త ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేసారు. ఒర్బాన్ పార్టీ ఇప్పుడు 53 సీట్లతో పార్లమెంటులో ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వస్తోంది.ఈనెల 28వ తేదీనే పార్టీ నాయకత్వం సమావేశం ఉంది. అలాగే పార్టీ కాంగ్రెస్ సదస్సు కూడా జూన్‌లోనే నిర్వహించాల్సి ఉంది. అందువల్ల అప్పటివరకూ నాయకత్వ మార్పుకోసం వేచి ఉండవచ్చన్న అభిప్రాయం కూడా వ్యక్తం అవుతోంది. ఆర్థిక ప్రతిష్టంభన, ద్రవ్యోల్బణం పెరిగిపోవడం, జీవన ప్రమాణాలు అడుగంటిపోతుండటంతో ప్రజల్లో ఒర్బాన్ పాలనపట్ల విముఖత పెరుగుతూ వచ్చింది. ఒర్బాన్ ఓటమి ఒక్క హంగెరీ దేశానికే కాకుండా 27 దేశాల కూటమి యూరోప్ దేశాలకు కూడా ఒక చెంపపెట్టులా పరిణమించింది. ఏకపక్ష నిర్ణయాలతో, ఏకస్వామ్యపాలన విధంగా పోయే నేతలకు ఇప్పుడు ఒర్బాన్ ఓటమి ఒక గుణపాఠంగా కనిపిస్తోంది. దశాబ్దకాలంగా హంగెరీ రాజకీయ వ్యవస్థను సమూలంగా మార్చేసిన ఒర్బాన్ మొత్తం తన గుప్పిట్లోకి తీసుకున్నారు. రాను రాను అన్ని అంశాల్లోను తనకే సర్వాధికారాలు సంక్రమించేవిధంగా వ్యవహరించారు. చివరకు

పీటర్ మాగ్యార్

న్యాయవ్యవస్థ అధికారాలను కూడా కుదించేసే చట్టాలు తీసుకువచ్చారు. అయితే ఇదేమీ మొదటిసారి ఓటమికాదు.2002 లో కూడా ఒకసారి ఒర్బాన్ ఓటమి చవిచూసారు. తిరిగి 2010లో మళ్లీ అధికారంలోకి రాగలిగారు. అయితే ప్రస్తుత ఎన్నికలను పరిశీలిస్తే ఆయన అనుసరించిన ఏకపక్ష పాలన వ్యవస్థలే ఆయన్ను గద్దెదించాయని చెప్పకతప్పదు. పాలనలో కొత్తసంస్కరణలు అనివార్యమని, ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడం, ద్రవ్యోల్బణం తగ్గించడంతోపాటు ఉపాధి అవకాశాలు పెంచడం, పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు యూరోపియన్ కూటమిలోనే అత్యంతశక్తివంతమైన దేశంగా హంగెరీని తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో మాగ్యార్ ప్రజలకు వాగ్దానాలు చేసారు.మాగ్యార్‌కుముందున్న లక్ష్యాల్లో ఐరోపా కూటమితో మరింతగా సత్సంబంధాలు నెలకొల్పడం, ప్రత్యేకించి బ్రస్సెల్స్‌తో క్షీణించిన సంబంధాలు పునరుద్ధరించుకోవడం, ఉక్రెయిన్‌పై తన వైఖరిని స్పష్టంచేయడం, మాస్కోపట్ల తనవైఖరిని కూడా స్పష్టం చేయడంతోప్రజలు ఎన్నికల్లో మాగ్యార్‌కు బ్రహ్మరథం పట్టారు. రష్యానుంచి ఇంధన దిగుమతులపైనే ఆధారపడుతోంది. రష్యాసాయంతో పాక్ న్యూక్లియర్‌ప్రాజెక్టులు రెండింటినీ పూర్తిచేయడం,రక్షణ రంగంలో నిధులపెంపు వంటివి కొంత మాగ్యార్‌కు సవాలుగానే ఉంటుందని చెప్పవచ్చు. మధ్య యూరోప్‌లోని ఐరోపాదేశంగా ఉన్న హంగెరీకి ఉత్తరాన స్లోవేకియా, ఈశాన్యంవైపు ఉక్రెయిన్, తూర్పు వైపు రొమేనియా, దక్షిణాన్న సెర్బియా, వాయవ్యంలో క్రోయేషియా, స్లోవేనియా, పశ్చిమాన ఆస్ట్రియాలున్నాయి. కోటి మంది కూడా జనాభాలేని ఈదేశంలో కేవలం 9.5 మిలియన్ల మంది మాత్రమే ఉన్నారు. అత్యధికంగా హంగేరియన్‌భాషనే అలవరచ్చుకున్న ఈదేశంలో జిడిపి కూడా గత ఏడాది అంచనాలనుచూస్తే 247.76 బిలియన్ డాలర్లుగాఉన్నాయి. తలసరి ఆదాయం కూడా అత్యధికంగానే ఉంది. ప్రపంచదేశాల్లో 50వ ర్యాంకుతో ఉన్న ఈదేశంలో తలసరి ఆదాయం25,920 డాలర్లుగా ఉంది. ఐరోపాకూటమిలోనే సుసంపన్న దేశంగా ఉన్న హంగెరీ ఇరుగుపొరుగుననే ఉన్న ఏడుదేశాలతో సత్సంబంధాలు పటిష్టం చేసుకోవడంతోపాటు దేశప్రజలకుఇచ్చిన హామీలు నెరవేర్చడం ప్రధానలక్ష్యం కొత్త నాయకత్వంపైఉంది.అన్నింటికంటే ముఖ్యంగా హంగెరీలో అవినీతి ప్రక్షాళన,న్యాయవ్యవస్థకు స్వయం ప్రతిపత్తితోపాటు ఆర్థికంగా సుసంపన్నం చేసుకోవాల్సిన అవసరం కొత్తనాయకుడు మాగ్యార్‌భుజస్కందాలపై ఉన్నాయి.హంగెరీసార్వభౌమత్వాన్ని చెక్కుచెదరకుండాపరిరక్షించుకోవడం కూడా అధికార టిస్జా పార్టీకి తక్షణ కర్తవ్యం అని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు.

పల్లె సంస్కృతి కనుమరుగవుతుందా!

కాలగిరి శ్రీనివాస్ రెడ్డి

సమిష్టి సహజ జీవనం నుంచి ఏకాంత ఆధునికత వరకు తెలుగు పల్లె.. ఒకప్పుడు అది కేవలం నివాస స్థలంకాదు. అది జీవించే సంస్కృతి, ఊపిరి తీసుకునే ప్రకృతి, అనుబంధాలతో నిండిన ఒక సజీవ ప్రపంచం.ఉదయం సూర్యుడు కిరణాలు నులివెచ్చగా తాకుతుంటే, గేదెల మేతకు వెళ్లే అడుగుల శబ్దం, కోళ్ల కూతలతో మేల్కొనే ఇళ్లు, ఎడ్లబండ్ల చక్రాలు నెమ్మదిగా తిరుగుతూ ఊరి దారుల్లో వినిపించే'క్రిక్ క్రిక్' శబ్దాలు.. ఇవన్నీ కలిసి ఒక సహజ సంగీతంగా ప్రతి రోజును ఆరంభించేవి. పెరట్లో పిల్లలు ఆడుకునే నవ్వులు, పెద్దలు చెట్టు కింద కూర్చొని చెప్పుకునే కథలు,ఆవుల అరుపులు, గాలిలో తేలే పంటల వాసన ఇవ్వన్ని కలిసినప్పుడు పల్లె జీవితం ఒక మధురమైన గీతంలా అనిపించేది.ఆ పల్లెల్లో ప్రతి మనిషి ఒకరికొకరు తోడుగా ఉండేవారు. ప్రతిఇల్లు మరొక ఇంటికి దగ్గరగా ఉండేది.ప్రతి జీవి,ప్రతి చెట్టు, ప్రతి పంట ఒక అనుబంధంతో జీవించేది.పశువులు కేవలం ఆస్తి కాదు. అవి కుటుంబ సభ్యులు. పంటలు కేవలం ఆహారం కాదు, జీవనాధారం

హార్మూజ్ జలసంధిలో ఐఆర్జీసీ కాల్పులు

వెనుదిరిగిన రెండు భారత్ ట్యాంకర్లు

టెహ్రాన్, ఏప్రిల్ 18: హర్మూజ్ జలసంధిలో మరోసారి తీవ్ర ఉద్రిక్తతలు చెలరేగాయి. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్జీసీ) బలగాలు ఒక ఆయిల్ ట్యాంకర్‌పై కాల్పులు జరపగా, రెండు భారత జెండా కలిగిన నౌకలు సహా పలు వాణిజ్య నౌకలు వెనక్కి మళ్లాయి. ఈ పరిణామం ప్రపంచ వ్యాప్తంగా చమురు సరఫరాపై ఆందోళనలను రేకెత్తిస్తోంది. ఈ ఘటన ఒమన్‌కు 20 నాటికల్ మైళ్ల దూరంలో శనివారం చోటుచేసుకున్నట్లు యూకే మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ (యూకేఎంటీవో) ధృవీకరించింది. ఇరాన్‌కు చెందిన రెండు గన్‌బోట్లు ఎలాంటి రేడియో హెచ్చరికలు జారీ చేయకుండా ఒక ట్యాంకర్‌ను సమీపించి కాల్పులకు తెగబడ్డాయి. ఈ ఘటనలో నౌకకు గానీ, సిబ్బందికి గానీ ఎలాంటి హాని జరగలేదని, అంతా సురక్షితంగా ఉన్నారని ట్యాంకర్ మాస్టర్ నివేదించినట్లు యూకేఎంటీవో తెలిపింది. ఇదే సమయంలో హర్మూజ్ జలసంధిపై తిరిగి తమ పూర్తి స్థాయి నియంత్రణను పునరుద్ధరించినట్లు ఇరాన్ సంచలన ప్రకటనచేసింది. అమెరికా తమ నౌకలపై కొనసాగిస్తున్న దిగ్బంధనానికి ప్రతిస్పందనగా ఈ మూసివేత చర్యలు తీసుకుంటున్నామని స్పష్టంచేసింది. అమెరికా ఆంక్షలు ఎత్తివేసేంత వంకు ఈ నియంత్రణ కొనసాగుతుందని ఇరాన్ అధికారిక వార్తాసంస్థ తస్నిమ్ పేర్కొంది. ఇరాన్ కాల్పుల నేపథ్యంలో వెనక్కి మళ్లిన నౌకల్లో రెండు భారతీయ జెండా నౌకలు ఉన్నట్లు సమాచారం. వీటిలో ఒకటి 20 లక్షల బ్యారెల్స్ ఇరాక్ చమురును తరలిస్తున్న భారీ సూపర్ ట్యాంకర్ కావడం గమనార్హం. ఇరాన్ తాజా చర్యలతో హర్మూజ్ జలసంధిగుండా ప్రయాణిస్తున్న సుమారు 10వాణిజ్య నౌకలు తమ మార్గాలను మార్చుకుని వెనక్కి మళ్లినట్లు జిన్హువా వార్తా సంస్థ నివేదించింది. ఇరాన్ సముద్ర ట్రాఫిక్‌ను పర్యవేక్షించే లారక్ ద్వీపం సమీపంలో ఈ నౌకలు తమ దిశను మార్చుకున్నట్లు మెరైన్ ట్రాఫిక్ డేటా సూచిస్తోంది. మధ్యప్రాచ్యంలో ఇప్పటికే నెలకొన్న యుద్ధవాతావరణాన్ని ఈ తాజా పరిణామాలు మరింత తీవ్రతరం చేశాయి. ఈ ఘటన ప్రపంచ చమురుసరఫరాపై తీవ్ర ప్రభావం చూపే అవకాశంఉందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారత విదేశాంగ మంత్రిత్వశాఖ, నౌకాదళం పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాయని, భారతీయ నౌకలభద్రతకుఅవసరమైన చర్య లు తీసుకుంటున్నాయని అధికారవర్గాలు తెలిపాయి.

న్యాయవ్యవస్థలో కృత్రిమమేధ ప్రత్యామ్నాయం కాదు

చీఫ్ జస్టిస్ సూర్యకాంత్

బెంగళూరు, ఏప్రిల్ 18: న్యాయ వ్యవస్థలో కృత్రిమమేధ (ఏఐ) వినియోగంపై చీఫ్‌జస్టిస్ సూర్యకాంత్ పలు సూచనలుచేశారు. ఏఐ విషయంలో ఆందోళనలు వద్దని అన్నారు. న్యాయవ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించాలంటే అంతర్గత పరిమితులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. కర్ణాటక రాష్ట్ర స్టేట్ జ్యూడిషియల్ ఆఫీసర్స్ అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సాంకేతికత అనేది సలహాలు ఇవ్వడంలో ఉపయోగపడుతుందన్నారు. ఏఐ మనుషులకు ఏమాత్రం ప్రత్యామ్నాయం కాదని గుర్తించాలని వ్యాఖ్యానించారు. న్యాయవ్యవస్థలో ఏఐ అనుసంధానం చేయాలంటే సమతుల్యత పాటించాలని అన్నారు. క్లిష్టమైన ప్రశ్నలతో కూడిన ఓ కేసు మీ ముందుకు వస్తే, ఆ సమస్యను పరిష్కరించడానికి మీరు సమయం వెచ్చించి ఆలోచిస్తారని, దానిని పరిష్కరించాక మీరు గొప్ప అనుభూతిని పొందుతారన్నారు. ఇలాంటి విషయాల్లో ఏఐ సామర్థం సరిపోకపోవచ్చన్నారు.

యజమాని ఇంటికే పనిమనిషి కన్నం: రూ.25 లక్షల దోపిడీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: దేశ రాజధాని ఢిల్లీలో ఒక మద్యం వ్యాపారి ఇంట్లో పనిమనిషిగా చేరిన వ్యక్తి తన అనుచరులతో కలిసి యజమాని ఇంట్లోనే దోపిడీకి పాల్పడ్డాడు. వ్యాపారి కుటుంబ సభ్యులను వారు నిర్బంధించారు. రూ.25 లక్షల విలువైన నగలను దోచుకున్నారు. ధనికులు నివసించే గోల్ఫ్ లింక్స్ ప్రాంతంలోని మద్యం వ్యాపారి అశోక్ చావ్లా ఇంట్లో సుశీల్ అనే వ్యక్తి కొత్తగా పనిలో చేరాడు. అతడు తన అనుచరులతో కలిసి ఆ ఇంట్లో దోపిడీకి ప్లాన్ చేశాడు. గురువారం సాయంత్రం 6గంటల సమయంలో ఆరుగురు వ్యక్తులు ఆ ఇంట్లోకి ప్రవేశించారు. వృద్ధ జంట, వారి కోడలు, పిల్లలను ఒక గదిలో నిర్బంధించారు. వారిని బెదిరించడంతో పాటు ఇంట్లో అన్ని చోట్ల వెతికారు. రూ.25 లక్షల విలువైన బంగారు ఆభరణాలు దోచుకుని పారిపోయారు. మరోవైపు ఈసమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ వ్యాపారి ఇంటికి చేరుకున్నారు. పనిమనిషి సుశీల్ పక్కా ప్లాన్, రెక్కీ నిర్వహించిన తర్వాత తన వారితో కలిసి ఈ దోపిడీకి పాల్పడినట్లు పోలీసులు అనుమానించారు. అతడ్ని నియమించిన సంస్థ నుంచి వివరాలు సేకరిస్తున్నారు. ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. కాల్ డేటా వంటి సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉత్తర ప్రదేశ్, హర్యానాతో సహా పలు రాష్ట్రాల్లో నిందితుల కోసం వెతుకుతున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు.

అమెరికాలో శాస్త్రవేత్తల అదృశ్యం వెనుక వీడని మిస్టరీ

వాషింగ్టన్, ఏప్రిల్ 18: అమెరికాలో ఉన్నత స్థాయి శాస్త్రవేత్తలు వరుసగా ప్రాణాలు కోల్పోవడం లేదా అదృశ్యం కావడం తీవ్ర కలకలం రేపుతోంది. 2023 నుంచి ఇప్పటివరకు సుమారు 10 మంది శాస్త్రవేత్తలు అనుమానాస్పద రీతిలో మరణించడం లేదా కనిపించకుండా పోవడంపై అంతర్జాతీయంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలపై స్వయంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, ఇది యాదృచ్ఛికమా లేక వెనుక ఏదైనా కుట్ర ఉందా అనేది త్వరలో తేలుస్తాం అని ప్రకటించడంతో ఈ వ్యవహారం ప్రాధాన్యత సంతరించుకుంది. అదృశ్యమైన వారిలో చాలామంది అణుశక్తి, గ్రహాంతరవాసుల నౌకలపై పరిశోధనలు చేస్తున్నవారే కావడం గమనార్హం. న్యూ మెక్సికో రాష్ట్రం నుంచే నలుగురు శాస్త్రవేత్తలు కనిపించకుండాపోవడం అనుమానాలను మరింతపెంచింది. పెంటగాన్‌లో అంతరిక్ష పరిశోధనలు చేసిన మేజర్ జనరల్ విలియం నీల్ మెక్‌కాస్లాండ్ ఈ ఏడాది ఫిబ్రవరిలో అదృశ్యమయ్యారు. గతేడాది జూన్‌లో జెట్ ప్రొపల్షన్ లాబొరేటరీ డైరెక్టర్ మోనికా రెజా హైకింగ్‌కు వెళ్లి స్నేహితురాలికి కొన్ని అడుగుల దూరంలోనే మాయమయ్యారు. ఎంఐటీ ప్రొఫెసర్ నునో లౌరిరో, ఖగోళ శాస్త్రవేత్త కార్ల్ గ్రిల్మైర్‌లను దుండగులు కాల్చి చంపారు. ఈ వరుస ఘటనల వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని, గ్రహాంతరవాసులు లేదా అణుశక్తికి సంబంధించిన రహస్యాలు బయటకు పొక్కకుండా ఉండేందుకే ఈ హత్యలు జరుగుతున్నాయని కొందరు ఆరోపిస్తున్నారు. హార్వర్డ్ ప్రొఫెసర్ అవి లోబ్ వంటి నిపుణులు దీన్ని భిన్నంగా చూస్తున్నారు. ఇవి వేర్వేరు ఘటనలని, శాస్త్రవేత్తలపై ఉండే తీవ్రమైన పని ఒత్తిడి, వ్యక్తిగత కారణాలు కూడా అయి ఉండవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఏది ఏమైనప్పటికీ, ఈ వరుస ఘటనలపై అమెరికా ప్రభుత్వం దృష్టి సారించింది. నివేదికలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, నిజానిజాలను త్వరలోనే వెల్లడిస్తామని శ్వేతసౌధం ప్రకటించడంతో ఈ మిస్టరీ వీడుతుందని అందరూ ఎదురు చూస్తున్నారు.

30 యేళ్లనాటి కేసులో వేర్పాటువాది అరెస్టు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: ముప్పయ్యేళ్ల నాటి కేసులో కాశ్మీరీ వేర్పాటువాది షబ్బీర్ అహ్మద్ షాను ఎన్ఐఏ అధికారులు అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని పటియాలా హౌస్ కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టు అతనికి మూడు రోజుల ట్రాన్సిట్ రిమాండ్ విధించింది. రిమాండ్ ముగిసిన తర్వాత సోమవారం మధ్యాహ్నం 12 గంటల లోపు కశ్మీర్‌లోని ఎన్ఐఏ స్పెషల్ కోర్టు ముందు హాజరుపర్చాలని న్యాయమూర్తి ఎన్ఐఏ అధికారులను ఆదేశించారు. షబ్బీర్ అహ్మద్ షాపై 1996 జూలై 17న కేసు నమోదైంది. అయితే అప్పటి నుంచి నిందితుడు పోలీసులకు చిక్కకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. దాంతో కేసు మరుగున పడిపోయింది. అయితే ఈ నెల 1న ఎన్ఐఏ అధికారులు కేసును తిరిగి తెరిచారు. ఆపై నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. 1996 జూలై 17న భద్రతా బలగాల ఎన్‌కౌంటర్‌లో హతమైన ఉగ్రవాది అంత్యక్రియలు జరిగాయి. ఈ అంత్యక్రియల సందర్భంగా కాశ్మీరీ వేర్పాటువాదులు హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారు. భద్రతాబలగాలపై కాల్పులు జరిపారు. బాంబులు విసిరి శాంతిభద్రతలకు విఘాతం కలిగించారు. పాకిస్థాన్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. దాంతో షబ్బీర్‌తోపాటు పలువురిపై కేసులు నమోదయ్యాయి. మిగతావాళ్లు అరెస్టయినా షబ్బీర్ తప్పించుకుతిరుగుతున్నాడు. తాజాగా షబ్బీర్ కూడా దర్యాప్తు అధికారులకు చిక్కాడు.



అపార్టుమెంట్ నుంచి నోట్లకట్టలు విసిరేసిన మహిళ

బీజింగ్, ఏప్రిల్ 18: చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్‌లో ఒక మహిళ తన అపార్ట్‌మెంట్ బాల్కనీ నుంచి పెద్ద మొత్తంలో నగదును కిందకు విసిరేసి సంచలనం సృష్టించింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. శాంతూ నగరంలోని స్టార్ లేక్ సిటీ నివాస సముదాయంలో ఏప్రిల్ 14న ఉదయం ఈ సంఘటన జరిగింది. ఓ మహిళ తన అపార్ట్‌మెంట్ నుంచి హాంకాంగ్ కరెన్సీకి చెందిన 1,000 డాలర్ల నోట్ల కట్టలను గాలిలోకి విసిరేసింది. గాలిలో తేలుతూ వస్తున్న నోట్లను చూసిన స్థానికులు, బాటసారులు వాటిని ఏరుకోవడానికి పోటీ పడటంతో ఆ ప్రాంతంలో తీవ్ర గందరగోళం నెలకొంది. విసిరేసిన నగదు విలువ సుమారు 1 మిలియన్ నుంచి 2 మిలియన్ల హాంకాంగ్ డాలర్ల (భారత కరెన్సీలో కోట్లల్లోనే) వరకు ఉండొచ్చని ప్రత్యక్ష సాక్షులు అంచనా వేస్తున్నారు. కుటుంబ సభ్యుల అనారోగ్యం కారణంగా సదరు మహిళ తీవ్ర మానసిక వేదనకు గురైనట్లు ప్రాథమిక సమాచారం. భార్యాభర్తల మధ్య గొడవ కూడా ఈ ఘటనకు కారణమై ఉండవచ్చని కొన్ని కథనాలు చెబుతున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఏరుకున్న డబ్బును తిరిగి ఇచ్చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చాలామంది నిజాయతీగా నగదును తిరిగిఅప్పగించారు. ప్రస్తుతం ఆ మహిళ ఆరోగ్యం నిలకడగా ఉందని, ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

బొమ్మకార్లతో ఐఇడి పేలుళ్లకు కుట్రలు

నలుగురు యువ టెర్రరిస్టులు అరెస్టు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొంటూ, పేలుళ్లకు కుట్ర పన్నిన నలుగురు వ్యక్తుల్ని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. బీహార్ మహారాష్ట్ర, ఒడిశాకు చెందిన నలుగురు వ్యక్తులు తీవ్రవాదచర్యలకు సిద్ధమవుతుండగా, అరెస్టు చేసినట్లు పోలీసులు శనివారం వెల్లడించారు. బొమ్మ కారుతో పేలుళ్లకు ప్లాన్ చేసినట్లు దర్యాప్తులో తేలింది. నిందితుల్ని మొసాయిబ్ అహ్మద్, మొహమ్మద్ అహ్మద్, మొహమ్మద్ సోహైల్, షేక్ ఇమ్రాన్‌లుగా గుర్తించారు. వీరంతా పేద, దిగువ మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారు. నిందితుల్లో మొసాయిబ్ గల్ఫ్‌లో ఎలక్ట్రీషియన్‌గా పని చేశాడు. రిమోట్ కంట్రోల్ కార్ తయారు చేసే స్కిల్స్ సంపాదించాడు. ఇలా తయారు చేసిన రిమోట్ కంట్రోల్ కార్ ద్వారా ఐఈడీ వంటి పదార్థాల్ని ఉపయోగించి పేలుళ్లకు పాల్పడాలని కుట్రపన్నారు. రద్దీ ప్రదేశాల్లో దాడి చేయాలని భావించి, రెక్కీ కూడా నిర్వహించారు. మహారాష్ట్ర నుంచి ఇద్దరు, బీహార్, ఒడిశా నుంచి ఒక్కొక్కరు తీవ్రవాద భావజాలానికి ఆకర్షితులయ్యారు. లష్కర్ ఫ్రమ్ ఖురాసన్ అనే సిద్ధాంతం ఆధారంగా ఇతరుల్ని కూడా ఇలా తీవ్రవాద భావజాలంవైపు మళ్లించేందుకు ప్రయత్నించారు. జిహాద్‌కు అనుకూలంగా ఎన్‌క్రిప్టెడ్ సోషల్ మీడియా గ్రూపులను ఏర్పాటు చేసుకున్నారు. తమలాంటివారిని గుర్తించి, బృందంలో చేర్చుకునేందుకు ఈ సోషల్ మీడియా అకౌంట్లను వాడేవారు. కొన్ని ఆయుధాల గురించి చర్చించేవారు. గత ఏడాది డిసెంబర్‌లో ఢిల్లీ వెళ్లిన నిందితులు ఎర్రకోట, ఇండియా గేట్ వంటి కొన్ని ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించారు. అలాగే, అయోధ్యలోని రామ మందిరాన్ని, పార్లమెంట్ హౌజ్ వంటి కీలక ప్రదేశాల్ని కూడా లక్ష్యంగా ఎంచుకున్నారు. ప్రజలు, రద్దీ ఎక్కువగా ఉండే ఇలాంటి ప్రదేశాల్లో పేలుళ్ల ద్వారా ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేయాలనేది వారి లక్ష్యం. వీరి కుట్రను పోలీసులు భగ్నం చేశారు. నిందితుల దగ్గరి నుంచి ఐఈడీ పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు.

కొండమలుపులో పడిపోయిన వాహనం

ఏడుగురు టీచర్లు సహా 9 మంది మృతి

చెన్నై, ఏప్రిల్ 18: ఒక టూరిస్ట్ వాహనం కొండ మలుపులో అదుపుతప్పి కిందకు దూసుకెళ్లి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఏడుగురు ఉపాధ్యాయులతో సహా 9 మంది మరణించారు. మరో నలుగురు గాయపడ్డారు. దీంతో ఆ ప్రభుత్వ స్కూల్‌లో విషాదం నెలకొన్నది. తమిళనాడులోని కోయంబత్తూరు జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కేరళలోని మలప్పురం జిల్లా పాంగ్‌పల్లిపరంబ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, సిబ్బందితో కూడిన 13 మంది పర్యటన కోసం తమిళనాడు వెళ్లారు. శుక్రవారం ట్రావెల్ టెంపో వాహనంలో వాల్పరై హిల్ స్టేషన్‌ను సందర్శించారు. వాల్పరైలో పర్యటన ముగించుకుని కొండ నుంచి కిందకు దిగుతుండగా ఆ వాహనం ప్రమాదానికి గురైంది. 13వ హెయిర్‌పిన్ మలుపు వద్ద అది అదుపు తప్పి కిందకు దూసుకెళ్లింది. 9వ హెయిర్‌పిన్ మలుపులోని రోడ్డుపై బోల్తాపడింది. ఆ వాహనంలో ఉన్న 13 మందిలో ఒక బాలిక, ఏడుగురు మహిళలు, ఒక పురుషుడితో సహా 9 మంది ఈ ప్రమాదంలో మరణించారు. మృతుల్లో ఏడుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. మరోవైపు ట్రావెల్ వాహనం డ్రైవర్, మరో ముగ్గురు ఈ ప్రమాదంలో గాయపడ్డారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నది. వీరిలో ఇద్దరిని కోయంబత్తూరు వైద్య కళాశాల ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. ప్రధాని మోడీ, కేరళ సీఎం విజయన్ తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. టీచర్లు, సిబ్బంది మరణించడంతో కేరళలోని పాంగ్‌పల్లి పరంబ ప్రభుత్వ స్కూల్‌లో విషాదం అలుముకుంది.

రోడ్డుప్రమాదంలో వశీకరణబాబా స్నేహితుడి కుటుంబం దుర్మరణం

ముంబై, ఏప్రిల్ 18: జ్యోతిష్యం, వశీకరణ పేరుతో పలువురు మహిళలపై అత్యాచారానికి పాల్పడి అరెస్టైన అశోక్ ఖరత్ సన్నిహితుడు, అతడి భార్య రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారు ప్రయాణించిన కారు రోడ్డు పక్కన ఆగి ఉన్న కంటైనర్ లారీని ఢీకొట్టింది. ఈ సంఘటనలో భార్యాభర్తలు మరణించగా వారి కుమారుడు తీవ్రంగా గాయపడ్డాడు. మహారాష్ట్రలోని అహిల్యానగర్ జిల్లాలో ఈ ప్రమాదం జరిగింది. తనకు తాను దేవుడిగా చెప్పుకున్న నాసిక్‌కు చెందిన అశోక్ ఖరత్ జ్యోతిష్కుడిగా ప్రసిద్ధి చెందాడు. తన వద్దకు వచ్చే పలువురు మహిళలను లొంగదీసుకుని అత్యాచారానికి పాల్పడ్డాడు. ఒక బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు. అశోక్ ఖరత్ కీలక అనుచరుడైన 55 ఏళ్ల జితేంద్ర షెల్కే అతడి వ్యాపార భాగస్వామి. ఆయనకు చెందిన శివానికా ట్రస్ట్ ఉపాధ్యక్షుడిగాను వ్యవహరిస్తున్నాడు. జితేంద్ర షెల్కే, తన భార్య అయిన 50 ఏళ్ల అనురాధ, కుమారుడితో కలిసి శుక్రవారం రాత్రి ఛత్రపతి సంభాజీనగర్ నుంచి థానేకు కారులో ప్రయాణమయ్యాడు. ముంబై నాగ్‌పూర్ సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌హైవేలోని ధోత్రేవద్ద కారు నడుపుతున్న జితేంద్ర పట్టుతప్పి రోడ్డు పక్కన ఆగిఉన్న కంటైనర్ లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో జితేంద్ర, ఆయన భార్య అనురాధ అక్కడికక్కడే మరణించారు. తీవ్రంగా గాయపడిన వారి కుమారుడ్ని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కోపర్‌గావ్ పోలీసులు ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పార్లమెంటు నిరవధిక వాయిదా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. లోక్‌సభ శనివారం నిరవధిక వాయిదా పడింది. దీంతో జనవరిలో మొదలైన బడ్జెట్ సమావేశాలు ముగిసిపోయాయి. ఇవాళ ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే, స్పీకర్ ఓం బిర్లా సమావేశ వివరాలను వెల్లడించారు. ఆ తర్వాత ఆయన సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 16 నుంచి మూడు రోజుల పాటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ముందురోజు లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. మూడవ వంతు మెజారిటీ రాకపోవడంతో మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా ఓటమిపాలైంది. డీలిమిటేషన్ ప్రక్రియ ద్వారా లోక్‌సభ సీట్లను పెంచే ప్రక్రియ కూడా స్తంభించిపోయింది. రాజ్యసభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు చైర్మెన్ సీపీ రాధాకృష్ణణ్ తెలిపారు. రాజ్యసభ సుమారు 157గంటల 40 నిమిషాల పాటు సాగినట్లు చెప్పారు. సుమారు 110 శాతం ఉత్పాదకతను సాధించినట్లు తెలిపారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో దోపిడి దొంగల హల్‌చల్

భోపాల్, ఏప్రిల్ 18: మధ్యప్రదేశ్ రాష్ట్రం సింగ్రౌలీ జిల్లా బైదాన్ పట్టణంలోని వింధ్యానగర్ ఏరియా లోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్రాంచ్‌లో దోపిడీ దొంగలు చొరబడి నగదుతోపాటు లాకర్‌లలోని బంగారం, వెండి ఎత్తుకెళ్లారు. రూ.15 కోట్ల విలువైన బంగారం, రూ.35 లక్షల నగదు, వెండితో వారు పరారైనట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం ఐదుగురుదుండగులు బ్యాంకులో చొరబడి బ్యాంకు సిబ్బందిని, వినియోగదారులను తుపాకులతో బెదిరించి బంధించారు. అనంతరం కేవలం 20 నిమిషాల్లోనే బంగారం, వెండి, నగదుతో ఉడాయించారు. మొదట ఇద్దరు దొంగలు కస్టమర్లలా నటిస్తూ బ్యాంకులోకి ప్రవేశించారు. వారు తుపాకులు తీసి సిబ్బందిని, కస్టమర్లను బెదిరిస్తుండగా మరో ముగ్గురు దొంగలు బ్యాంకులో చొరబడ్డారు. సిబ్బంది, కస్టమర్లు అందరూ తమ మొబైల్స్ ఒకేదగ్గర పెట్టాలని ఆదేశించారు. అందుకు కొందరు నిరాకరించడంతో గాల్లోకి కాల్పులు జరిపి బెదిరించారు. అందరి ఫోన్‌లు తీసుకున్న తర్వాత కస్టమర్లను, సిబ్బంది గోడవైపు ముఖాలు చేసి కూర్చోవాలని ఆదేశించారు. కదిలినా, మాట్లాడినా చంపేస్తామని బెదిరించారు. ఆ సమయంలో తనకు దగ్గరా వడంతో దగ్గానని, దగ్గితే చంపేస్తాంఅని దొంగలు వార్నింగ్ ఇచ్చారని ఓ కస్టమర్ చెప్పారు. దోపిడీ సమయంలో ఒక దొంగ బ్యాంకు గేటు దగ్గర నిలబడగా, మరో ఇద్దరు బ్యాంకులోపల కస్టమర్లకు తుపాకీ గురిపెట్టి నిలబడ్డారు. మరో ఇద్దరు బ్యాంక్ మేనేజర్ దగ్గరికి వెళ్లి లాకర్ల తాళాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు ఆమె నిరాకరించడంతో చెంపపై కొట్టి తాళాలు లాక్కున్నారు. భారీ విలువైన నగలు, నగదుతో ఉడాయించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీ సాయంతో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పోలీసులు బృందాలుగా ఏర్పడి మధ్యప్రదేశ్‌తో పాటు దాని చుట్టుపక్కల రాష్ట్రాల్లో కూడా దోపిడీ దొంగల కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు.

మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలంటే

2023 చట్టాన్ని అమలు చేయాలి

ఇండియా కూటమి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ప్రధాని భావిస్తే 2023 చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని ఇండియా కూటమి నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ లేఖ రాయనున్నట్లు తెలిపారు. తాము మహిళా రిజర్వేషన్‌కు మద్దతిస్తున్నామని, కానీ దాని ము సుగులో ప్రభుత్వం భారత ఎన్నికల ముఖ చిత్రాన్ని మార్చే కుట్రను వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఒబిసిలు, దళితులు, మైనారిటీలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించడం అధికార పక్షానికి ఇష్టం లేదని అందుకే కులగణనను పక్కన పెట్టేందుకు ఈ బిల్లుల ద్వారా కేంద్రం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ విషయాన్ని ప్రజల ముందుకు తీసుకువెళ్లడానికి దేశవ్యాప్తంగా సమావేశాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతి పక్షాలు ఓడించినందుకు నిరసనగా ఢిల్లీలోని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నివాసం వద్ద నిరసన చేపట్టనున్నట్లు బిజెపి నేతలు తెలిపారు. అన్ని రాష్ట్రాలలోని కాంగ్రెస్ నేతల ఇళ్ల ముందు నిరసన చేపట్టాలని దేశవ్యాప్తంగా పార్టీ వర్గాలకు పిలుపునిచ్చారు. ప్రతిపక్షాలు రిజర్వేషనకు మాత్రమే వ్యతిరేకం కాదని, లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు స్థానాలు పెరగడం కూడా వాటికి ఇష్టం లేదని అన్నారు.

మంటల్లో పశ్చిమాసియా

ఇస్లామాబాద్‌లో రేపు శాంతి చర్చలు

టెహ్రాన్, ఏప్రిల్ 18: అమెరికా, ఇరాన్ దౌత్యవేత్తల మధ్య సోమవారం ఇస్లామి బాద్‌లో చర్చలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఆదివారం పాకిస్థాన్ రాజధానికి దౌత్య వేత్తలు చేరుకుంటారని అంచనా వేస్తున్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గించేందుకు అమెరికా, ఇరాన్ మధ్య తొలి దఫా చర్చలు జరిగిన విషయం తెలిసిందే. ఉద్రిక్తతలు తగ్గించే నేపథ్యంలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గల్ఫ్ దేశాల్లో పర్యటించారు. ఖతార్ షేక్ తమిమ్ బిన్ హమ్మద్, టర్కీ అధ్యక్షుడు రీసెప్ తయ్యిప్ ఎర్డగోన్‌ను కలిశారు. ఇక పాక్ ఆర్మీ చీఫ్, ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ ఇరాన్‌లో పర్యటించారు. ఆ దేశ విదేశాంగ మంత్రి అరగాచితో సంప్రదింపులు చేశారు. ఇరానీ పార్లమెంట్ స్పీకర్ భగేర్ ఘాలిబఫ్‌ను కూడా అసిమ్ మునీర్ కలిశారు. అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిర్చేందుకు.. పాక్ తమ వంతు ప్రయత్నం చేస్తున్నది.

మరో నెల రోజులు రష్యా నుంచి చమురు

ఆంక్షల నుంచి మినహాయింపు ఇచ్చిన అమెరికా

వాషింగ్టన్, ఏప్రిల్ 18: అంతర్జాతీయ మార్కెట్‌లో ఆకాశన్నంటుతున్న ఇంధన ధరలను అదుపు చేసేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం అనూహ్య నిర్ణయం తీసుకుంది. రష్యా చమురు, పెట్రోలియం ఉత్పత్తుల విక్రయాలపై విధిస్తున్న ఆంక్షల నుంచి

నేడు మోడల్ స్కూల్ అడ్మిషన్ టెస్ట్

6వ తరగతిలో ప్రవేశాలకు 208 పరీక్షా కేంద్రాలు

ప్రవేశపరీక్షకు 37,216 మంది దరఖాస్తు

హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: రాష్ట్రంలోని 194 మోడల్ స్కూల్స్‌లో 6వ తరగతిలో ప్రవేశాలతోపాటు, 7 నుంచి 10వ తరగతి వరకు ఉన్న ఖాళీల్లో సీట్లను భర్తీ చేయడం కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ మెడల్ స్కూల్స్ అడ్మిషన్ టెస్ట్‌ను నేడు(ఆదివారం) నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. 6వ తరగతిలో ప్రవేశాల కోసం 208 పరీక్షా కేంద్రాలను, 7 నుంచి 10వ తరగతి వరకు అడ్మిషన్ల కోసం నిర్వహించే పరీక్షకు 204 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తు గడువు ముగిసేనాటికి 37,216 మంది దరఖాస్తు చేసుకున్నారు. 6వ తరగతిలో ప్రవేశాల కోసం 23,958 మంది, 7వ తరగతిలో ప్రవేశాలకు 5117, 8వ తరగతిలో చేరడానికి 4709 మంది, 9వ తరగతిలో చేరడానికి 2820 మంది, 10వ తరగతిలో చేరడానికి 612 మంది దరఖాస్తు చేసుకున్నారు. 6వ తరగతిలో ప్రవేశాల కోసం నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షను నిర్వహించనుండగా.. ఇందుకోసం 208 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇక 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉన్న ఖాళీ సీట్లను భర్తీ చేయడానికి నేడు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్షను నిర్వహించనుండగా.. అందుకోసం 204 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మోడల్ స్కూల్ అడ్మిషన్ టెస్ట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 10 నుంచే హాల్‌టికెట్లను అందుబాటులో ఉంచారు. విద్యార్థులు పరీక్షకు ముందు వరకు కూడా మోడల్ స్కూల్ అధికారిక వెబ్‌సైట్ నుంచి తమ హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

రాష్ట్రంలో ఎయిర్‌పోర్ట్ పనులు వేగవంతం చేయాలి

విమానాశ్రయ అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 18: తెలంగాణ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్లాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ క్రమంలో వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఎయిర్‌పోర్ట్‌ల నిర్మాణానికి ప్రభుత్వం కార్యా చరణను సిద్ధం చేసిందని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ల నిర్మాణం వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు అవసరమైన భూ సేకరణ, సాంకేతిక అనుమతులు, మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు. శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఎయిర్‌పోర్ట్ అథారిటీ సదరన్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజ్ కిషోర్, ఏవియేషన్ డైరెక్టర్ భరత్‌రెడ్డి తదితరులతో కలిసి వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో తెలంగాణ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన ఎయిర్ పోర్ట్‌లపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ పనులను త్వరితగతిన ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. వరంగల్ ఎయిర్ పోర్ట్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సుమారు 953 ఎకరాల భూమిని సేకరించి కేంద్రానికి అప్పగించిందని తెలిపారు. వీలైనంత త్వరలో శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. అలాగే ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని డిఫెన్స్ (రక్షణ శాఖ), సివిల్ ఏవియేషన్ (పౌర విమానయాన శాఖ) , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించాయని ఇందుకు సంబంధించి మాస్టర్ ప్లాన్ తక్షణమే సిద్ధం చేయాలని సూచించారు. ఈ ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన భూ సేకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణలో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గతంలో ప్రతిపాదించిన స్థలం విమానాశ్రయ నిర్మాణానికి అనుకూలంగా లేదని కేంద్ర పౌర విమానయాన శాఖ తెలిపిన నేపథ్యంలో దీనిపై మరింత లోతైన అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలపై ఒక నివేదిక రూపొందించాలని సూచించారు.

కెజిబివిల్లో జెఇఇ, నీట్‌కు ప్రత్యేక కోచింగ్

యాదాద్రి భువనగిరి జిల్లా కెజిబివిని పర్యవేక్షించిన పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్

హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: రాష్ట్రంలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో(కేజీబీవీ) జాతీయ పోటీ పరీక్షలైన జేఈఈ, నీట్ పరీక్షలకు పాఠశాల విద్య శాఖ ప్రత్యేకంగా శిక్షణను ఇస్తున్నారు. గ్రామీణ, వెనుకబడిన వర్గాల విద్యార్థులు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలలో రాణించేందుకు వీలుగా, వివిధ పోటీ పరీక్షల విభాగాలలో ప్రత్యేకమైన, నాణ్యమైన కోచింగ్, విద్యాపరమైన మద్దతును అందించే లక్ష్యంతో, తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 93 కేజీబీవీల్లో యంగ్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను ఏర్పాటు చేసింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు హన్మకొండ జిల్లా కమలాపూర్ కేజీబీవీలో ఐఐటీ-జేఈఈ కోచింగ్‌ను 140 మందికి, యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం కేజీబీవీలో 146 మందికి నీట్ కోచింగ్, రంగారెడ్డి జిల్లా కందుకూరులోని కేజీబీవీలో 82 మందికి క్లాట్ శిక్షణను ఇవ్వనున్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో రంగారెడ్డి జిల్లా పాలమాకులలోని కేజీబీవీలో ఎంపీసీ విభాగంలో 202 మందికి, సంగారెడ్డి జిల్లా జిన్నారం కేజీబీవీలో 202 మంది బైపీసీ విద్యార్థినులకు నల్గొండ జిల్లా మునుగోడులోని కేజీబీవీలో 150 మంది సీఈసీ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను ఇస్తున్నట్టు పాఠశాల విద్య డైరక్టర్ నవీన్ నికోలస్ తెలిపారు. ప్రత్యేక శిక్షణ నేపథ్యంలో రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ నవీన్ నికోలస్ యాదాద్రి జిల్లాలోని కేజీబీవీ బొమ్మలరామారంను శనివారం సందర్శించారు.

యుఎస్‌తో చేసుకున్న ట్రేడ్ డీల్‌ను ఉపసంహరించుకోవాలి

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాధర్నా

హైదరాబాద్ (ధర్నాచౌక్), ఏప్రిల్ 18, ప్రభాతవార్త: అమెరికాతో మోడీ ప్రభుత్వం చేసుకున్న ట్రేడ్ డీల్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని యువ జన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో పలువురు కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో 'మోడీ తలవంచితే - దేశం తలవంచదు' అంటూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రైతుల కష్టాన్ని మోడీ అమెరికాకు తాకట్టుపెడితే సహించబోమని స్పష్టం చేశారు. మోడీ మహిళా బిల్లు పేరుతో మోసపూరితంగా డీలిమిటేషన్ బిల్లును పార్ల మెంట్‌లో ప్రవేశపెడితే, రాహుల్, ఖర్గేల నేతృత్వంలో బిల్లును అడ్డుకున్నారని, ఇది కేవలం బిల్లు తిరస్కరణ మాత్రమే కాదని, త్వరలో మోడీని కూడా దేశ ప్రజలు తిరస్కరిస్తారని అన్నారు. ఇప్పటికైనా మన వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధానాలకు కేంద్రం స్వస్తి పలకాలని హితవు పలికారు.

మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరీపై ఉమ్మడి పోరు

చట్టాలు కఠినంగా అమలు, విభాగాల సమన్వయం కీలకం

మంత్రి సీతక్క

హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: రాష్ట్రంలో మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరీని పూర్తిగా నిర్మూలించేందుకు అన్ని ప్రభుత్వ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ పోలీస్ మహిళా భద్రతా విభాగం ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్తంగా నిర్వహించిన మానవ అక్రమ రవాణా వెట్టిచాకిరీ నిర్మూలన రాష్ట్ర స్థాయి సమన్వయ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రివెన్షన్, ప్రొటెక్షన్, ప్రాసిక్యూషన్ అనే త్రిముఖ వ్యూహంతో ముందుకు వెళ్లాలని సూచించారు. స్థానిక ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేయడం, మహిళా స్వయం సహాయక సంఘాలకు ఉపాధి కల్పించడం ద్వారా వలసలను, అక్రమ రవాణాను అడ్డుకోవచ్చన్నారు. ఈ నేరాలను అరికట్టడంలో విఫలమైతే మనం కూడా ఆ సమస్యలో భాగస్వాములమేనని, అందరూ సమిష్టి బాధ్యతగా పని చేయాలని స్పష్టం చేశారు. ప్రజలను చైతన్యం చేస్తూ వెట్టిచాకిరి కార్మికవిధానం లాంటి దురాచారాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందనీ కార్మిక, గనుల శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి అన్నారు. 30, 40 ఏళ్ల క్రితం రంగారెడ్డి జిల్లాలోనే అనేక వెట్టికార్మిక కేసులు నేను ప్రత్యక్షంగా చూశాననీ గుర్తుచేశారు. మహారాష్ట్రలో బాండెడ్ లేబర్‌గా పడిన కష్టాలను ఇద్దరు మహిళలు వివరించిన ఘటనను ప్రస్తావిస్తూ, ప్రజల్లో అవగాహన పెరగడం అత్యవసరమని తెలిపారు. శ్రమదోపిడికి గురికాకుండా ఎవరు కూడా వెట్టికి గురికావొద్దని అన్నారు.. అదనపు పని చేస్తే అదనపు వేతనం ఇవ్వాలని చట్టంలో స్పష్టంగా ఉందిని పేర్కొన్నారు. గిగ్ వర్కర్ల భద్రతపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరిస్తూ, నేను లేబర్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత గిగ్ వర్కర్లకు రక్షణ కల్పించే చట్టాన్ని తీసుకొచ్చామనీ తెలిపారు. 2021 నుంచి 2025 మధ్య రాష్ట్రవ్యాప్తంగా కనీసం 673 మంది బాండెడ్ కార్మికులను రక్షించి నట్లు వెల్లడించారు. చైల్డ్ లేబర్ సమస్యపై స్పందిస్తూ, చిన్నారులు మానసిక వేదనకు గురవుతారనీ తెలిపారు. పోలీసులు ఈ అంశాన్ని కేవలం లా అండ్ ఆర్డర్ సమస్యగా కాకుండా సానుభూతితో చూడాలనీ చెప్పారు మన ఇంటి పిల్లల్ని ఎలా చూస్తామో వారిని కూడా అలాగే చూడాలి" అని సూచించారు. 2025 జూలైలో నల్గొండ జిల్లాలో జరిగిన ఘటనను ప్రస్తావిస్తూ, కృష్ణా నది బ్యాక్‌వాటర్ ప్రాంతంలోని మత్స్యకార శిబిరంలో 29 మంది బాండెడ్ కార్మికులను, అందులో నలుగురు చిన్నారులను పోలీసులు రక్షించినట్లు చెప్పారు. ఈ కేసులో ఎనిమిది మందిని అరెస్టు చేసి, పలు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు తెలిపారు. పోలీస్, లేబర్, రెవెన్యూ, చైల్డ్ వెల్ఫేర్ శాఖల సమన్వయం వల్లే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. బాండెడ్ లేబర్ బాధితులకు ఇందిరమ్మ ఇండ్లు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

వాట్సాప్ ద్వారా టెన్త్ విద్యార్థుల ఫలితాలు!

హాల్‌టికెట్లను ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకున్న వారికి నేరుగా రిజల్ట్స్

కొత్తగా ప్రవేశపెట్టిన ఎస్ఎస్‌సి బోర్డు

హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: రాష్ట్రంలో మార్చిలో జరిగిన ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరైన విద్యార్థులకు తమ ఫలితాలను తెలుసుకోవడానికి ఇంటర్‌నెట్ సెంటర్ల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా.. విద్యార్థులు తమ రిజిస్టర్ మొబైల్ నంబర్లతో వాట్సాప్‌లో చూసుకునేలా ఎస్ఎస్‌సి బోర్డు ఏర్పాట్లు చేసింది.

విద్యార్థులు వారి రిజిస్టర్ మొబైల్ నంబర్లకే వాట్సాప్ ద్వారా ఫలితాలను పంపించేలా ఎస్ఎస్‌సి బోర్డు చర్యలు తీసుకుంది. ఈ సంవత్సరం నుండి ఇంటర్నెట్ మార్క్స్ మెమో కాపీని నేరుగా విద్యార్థి రిజిస్టర్ చేసుకున్న మొబైల్ నంబర్‌కి వాట్సాప్ ద్వారా పంపనుంది. మీ-సేవ ద్వారా 8096958096 నంబర్‌తో తమ ఎస్ఎస్‌సి పబ్లిక్ ఎగ్జామినేషన్స్ హాల్ టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న విద్యార్థులకు ఈ సౌకర్యం నేరుగా అందుబాటులో ఉండేలా ఎస్ఎస్‌సి బోర్డు ఏర్పాట్లు చేసింది. గతంలో తమ హాల్ టికెట్లను మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకోని విద్యార్థులు 8096958096 నంబర్‌ను సేవ్ చేసుకొని.. చాట్‌బాట్‌ను ప్రారం భించి, వాట్సాప్ ద్వారా ఆ నంబర్‌కు హాయ్ అని సందేశం పంపి, ఆ తర్వాత ఎస్ఎస్‌సి పబ్లిక్ ఎగ్జామ్స్ ఫలితాలను ఎంచుకుని, ఓపెన్ సర్వీస్‌పై ట్యాప్ చేయాల్సి ఉంటుంది. అందులో విద్యార్థి హాల్ టికెట్ నంబర్, పుట్టిన తేదీని నమోదు చేసిన వెంటనే ఫలితం తక్షణమే విద్యార్థి మొబైల్ వాట్సాప్‌కి వస్తుంది. ఇప్పటికే ఇటువంటి విధా నాన్ని మొన్న రిలీజైన ఇంటర్ ఫలితాల్లోనూ అమ లు చేశారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు తమ ఫలితాల కోసం ఇంటర్‌నెట్ సెంటర్ల చుట్టూ, మం డల, జిల్లా కేంద్రాలకు వెళ్లకుండా తమ మొబైల్ ఫోన్‌లోనే ఫలితాలను చూసుకునేలా ఎస్ఎస్‌సి బోర్డు చర్యలు తీసుకుంది. రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షలను మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు 2676 కేంద్రాల్లో నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షలకు 5,28,239 మంది హాజరయ్యారు. పరీక్షల ఫలితాలను మే 10. 11 తేదీల్లో విడుదల చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

డీలిమిటేషన్ బిల్లు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం

నియంతృత్వాన్ని ప్రజాస్వామ్యం ఓడించింది

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: డీలిమిటేషన్ బిల్లు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని, నియంత్రత్వాన్ని ప్రజాస్వామ్యం ఓడించిందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. హిమాయత్ నగర్‌లోని రాజ్ బహదూర్ హాల్లో సీపీఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సమితి కార్యవర్గ సమావేశం జరగగా.. సమావేశానికి కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. శుక్రవారం పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం మోడీ, అమిత్ షా ద్వయం నియంతృత్వంగా డీలిమిటేషన్ బిల్లు ప్రవేశపెట్టడం, దాన్ని ప్రతిపక్షాలు అన్ని ఏకమై బిల్లుని ఓడించి ప్రజా స్వామ్యాన్ని కాపాడాయన్నారు. డీలిమిటేషన్ బిల్లు దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్రమైన ముప్పుగా నిలుస్తోందన్నారు. ప్రజల ప్రతినిధిత్వాన్ని సమానంగా కల్పించాల్సిన ప్రక్రియను రాజకీయ లాభాల కోసం వక్రీకరించే ప్రయత్నంగా ఈ బిల్లు కనిపిస్తోందని విమ ర్శించారు. డీలిమిటేషన్ ప్రక్రియ అనేది జనాభా ఆధారంగా నియో జకవర్గాలను పునర్వ్యవస్థీక రించడం కోసం ఉండాలి, కానీ ఈ బిల్లు ద్వారా కొన్ని రాష్ట్రాలకు అన్యాయం జరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. ప్రధానంగా దక్షిణ భారత రాష్ట్రాలపై వివక్ష చూపుతూ, ఉత్తర భారత రాష్ట్రాలకు రాజకీయంగా అధిక ప్రాధాన్యత ఇవ్వాలనే కుట్ర అని కూనంనేని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు సమాన విలువ కలిగి ఉండాలి కానీ ఈ బిల్లు అమలు అయితే ప్రాంతాల మధ్య అసమానతలు మరింత పెరిగి, సమతుల్యత కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని, సీపీఐ తరఫున తాము ఈ బిల్లును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా, పారదర్శకత లేకుండా ఇలాంటి కీలక నిర్ణయాలు తీసుకోవడం అప్రజాస్వామికమన్నారు. మహిళా బిల్లు 2023 లోనే పార్లమెంట్ ఆమోదం పొందిందని మళ్ళీ నేడు పునర్విభజన పేరుతో మహిళా బిల్లును ఉపసంహరించుకోవడం వెనుకాల బీజేపీ అసలు కుట్ర మహిళా రిజర్వేషన్‌ను అడ్డుకోవడమేనన్నారు. రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల సమ్మెకు తమ పార్టీగా పూర్తి మద్దతు ఉందని, స్థానిక నాయకత్వం సమ్మెలో పాల్గొని విజయవంతం చెయ్యాలన్నారు. రాబోవు రోజుల్లో పార్టీ బలోపేతం కొరకు స్థానిక సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కారం కోసం ప్రయత్నిస్తే పార్టీ బలోపేతం అవుతుందన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో నిలబడే స్థానాలపై దృష్టి సారించి గెలిచేవిదంగా ప్రయత్నం చెయ్యాలని, దానికి రాష్ట్ర పార్టీ తరపున మద్దతు ఉంటుందని తెలిపారు.

మహిళలను వంటింటి కుందేళ్లుగా చూసే బిజెపికి మాట్లాడే అర్హతలేదు

రేవంత్‌రెడ్డి విజన్ ఉన్న నేత: ప్రభుత్వ విప్ వేముల వీరేశం

హైదరాబాద్, ఏప్రిల్18,ప్రభాతవార్త: మహిళలను వంటింటి కుందేళ్లుగా చూసే బిజెపికి వారి గురించి మాట్లాడే అర్హతలేదని ప్రభుత్వ విప్ వేముల వీరేశం విమర్శించారు. శనివారం సిఎల్‌పి కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందదని తెలిసి కూడా పార్లమెంట్‌లో పెట్టడం కుట్ర అని ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాల ప్రజల తరపున సిఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. రేవంత్ విజన్ ఉన్న నాయకుడనీ, బిజెపి కుట్రలను పసిగట్టి ఛేదించడంతోపాటు దక్షిణాది రాష్ట్రాలను అప్రమత్తం చేసిన ధీశాలి అని కొనియాడారు. ఇండియా కూటమి ఏకమై దేశాన్ని కాపాడిందని ఈ బిల్లు వీగిపోవడంతో మోదీకి కౌంట్‌డౌన్ స్టార్ట్ అయిందని ప్రభుత్వ వీరేశం అభిప్రాయపడ్డారు. దక్షిణాది రాష్ట్రాల ప్రజలను, పార్టీలను రేవంత్ మేల్కొలిపారని చెప్పారు డీలిమిటేషన్, మహిళా బిల్లు వేరువేరని రేవంత్ చెప్పినప్పటికి కేంద్ర ప్రభుత్వం రెండు బిల్లులు కలిపి తేవద్దని తెస్తే అవి వీగిపోతాయని రేవంత్ ముందే ప్రకటించారని గుర్తుచేశారు. మోదీ కుట్రలతో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని రేవంత్ హెచ్చరించడంతో తమిళనాడు ముఖ్యమంత్రితో పాటు మిగితా ముఖ్యమంత్రులు జరుగబోయే నష్టంపై అవగాహన పెంచుకొని ఆ బిల్లు పాస్‌కాకుండా చూశారని తెలిపారు.

దక్షిణాది రాష్ట్రాలను బానిసత్వంలోకి నెట్టాలన్న మోదీ కుట్రలు భగ్నం చేయడంలో రాహుల్‌గాంధీ సఫలీకృతుడైనారనీ ప్రతిపక్షాలను ఒక జట్టు నాయకుడిగా నడిపిం చారని తెలిపారు.

బిజెపి కుట్రలను నివారిం చడంలో ఇండియా కూటమి విజయం సాధిం చిందని వీరేశం తెలిపారు. బిజెపి కుట్రలను ఛేదిం చడంలో రాహుల్ సక్సెస్ అయ్యారన్నారు. 2023 మహిళా బిల్లును అమలు పరచడానికి ఏం నొప్పి అంటూ మండిపడ్డారు.

తమిళనాడు, బెంగాల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మోదీ కుట్రలు చేశారని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ కమిటీలో మహిళలను ఎందుకు తీసుకోలేరని ప్రశ్నించారు. మహిళల పట్ల చిత్తశుద్ధి లేని పార్టీ బిజెపి అన్నారు. రాజకీయ ప్రయోజనం కోసమే బిల్లు పెట్టినట్టు ప్రధాని మోదీ ఒప్పుకున్నారని అన్నారు.

మున్నూరుకాపుల అణచివేతకు కుట్ర

కులగణనపై ఎంపిలు, నేతల ఆగ్రహం

జనాభా సంఖ్యను తగ్గించి చూపడంపై తీవ్రఖండన



సమావేశంలో పాల్గొన్న కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్, రాజ్యసభసభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, వద్దిరాజు రవిచంద్ర తదితరులు

హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త : మున్నూరు కాపులను రాజకీయంగా, సామాజికంగా అణచివేసేందుకు పాలకవర్గాలు కుట్రలు పన్నుతున్నాయని, ప్రభుత్వాలు విడుదల చేస్తున్న తప్పుడు గణాంకాలను తిప్పికొట్టకపోతే సమాజ ఉనికికే ప్రమాదమని వివిధ పార్టీల మున్నూరు కాపు నేతలు హెచ్చరించారు. తమ హక్కుల సాధన కోసం పార్టీలు, సిద్ధాంతాలకు అతీతంగా తెలంగాణలోని మున్నూరు కాపులంతా ఏకం కావాల్సిన అత్యవసర పరిస్థితి ఏర్పడిందని వారు స్పష్టం చేశారు. మున్నూరు కాపు ఫౌండేషన్ ట్రస్ట్ బాధ్యులు రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా శనివారం పలువురు కీలక నేతలతో సమావేశమయ్యారు. బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు, ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, కాంగ్రెస్ మాజీ ఎంపీ వి. హనుమంతరావు, టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ తదితరులను కలిసి కులపరమైన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన కుల గణనలో మున్నూరు కాపుల సంఖ్యను కేవలం 3 శాతంగా చూపడంపై నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది యాదృచ్ఛికంగా జరిగింది కాదని, మున్నూరు కాపులను సామాజికంగా దెబ్బతీసేందుకు ఉద్దేశ పూర్వకంగా చేసిన కుట్ర అని మండిపడ్డారు. వాస్తవాలను పక్కన పెట్టి, శాస్త్రీయత లేకుండా రూపొందించిన ఈ నివేదికను తీవ్రంగా ఖం డించారు. హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యా చరణను రూపొందించాలని, త్వరలోనే హైదరాబాద్‌లో సమావేశమై తదుపరి నిర్ణయా లు ప్రకటిస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వం కోకాపేటలో కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో మున్నూరు కాపు ఆత్మగౌరవ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఈ సమా వేశంలో నిర్ణయించారు. నిధుల సమీకరణ, సమన్వయ లోపాలను అధిగమించి, దాతలు మరియు శ్రేయోభిలాషుల సహకారంతో త్వరగా భవనాన్ని పూర్తి చేయాలని నేతలు హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో మున్నూరు కాపు ఫౌండేషన్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి రైతు కనకయ్య, సభ్యులు మంగళారపు లక్ష్మణ్, పన్నాల విష్ణువర్ధన్, రమేష్ హజారి, సంఘం అధ్యక్షుడు పుటం పురుషోత్తం, రాష్ట్ర నాయకులు ఈసంపల్లి వెంకన్న, కాశటి కుమార్, ఆవుల రామారావు, మ్యూజిషియన్ సామల వేణు, వెంగళ రమేష్, మహిళా నేతలు కొణతం దీపిక, ఆకుల శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు

బిఆర్ఎస్ పాలన మరిచిపోలేని గాయం

ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: బిఆర్ఎస్ పాలన తెలంగాణకు ఎప్పటికీ మర్చిపోలేని గాయమని ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిఆరోపించారు. శనివారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ క్రాస్ ఓటింగ్ చేసి తెలంగాణలో బిఆర్ఎస్ఎనిమిది మంది బిజెపి ఎంపిలను గెలిపించింది. తెలంగాణపై బిజెపి ఎంపి తేజస్వీ చేసిన వ్యాఖ్యలపై స్పీకర్ను కలిసి ఫిర్యాదు చేశాం. పార్లమెంట్ దగ్గర ఆందోళన చేశాం." అని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. హరీష్ రావు చేసిన కామెంట్లకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. హరీష్ రావు రోజు ఏదో ఒకటి మాట్లాడి కాంగ్రెస్ పార్టీని, సిఎం రేవంత్ రెడ్డిని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని, సిఎం రేవంత్ రెడ్డి దక్షిణ భారత దేశ ప్రజలను ఏకం చేయడాన్ని హరీష్ రావు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. మీ నాయకుడు ఫామ్ హౌస్ లో ఉన్నారని, మీకు లోక్ సభలో ఒక్క ఎంపీ లేరని ఎంపి చామల ఎద్దేవా చేశారు. కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌కు పిలిస్తే రేవంత్ రెడ్డి వెళ్లారని, దాన్ని హరీశ్‌రావు తప్పుపడుతున్నారని ఆవేదన చెందారు. బయ్యారంలో గ్రీస్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి ఇద్దరు కేంద్ర మంత్రులకు వినతిపత్రం ఇచ్చారని, గతంలో హరీష్ రావు వేరే పార్టీల నాయకుల ఇళ్లకు వెళ్లలేదా? అని ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఎప్పటికీ తామే అధికారంలో ఉంటామని వారు కలలు కన్నారని, ఆయన మామ తర్వాత తాను సిఎం అవుతా లేకపోతే తమ కుటుంబ సభ్యులు అవుతారని హరీష్ రావు భావించారని ఆయన ఆరోపించ

సొంతగడ్డపై సిఎస్కేను ఓడించిన

ఆరెంజ్ ఆర్మీ

10 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ గెలుపు

హైదరాబాద్, ఏప్రిల్ 23: సొంతగడ్డపై సన్‌రైజర్స్ హైదరాబాద్ మళ్లీ గర్జించింది. గత మ్యాచ్‌లో రాజస్థాన్‌పై చెలరేగిన బౌలర్లు ఈసారి పంజా విసరడంతో చెన్నై సూపర్ కింగ్స్ ను అలవోకగా ఓడించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆరెంజ్ ఆర్మీ తొమ్మిది వికెట్ల నష్టానికి 194 పరుగులుచేయగా ఛేదనలో చెన్నై సూపర్‌కింగ్స్ 8 వికెట్ల నష్టంతో 184 పరుగులు మాత్రమే చేసింది. దీనితో సన్‌రైజర్స్ 10 పరుగుల తేడాతో విజయం సాధించింది. బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ(59), క్లాసెన్(59) అర్ధ శతకాలతో చెలరేగిపోయారు. ఇషాన్ మలింగ(3-29), నితీశ్ రెడ్డి(2-31)లు బౌలింగ్‌లో రాణించారు. భారీ ఛేదనలో టాపార్డర్ విఫలమైనా ఆయుశ్ మాత్రే(30), శివం దూబే(21) పోరాడినా సీఎస్కేను గెలపించలేకపోయారు. మూడో విజయంతో ప్లే ఆఫ్స్ ఆశలు నిలబెట్టుకుంది ఆరెంజ్ ఆర్మీ. భారీ ఛేదననుధీటుగా మొదలెట్టిన చెన్నై సూపర్ కింగ్స్‌ను నితీశ్ రెడ్డి(2-31) ఆదిలోనే దెబ్బ కొట్టాడు. ఫామ్ అందుకున్న శాంసన్(7)ను ఔట్ చేసి అతడు బ్రేకివ్వగా ఇంప్యాక్ట్ సబ్ ఆయుశ్ మాత్రే(30) వస్తూనే గత మ్యాచ్ హీరో ప్రఫుల్ హింగేసు ఉతికేస్తూ ఐదు ఫోర్లు రాబట్టాడు. ధాటిగా ఆడుతున్న మాత్రేను క్లాసెన్ డైవింగ్ క్యాచ్‌తో పెవిలియన్ పంపాడు. వెనువెంటనే రుతురాజ్ గైక్వాడ్(19)ను ఇషాన్ మలింగ(329 వెనక్కి పంపాడు. సర్ఫరాజ్ ఖాన్(25) సైతం ఔటవ్వగా డేంజరస్ డెవాల్డ్ బ్రెవిస్(0)ను ఔట్ చేసి శివాంగ్ ఐదో వికెట్ అందించాడు. మాథ్యూ షార్ట్(34) జతగా శివం దూబే(21) జట్టును గెలిపించే ప్రయత్నంచేసాడు.

రూ.3 వేల కోట్ల రుణానికి ఇండెంట్

21న రిజర్వ్ బ్యాంక్‌కు సర్కార్ ప్రతిపాదన

హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: రుణ సేకరణలో రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. ప్రస్తుత 2026-27 ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన ఈ నెలలో మరో రూ.3 వేల కోట్ల రుణ సమీకరణకు రిజర్వ్ బ్యాంక్‌కు ఇండెంట్ పెట్టింది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీ డిపాజిట్లను తనఖా పెట్టనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి రాష్ట్ర ఆర్థిక శాఖ రిజర్వ్ బ్యాంక్‌కు ప్రతిపానలు పంపించింది. ఇప్పటికే ఈ నెలలో 7వ తేదీన రూ.3,900 కోట్లు రుణాన్ని తీసుకోగా, ఇప్పుడు ఇదే నెలలో ఇది రెండో సారి. ఇందులో భాగంగా ఈ నెల 21వ తేదీన రిజర్వ్ బ్యాంక్ బహిరంగ మార్కెట్లో నిర్వహించే ఈ వేలం ద్వారా ఈ మొత్తాన్ని సేకరించనుంది. ఇందుకు గాను 7, 11, 21 ఏండ్ల కాలాలకు రూ.1000 కోట్ల చొప్పున ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను తనఖా పెట్టనుంది. కాగా ఈ ఆర్థిక సంవత్సంలో ఏప్రిల్ నుండి జూన్ నెల వరకూ కలిగిన తొలి క్వార్టర్‌లో రూ.18,900 కోట్లు రుణ సమీకరణ చేస్తామని రిజర్వ్ బ్యాంక్‌కు రాష్ట్ర ఆర్థికశాఖ ఇండెంట్ సమర్పించింది. ప్రస్తుత 2026-27 ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.80,000 కోట్ల రుణ సమీకరణ చేయనున్నట్లు వార్షిక అంచనా బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది.

సిఎం రేవంత్‌కు రాజ్యాంగం తెలియదు

బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజ్యాంగం తెలియదని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ అమలు చేసిన చట్టాలను రాష్ట్రాలు తప్పకుండా అమలు చేయాలన్నారు. రాజ్యాంగం ప్రకారం పార్లమెంట్ చట్టాలను రాష్ట్రాలు అమలు చేయాల్సిందే అమలు చేయకపోతే రాష్ట్రపతిపాలన వచ్చే అవకాశం ఉంటుందన్నారు. 2/3 మెజారిటీతో సవరణ బిల్లు అమలు చేసిన బిల్లును రాష్ట్రాలు అమలు చేయాల్సిందే జనాభా ప్రాతిపదికన డిలీమిటేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలు నష్ట పోతాయి అన్ని తెలిసి సిఎం రేవంత్ యాక్టింగ్ చేస్తున్నారు మహిళలకు వ్యతిరేకంగా ఓటేసిన కాంగ్రెస్‌ను ప్రజా క్షేత్రంలో ఎండగడుతామన్నారు. 7వ సారి కాంగ్రెస్ మహిళా బిల్లును అడ్డుకుంది దక్షిణాది రాష్ట్రాలు సీట్లు పెంచుకునే మంచి అవకాశాన్ని కోల్పోయాయని, 50 శాతం సీట్ల పెంపుతో దక్షిణాది రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు వచ్చేవని అన్నారు. 2011 గానీ 2026 జనాభా లెక్కల ఆధారంగా డిలీమిటేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రలకు తక్కువ సీట్లు వస్తాయన్నారు. రాష్ట్రానికి సిఎం నష్టం చేశారన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాల్లో 5 శాతం కేటాయించాలి

దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక డిమాండ్

హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త : ఎస్సీ కార్పొరేషన్ మంజూరు చేసే రుణాల్లో వికలాంగులకు 5 శాతం కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక డిమాండ్ చేసింది. ఎస్సీ కార్పొరేషన్ అధికారుల నిరక్ష్యంతో స్వయం ఉపాది యూనిట్ల కేటాయింపులో వికలాంగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించి వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టి.వరమ్మ, రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. అడివయ్య, రాష్ట్ర కోశాధికారి ఆర్.వెంకటేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిరుద్యోగ యువతకు 37 రకాల యూనిట్స్ స్వయం ఉపాధి కోసం రుణాలు మంజూరు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం 5 శాతం రిజర్వేషన్లను వికలాంగులకు అమలు చేయాల్సి ఉందన్నారు.

భారత్-యుఎస్ ట్రేడ్‌డీల్‌కు వ్యతిరేకంగా జాతీయ యూత్ కాంగ్రెస్‌దీక్ష

హైదరాబాద్ (కార్వాన్), ఏప్రిల్ 18, ప్రభాతవార్త: జాతీయ యూత్ కాంగ్రెస్ భారత్‌యూఎస్ ట్రేడ్ డీల్ కి వ్యతిరేకంగా రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్ రెడ్డి లంగర్ హౌస్ బాపూఘాట్ లో చేపట్టిన కిసాన్ న్యాయ సత్యాగ్రహ 10వ రోజు దీక్షలో ముఖ్య అతిథులుగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయభాను చిబ్,అతిథులుగా తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి,తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి,రాష్ట్ర ఇంచార్జ్ భవ్యాజి,జిల్లా ఇన్చార్జ్ సంతోష్ గౌడ్,జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయభాను పాల్గొని ప్రసంగిస్తూ రైతులకు జరుగుతున్న అన్యాయం పట్ల వివరిస్తూ జాతీయ యువజన కాంగ్రెస్ తరపున రైతులకు అండగా ఉంటామంటూ హామీ ఇచ్చారు.అనంతరం జిల్లా అధ్యక్షునికి,రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ కి నిమ్మరసం అందించి దీక్షను విరమణ చేయించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు రవికాంత్ గౌడ్,వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు సతీష్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా కార్యవర్గ కమిటీ ఉపాధ్యక్షుడు సైనికేష్,సంజయ్,రమేష్ నాయక్, ప్రధాన కార్యదర్శిలు రామకృష్ణ, ఇర్ఫాన్, కస్తూరి పవన్, కార్యదర్శి దయాగౌడ్, నియోజవర్గ ఉపాధ్యక్షులు చంద్ర యాదవ్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంతోష్ ముదిరాజ్,శ్రీనివాస్,కిరణ్,ఆదర్శ,బబ్లు ముదిరాజు, శశికాంత్ తదితర నియోజవర్గాల కార్యవర్గం కమిటీ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు అవరోధంగా వాగులు, విద్యుత్‌హైటెన్షన్ తీగలు!

1,500 ఎకరాలు కావాలని ఎయిర్‌ఫోర్స్ అధికారుల ప్రతిపాదన

నిషాన్ ఘాట్ రైతుల సమ్మతితో భూసేకరణ సాధ్యం

హైదరాబాద్, ఏప్రిల్ 18,ప్రభాతవార్త: ఆదిలాబాద్ విమానశ్రయం నిర్మాణానికి జరిపిన ఆటంక పరిమితి సర్వేలో వాగులు, హైటెన్షన్ విద్యుత్ తీగలు విమా నాల టేకాఫ్ లాండింగ్ వంటి విమాన కార్యకలాపాలకు అడ్డుపడే అవకాశాలు ఉన్నట్లు ఎయిర్‌ఫోర్సు అధికారులు భావిస్తున్నట్లు తెలిసింది. ఎయిర్‌ఫోర్స్ కెప్టెన్లు జేపీ సభర్వాల్, హెచ్‌కె హెగ్డే, వింగ్ కమాండర్ రాజీవ్ నేతృత్వంలో పదిమంది రక్షణ, వాయు, విమాన సాధికార సంస్థ అధికారుల బృందం శుక్ర వారం ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత విమానశ్రయంలో ఒఎల్ఎస్ సర్వేలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన చేశారు. ఆదిలాబాద్‌లో డిఫెన్స్, పౌర విమానయాన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబోయే విమానాశ్రయం ఏర్పాటుకు 1500 ఎకరాలు అవసరమవుతాయని ఒఎల్ఎస్ సర్వే చేసిన అధికారులు నిర్ధారించారు. విమా నాశ్రయానికి 820 ఎకరాలు సరిపోతాయని ఇప్పటివరకు కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం భావించాయి. ఆదిలా బాద్‌లో ఇప్పటికే రక్షణ శాఖ పరిధిలో 369.45 ఎక రాలు విమానశ్రయంకు భూమి ఉంది. దానికి అదనంగా మరో 430.30 ఎకరాలు సేకరించడానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు కూడా చేపట్టడంతో ఆదిలాబాద్‌లో విమానశ్రయం కావాలనే దీర్ఘకాలిక డిమాండ్ కార్యరూపం దాల్చే క్షణాలు దాదాపు సమీపించాయనీ అంతా భావించారు. రక్షణ శాఖ, పౌరవిమాన శాఖ, రాష్ట్రప్రభుత్వం ఉమ్మడిగా ప్రతిపాదిత విమానశ్రయంలో ఆటంక పరిమితిసర్వేను చేపట్టి ల్యాండింగ్,టేకాఫ్ వంటి విమాన కార్యకలాపాల భద్రత, సామర్థ్యనిర్ధారణను అధ్యయనం చేస్తారు. విమా నశ్రయం సమీపంలో భవనాలు, పర్యావరణ వంటి సున్నిత అంశాలు విమానం ఢికొనేందుకు వీలుగా ఉన్నాయా అనే అంశంపై కూడా నిపుణులు అధ్యయనం చేశారు. అనుకుంట, బంగారుగూడ సమీపంలో రెండు వాగులు, ఆ ప్రాంతం మీదుగానే వెళ్లే హైటెన్షన్ విద్యుత్ తీగలు విమాన కార్యకలాపాలపై చూపే ప్రతికూల ప్రభావాన్ని అధికారుల బృందం విశ్లేషించి నివేదిక తయారించే అవకాశం ఉంది. వాటిని తొలగించటమా, అలాగే ఉంచటమా అనే విషయం అధికారుల బృందం ఒక స్పష్టతకు వచ్చాక ప్రభుత్వానికి సమర్పించే నివేదికలో వాటిని పొందుపరిచే అవాశం ఉంది. ఇప్పటి వరకు కేవలం 430.30 ఎకరాలు మాత్రమే సేకరణ చేయ డానికి గత ఏడాది జివోనెం3 జారీచేశారు. అబస్టకల్ లిమిటేషన్ సర్వే చేసిన అధికారులు 1500 ఎకరాలు కావాల్సి ఉంటుందని ప్రాథమికంగా పెగ్‌మార్క్ చేసిన అనంతరం చెప్పడంతో మరో ఏడెనిమిది వందల ఎకరాల భూమి సేకరణ చేయాల్సిన అవసరం ఏర్పడింది.అదనపు భూమి కోసం నిషన్‌ఘాట్, అంకోలి, తంతోలి, సిసిఐ పరిశ్రమకు చెందిన భూములను ఏయిర్‌ఫోర్స్ అధికారులు పరిశీలించారు. జూన్ 2న విమానశ్రయానికి భూమిపూజ చేయించేందుకు స్థానిక ఎమ్మెల్యే ఉత్సాహపడుతున్నా వ్యవ సాయభూములు వదులుకోవడానికి స్థానిక రైతులు సిద్ధపడుతారా అనే అనుమానం జిల్లా యంత్రాగంలో నెలకొంది. నిషాన్ ఘాట్ సమీపంలో రైతుల సమ్మతితో భూసేకరణ చేయటం, నిర్వాసితులకు ఉద్యోగావకాశాలకు భరోసా ఇస్తే కొలిక్కివచ్చే అవకాశం ఉంది. క్షేత్రస్థాయిలో చేపట్టిన ప్రాథమిక సర్వే ఒఎల్ఎస్‌కు గీటురాయిగా ఉంటుంది.

విచారణ ముగిసేంత వరకూ సినిమాల్లో అవకాశాలొద్దు

సింగర్ మంగ్లీపై ప్రొడ్యూసర్ కౌన్సిల్‌లో 'మా' ఫిర్యాదు

హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త : ప్రముఖ సింగర్ మంగ్లీ అలియాస్ సత్యవతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మైక్రో ఫైనాన్స్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. గిరిజన బిడ్డలను మైక్రో ఫైనాన్స్ పేరుతో మోసాలు చేసినట్లు మంగ్లీపై ఆరోపణలు వస్తున్నాయని, వాటిపై పోలీసులు విచారణ జరుపుతున్నారని, ఇది ముగిసే వరకు ఆమెకు సీనిమాల్లో అవకాశం ఇవ్వద్దని తెలంగాణ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) సభ్యులు ప్రొడ్యూసర్ కౌన్సిల్‌లో ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది. ఆమెకు ఇక మీదట మూవీస్‌కు కానీ, ఈవెంట్స్‌కి కానీ అనుమతి ఇవ్వద్దని శనివారం ఇచ్చిన ఫిర్యాదులో వారు కోరారు. మైక్రో ఫైనాన్స్ పేరుతో సింగర్ మంగ్లీ, ఆమె సోదరుడు మరికొంతమంది కలిసి పలువురి వద్ద కోట్లాడి రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆమెపై న్యాయవాది సుబ్బారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఈ వివాదం ఇలా కొనసాగుతుండగా ఆమెను తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి బహిష్కరించాలనే డిమాండ్ తెరపైకి రావడం సంచలనంగా మారింది. ఈ మేరకు తెలంగాణ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సంపత్ నాయక్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆమెపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ప్రొడ్యూసర్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేశారు. నిరుపేద బాధితులను మోసం చేసినట్లు ఆరోపణల నేపథ్యంలో వారికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు ఆమెను సినిమా ఇండస్ట్రీ నుంచి బహిష్కరించాలని ఆయన డిమాండ్ చేయడం గమనార్హం. ఈ క్రమంలోనే మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, ప్రొడ్యూసర్ కౌన్సిల్ దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

పెరిగిన రాష్ట్ర ఖజానా ఆదాయం

సొంత పన్నుల రాబడిలో భారీ వృద్ధి

రూ.5 వేల కోట్లు అదనంగా పెరుగుదల

హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వ ఖజానాకు సొంత పనుల ఆదాయం జోరందుకుంది. ఈ ఆదాయం క్రమ క్రమంగా పెరుగుతూ వస్తోంది. వరుసగా గత రెండేళ్ల ఆర్థిక సంవత్సరాలతో పోలిస్తే 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆదాయం పెరిగినట్లు ఆర్థిక శాఖ అధికారులు వెల్లడించిన వివరాలు స్పష్టం చేస్తున్నాయి. 2024-25తో పోలిస్తే 2025-26 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 5 వేల కోట్ల రూపాయల మేర అదనంగా పెరిగింది. పెరిగిన పన్ను రాబడి. ఈ వృద్ధిని ఆధారంగా చేసుకుని ప్రస్తుత 2026-27 బడ్జెట్లో 20 వేల కోట్ల రూపాయల మేర అదనపు అంచనాలను ఆర్థిక శాఖ రూపొందించింది. రాష్ట్ర సొంత పన్నులతో సహా ఎస్జీఎస్టీ, సేల్స్‌టాక్స్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, ఎక్సైజ్ , మోటార్వెహికిల్ టాక్స్ పన్నులకు సంబంధించిన నివేదికను వెల్లడించింది. ఈ నివేదికలో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం గత ఆర్థిక సంవత్సరం కంటే మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో పెరిగిందని వివరాలను వెల్లడిస్తున్నాయి.

ఈ రెండు ఆర్థిక సంవత్సరాల్లో మొదటి మూడు క్వార్టర్లో విభాగాల వారిగా ఆదాయాన్ని పరిశీలిస్తే ఈ విషయం స్పష్టం అవుతుంది. రాష్ట్ర స్వంత పన్నుల ఆదాయం 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి క్వార్టర్‌లో రూ.28,734 కోట్లు కాగా, రెండో క్వార్టర్‌లో రూ.28,698 కోట్లు, చివరి మూడో క్వార్టర్‌లో రూ.28,698 కోట్లు రాగా, సేల్స్ టాక్స్ ఈ మూడు క్వార్టర్లకు వరుసగా, రూ.8,203 కోట్లు, రూ.7,879 కోట్లు, రూ.7,953 కోట్లు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్లు రూ.3,449 కోట్లు, రూ.3,802 కోట్లు, రూ.3,320 కోట్లు, ఎస్జీఎస్టీ రూ.10,297 కోట్లు, రూ.10,516 కోట్లు, రూ.10,695 కోట్లు, ఎక్సైజ్ టాక్స్ రూ.4,786 కోట్లు, రూ.4,707 కోట్లు, రూ.4,585 కోట్లు, రవాణా పన్నులు రూ.1,773 కోట్లు, రూ.1,601 కోట్లు, రూ.1,929 కోట్లు మేర ఖజానాకు చేరాయి.

అదే 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర సొంత పన్నుల ఆదాయం మూడు క్వార్టర్లకు వరుసగా రూ.28,862 కోట్లు, రూ.29,717 కోట్లు, రూ.33,618 కోట్లు, సేల్స్ టాక్స్ ద్వారా రూ.8,467 కోట్లు, రూ.8,259 కోట్లు, రూ. 88,401 కోట్లు, స్టాంప్‌లు, రిజిస్ట్రేషన్లు నుండి రూ. 3,712 కోట్లు, రూ.3,705 కోట్లు, రూ. 3,887 కోట్లు, ఎస్‌జీఎస్టీ ద్వారా రూ.10,135 కోట్లు, రూ.10,924 కోట్లు, రూ.11,106 కోట్లు, ఎక్సైజ్ పన్నుల కింద రూ.4,595 కోట్లు, రూ.5,025 కోట్లు, రూ.7,836 కోట్లు, మోటార్ వెహికల్ పన్నుల కింద రూ.1,657 కోట్లు, రూ.1,545 కోట్లు, రూ.2,086 కోట్ల మేర రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు చేరాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని 2026-27 ఆర్థిక సంవత్సరంలోనూ రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కంటే అధికంగా ఉంటుందనే అంచనాతోనే 2025-26 వార్షిక బడ్జెట్ కంటే రూ.20 వేల కోట్ల అంచనాలను పెంచి ఆర్థిక శాఖ ప్రతిపాదించింది.

మహిళా రిజర్వేషన్ చట్టంలో సవరణలు వీగిపోవడం దురదృష్టకరం

కాంగ్రెస్, మిత్రపక్షాలది చారిత్రక తప్పిదం

మహిళా బిల్లును ఏడుసార్లు అడ్డుకున్న కాంగ్రెస్: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా ఎంతో ఎదురుచూస్తున్న నియోజక వర్గాల పునర్విభజన చట్టం, మహిళారిజర్వేషన్ చట్టంలో సవరణలు పార్లమెంటులో వీగిపోవడం దురదృష్టకరం అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ బిల్లులను అడ్డుకోవడం కాంగ్రెస్, వారి మిత్రపక్షాలు చేసిన చారిత్రక తప్పిదమని, ఈ పార్టీలు మహిళాద్రోహులుగా నిలిచిపోతాయన్నారు. అసలు బిల్లును ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ప్రజలకు చెప్పలేకపోయారని, బిల్లుపెట్టకముందు దక్షిణాదికి అన్యాయం అన్నారు. బిల్లు పెట్టిన తర్వాత ఎంపి, అసెంబ్లీ స్థానాలను పెంచుకునే విధంగా కుట్ర అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 50శాతం సీట్లు పెంచుకోవాలనే విషయాన్ని కేంద్రం స్పష్టంగా చెప్పిందని, ప్రధానమంత్రి స్వయంగా అన్ని భాషల్లోని పత్రికల్లో దేశ ప్రజలకు వివరించారు. లోక్‌సభలో అఖిలపక్ష సమావేశంలోనూ వివరించారన్నారు. అందరి సహకారం ఉంటుందనే ఆకాంక్షతో ఈ బిల్లును ప్రవేశపెడితే.. కాంగ్రెస్, మిత్రపక్షాలు మరోసారి కుట్రచేసి ఈ బిల్లును, డీలిమిటేషన్ బిల్లును అడ్డుకున్నారు. ఇలా కాంగ్రెస్ చరిత్రలో మహిళాబిల్లును అడ్డుకోవడం మొదటిసారి కాదు, రెండు నాల్కల ధోరణితో మహిళలను రాజకీయంగా చైతన్యం చేసే కార్యక్రమంలో మహిళలను లబ్ధి చేకూర్చే బిల్లును వెన్నుపోటు పొడుస్తూనే ఉన్నారన్నారు. మొత్తంగా 7 సార్లు ఈ బిల్లును కాంగ్రెస్, వారి మిత్రపక్షాలు అడ్డుకున్నాయి... 1996లో దేవేగౌడ ప్రధానిగా ఉన్నప్పుడు, ఆతర్వాత 98, 99, 2002లో వాజ్ పేయి ప్రధానిగా ఉన్నప్పుడు అడ్డుకున్నారు. బిల్లు పేపర్లను చించి స్పీకర్ మీద, ప్రధానమంత్రి మీద వేశారు. 2008-10లో మన్మోహన్ ప్రభుత్వం బిల్లు పెడితే.. సమాజ్ వాద్ పార్టీ, ఆర్జేడీ పార్టీలను ప్రోత్సహించి బిల్లును అడ్డుకునేలా చేశారని, నాడు.. కాంగ్రెస్ మిత్రపక్షాలు మేం గిల్లినట్లు చేస్తాం, మీరు ఏడ్చినట్లు చేయండన్నట్లుగా కాంగ్రెస్‌తో కలిసి కుట్రపూరితంగా వ్యవహరించాయన్నారు శుక్రవారం సైతం అదే తరహాలో అన్నీ కలిసి మహిళాబిల్లును అడ్డుకున్నాయని, దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ దాని మిత్రపక్షాల పార్టీలు కలిసి చెన్నైలో సమావేశం పెట్టారు. ఇప్పుడేమో ఇలాంటి అర్థంలేని విమర్శలు చేస్తున్నారన్నారు. మోడీ ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలకు మేలు జరిగేలా ప్రయత్నిస్తే, ఈ బంగారు అవకాశాన్ని అడ్డుకున్నారు... ఇది కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మకమైన తప్పిదం. దక్షిణాది రాష్ట్రాలకు దురదృష్టకరం... మోడీ మీద ద్వేషాన్ని, బిజెపిపై ద్వేషాన్ని.. దేశంలోని మహిళలమీద, దక్షిణాది మీద చూపించారన్నారు. వరుసగా మూడు ఎన్నికల్లో ఓడిపోయామన్న బాధలో, అనేక రాష్ట్రాల్లో 100 సార్లు ఎన్నికల్లో ఓడిపోయామన్న నిరాశ, నిస్పృహలతో ఇలా వ్యవహరిస్తున్నారన్నారు. వారంతా కలిసి దక్షిణాది ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు. రాజకీయ పరమైన ద్వేషంతో దక్షిణాదికి నష్టం చేశారు, రేవంత్ రెడ్డి, కెసిఆర్ తెలంగాణకు జరిగే లాభాన్ని, వారు కూడా అడ్డుకున్నారని, రాజకీయాల్లోకి రావాలనుకునే మహిళామణులకు, చట్టసభల్లోకి వచ్చి దేశానికి, సమాజానికి మేలుచేయాలనుకున్న మహిళలకు, అనేక రాజకీయ పార్టీల్లో అవకాశాలు రాని వారందరి ఆశలమీద నీళ్లు చల్లారంటూ మండిపడ్డారు. అనేకమంది బడుగు బలహీన వర్గాలనుంచి వచ్చిన వారికి, విద్యావంతులకు, మహిళలకు మోసం చేశారని, రాహుల్ గాంధీ అవలంబిస్తున్న విధానం, ఆయన చేస్తున్నటువంటి ప్రకటనలు, పూర్తిగా దేశ వ్యతిరేకంగా ఉన్నాయని, రోజు రోజుకూ నిరాశ, నిస్పృహలతో కుంగిపోతున్న టువంటి రాహుల్ గాంధీ నుంచి ఇంతకంటే గొప్పగా దేశ ప్రజలు ఏమీ ఆశించకూడదని మరోసారి నిరూపితమైందన్నారు.

దక్షిణాది గళాన్ని అణచివేస్తున్న తీరుపై నిరసన

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 18: నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్రం ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు పార్లమెంట్‌లో దక్షిణ భారతదేశ ప్రాధాన్యాన్ని తగ్గిస్తుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు ఇప్పటికే 2023లో ఆమోదించిందని, ఆ బిల్లుకు నియోజక వర్గాల పునర్విభజన ప్రక్రియతో ముడిపెట్టాల్సిన అవసరమే లేదని ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. నియోజకవర్గాల పునర్విభజనకు 2011 జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకున్నా, తాజా జనాభా గణనను ప్రాతిపదికగా తీసుకున్నా దక్షిణ భారతదేశం తీవ్రంగా నష్టపోతుందని కేటీఆర్ అన్నారు. ఈ విషయం కేంద్రంలోని పాలకులకు కూడా బాగా తెలుసని చెప్పారు. రాజ్యాంగ సవరణకు అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీని తాజా బిల్లు పొందలేదని స్పష్టంగా తెలిసినప్పటికీ, మోదీ ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టిందని విమర్శించారు.పార్లమెంటులో దక్షిణ భారతదేశ గళాన్ని అణచివేస్తున్న తీరుపై తాము తీవ్ర ఆందోళన, నిరసనను వ్యక్తం చేస్తున్నామని కేటీఆర్ చెప్పారు. మహిళా రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు ఇప్పటికే ఆమోదం పొందింది కాబట్టి, ఈ దేశ మహిళలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయాలనుకుంటే ప్రస్తుతం ఉన్న 543 స్థానాలతోనే అమలు చేయవచ్చని చెప్పారు.పార్లమెంటులో దక్షిణ భారతదేశానికి ప్రస్తుతం 24శాతం స్థానాలు ఉన్నాయని, ఆ 24 శాతం స్థానాలు యథాతథంగా కొనసాగేలా చూడాలని అన్నారు. ఒకవేళ దక్షిణ భారత ప్రాధాన్యాన్ని 24 శాతం కంటే తగ్గిస్తే ఈ దేశ నిర్మాణంలో విశేష కృషిచేసిన దక్షిణ భారత ప్రజల నుంచి తీవ్రమైన నిరసనలు, ఆగ్రహం వ్యక్తమవుతాయని కేటీఆర్ హెచ్చరించారు.

సదస్సులో ప్రమాణం చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ మనుచౌదరి

ప్రాణాన్ని రక్షిస్తే పారితోషికం, గౌరవం ఇస్తాం : మంత్రి పొన్నం

నాగోల్ ఆర్టీఎ కార్యాలయంలో ఆరైవ్ ఆలైవ్

హైదరాబాద్ (ఎల్.బి.నగర్), ఏప్రిల్ 18, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని, అందుకు ప్రబుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నాగోల్ ఆర్టీఏ కార్యాలయంలో ఆరైవ్ ఆలైవ్ కార్యక్రమాన్

వైభవ్, జైస్వాల్‌పైనే ఫోకస్

కోల్‌కతా: ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో భాగంగా నేడు జరిగే తొలి మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో రాజస్థాన్ రాయల్స్ తలపడనుంది. తొలి విజయం కోసం ఎదురుచూస్తున్న కేకేఆర్... సొంత గడ్డ ఈడెన్‌లోనైనా ఆ లోటు పూడ్చుకోవాలని చూస్తోంది. మరోవైపు రాజస్థాన్ రాయల్స్ కూడా ఓటమితో ఇక్కడకు వచ్చింది. వరుస విజయాలతో జోరు మీదున్న రాజస్థాన్.. ఉప్పల్‌లో బోల్తా కొట్టింది. అయితే అయిదు మ్యాచ్‌ల్లో నాలుగింట గెలుపొందిన రికార్డుతో ఉంది.

ఈ సీజన్‌లో ఒక్క విజయం కూడా సాధించని ఏకైక జట్టుగా కోల్‌కతా ఉంది. ఆడిన 5మ్యాచ్‌ల్లో అయిదింటిలో ఓడగా, మరోమ్యాచ్ వర్షం వల్ల రద్దయింది. గత మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ చేతిలో ఐదు వికెట్ల తేడాతో ఓటమి పాలైన తర్వాత ఈ మ్యాచ్ బరిలోకి దిగుతున్నారు. ఖరీదైన ప్లేయర్ కామరూన్ గ్రీన్ పరుగుల వేటలో పడడం ఒక్కటే కేకేఆర్‌కు ఊరటనిచ్చే అంశం. కెప్టెన్ రహానే, రఘువంశీ సహా ప్రతి ఒక్కరూ నిరాశపరుస్తుండడం కేకేఆర్‌కు ఆందోళన పరుస్తోంది. బౌలింగ్‌లో వరుణ్ లాంటి మేటి స్పిన్నర్ ఉన్నా ప్రభావం చూపలేకపోతున్నాడు. ఇటు బ్యాటింగ్, అటు బౌలింగ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ మెరుగుపడితేనే గెలుపు అవకాశాలు ఉంటాయి.

మరోవైపు రాజస్థాన్ రాయల్స్.. గత ఓటమి నుంచి బౌన్స్ బ్యాక్ కావాలని ఉవ్విళ్లూరుతోంది. హార్డ్ హిటర్ వైభవ్ సూర్యవంశీ 40 గంటలతో ఐదు ఇన్నింగ్స్‌లో 200 రన్స్ చేశాడు. రెండు హాఫ్ సెంచరీలతో పాటు 263కు పైగా స్ట్రయిక్ రేట్‌తో కొనసాగుతున్నాడు. గత మ్యాచ్‌లో గోల్డెన్ డక్ అయిన వైభవ్.. కేకేఆర్‌పై పరుగులు సాధించాలని ఆశిస్తున్నాడు. బ్యాటింగ్‌కు స్వర్గధామమైన ఈడెన్‌లో సిక్స్‌లమోత కోసం ఎదురుచూస్తున్నాడు. మరో ఓపెనర్ యశస్వీ జైస్వాల్, రియాన్ పరాగ్, ధ్రువ్ జురేల్ బ్యాట్ ఝుళిపిస్తే తిరుగుండదు. గత మ్యాచ్‌లో జడేజా, ఫెరీరా, తుషార్ రాణించడంతో బ్యాటింగ్ పటిష్టంగా మారింది. జోఫ్రా ఆర్చర్, బర్గర్, జడేజా, రవి బిష్ణోయ్ రూపంలో రాయల్స్‌కు వైవిధ్యభరిత బౌలింగ్ అటాక్ ఉంది.

హెడ్ టు హెడ్ : ఇరుజట్లు 32 మ్యచ్‌ల్లో తలపడగా ఓవరాల్‌గా కేకేఆర్ పైచేయిగా ఉంది. కోల్‌కతా 16 మ్యాచ్‌ల్లో, రాజస్థాన్ 14 మ్యాచ్‌ల్లో గెలుపొందాయి. రెండు మ్యాచ్‌ల్లో ఫలితం తేలలేదు. చివరి సారి ఇరు జట్లు తలపడినప్పుడు కేకేఆర్ గెలుపొందింది. **పిచ్ రిపోర్ట్:** ఈడెన్ పిచ్‌పై చక్కని బౌన్స్ ఉంటుంది. ఈ సీజన్‌లో ఇక్కడ జరిగిన రెండు మ్యాచ్‌ల్లో సగటున మొదటి ఇన్నింగ్స్ స్కోరు 204గా నమోదైంది. చిన్న బౌండరీలు, ఫాస్ట్ అవుట్ ఫీల్డ్ వల్ల పరుగుల వరద పారనుంది.

కోల్‌కతా నైట్ రైడర్స్: అజింక్యా రహానే (కెప్టెన్), టిమ్ సీఫెర్ట్ (వికెట్ కీపర్), కామెరూన్ గ్రీన్, రఘువంశీ, రోవ్‌మన్ పావెల్, రింకూ సింగ్, రమణదీప్ సింగ్, అనుకూల్ రాయ్, సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి, కార్తీక్ త్యాగి; **ఇంపాక్ట్ ప్లేయర్:** వైభవ్ అరోరా

రాజస్థాన్ రాయల్స్: యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రియాన్ పరాగ్ (కెప్టెన్), ప్రిటోరియస్, డోనోవన్ ఫెరీరా, రవీంద్ర జడేజా, జోఫ్రా ఆర్చర్, నాంద్రే బర్గర్, సందీప్ శర్మ, రవి బిష్ణోయ్; **ఇంపాక్ట్ ప్లేయర్:** తుషార్ దేశ్‌పాండే.

వందో మ్యాచ్‌లో ఆర్సీబీకి షాక్

ఢిల్లీని గెలిపించిన స్టబ్స్, మిల్లర్

బెంగళూర్: చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జైత్రయాత్ర ముగిసింది. వందో మ్యాచ్‌లో విజయంతో మురవాలనుకున్న ఆర్సీబీకి ఢిల్లీ క్యాపిటల్స్ చెక్ పెట్టింది. 176రన్స్ ఛేదనలో భువనేశ్వర్(3/26) ధాటికి కష్టాల్లో పడిన ఢిల్లీని ట్రిస్టన్ స్టబ్స్(60 నాటౌట్), కేఎల్ రాహుల్(57)అర్ధశతకాలతో ఆదుకున్నారు. ఆఖరి ఓవర్లో 14 రన్స్ అవసరమవ్వగా.. డేవిడ్ మిల్లర్ (22 నాటౌట్) రెండు సిక్సర్లు, ఫోర్‌తో గెలిపించాడు. ఆరు వికెట్ల తేడాతో గట్టెక్కిన ఢిల్లీ క్యాపిటల్స్ మూడో విజయం నమోదు చేసింది.

మొదట బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 20 ఓవర్లలో 8 వికెట్లకు 175 రన్స్ చేసింది. ఫిల్ సాల్ట్(38 బంతుల్లో 63) మొదటి వికెట్‌కు కోహ్లీ(19)తో కలిసి 52 రన్స్..పడిక్కల్(18)తో కలిసి రెండో వికెట్‌కు 47రన్స్ జోడించాడు.అయితే 6పరుగుల తేడాతో 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.



మిడిల్ ఓవర్లలో వేగంగా వికెట్లు కోల్పోయింది. ఎంగిడి, కుల్‌దీప్, అక్షర్ పటేల్ తలా రెండేసి వికెట్లు తీసి ఆర్సీబీని కట్టడి చేశారు.

176 రన్స్ టార్గెట్‌తో బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీకి భువనేశ్వర్ ఝలక్ ఇచ్చాడు.నిస్సాంక(1), కరుణ్ నాయర్(5), సమీర్ రిజ్వీ(2)లను వెంటవెంటనే అవుట్ చేయడంతో ఢిల్లీ 18 రన్స్‌కే మూడు టాప్ ఆర్డర్ వికెట్లు కోల్పఓయి కష్టాల్లో పడింది.

నిలబడిన రాహుల్, స్టబ్స్

కేఎల్ రాహుల్(57), ట్రిస్టన్ స్టబ్స్(60 నాటౌట్) ఆదుకున్నారు.హేజిల్‌వుడ్ వేసిన ఓవర్లో రెచ్చిపోయిన రాహుల్ 6, 4, 4 బాదాడు. పవర్ ప్లేలో ఢిల్లీ మూడు వికెట్ల నష్టానికి 50 పరుగులు చేసింది.సుయాశ్ శర్ ఓవర్లో వరస బౌండరీ లతో.. ఈ ద్వయం 31 బంతుల్లో 50 రన్స్ జోడించింది. అర్ధ శతకం తర్వాత స్పీడ్ పెంచాలనుకున్న రాహుల్‌ను కృనాల్ పాండ్యా తెలివిగా ఔట్ చేశాడు. అనంతరం గెలుపు బాధ్యత తీసుకున్న స్టబ్స్.. సుయాశ్ ఓవర్లో బౌండరీలతో చెలరేగాడు. అయితే.. అక్షర్ పటేల్(26) రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగడంతో క్రీజులోకి వచ్చిన డేవిడ్ మిల్లర్(22 నాటౌట్).. భువీ ఓవర్లో సిక్సర్, ఆపై రసిక్ ఓవర్లో బౌండరీలు బాదాడు. దీంతో 10 బంతుల్లో 20 పరుగులుగా మారింది. షెపర్డ్ సంధించిన మూడు, నాలుగు బంతులను సిక్సర్లుగా మలిచిన మిల్లర్ ఐదో బంతికి బౌండరీ రాబట్టాడు. అంతే.. సొంతగడ్డపై ఆర్సీబీ చిత్తవ్వగా.. ఢిల్లీ క్యాపిటల్స్ విజయంతో మురిసింది.

ఉప్పల్‌లో అభిషేక్ పరుగుల ఉప్పెన

హైదరాబాద్, ఏప్రిల్18: సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ అభిషేక్ శర్మ(22 బంతుల్లో 59)... ఉప్పల్ స్టేడియంలో పరుగుల ఉప్పెన సృష్టించాడు. కేవలం 15బంతుల్లోనే మెరుపు హాఫ్ సెంచరీ సాధించాడు. సింగిల్‌తో పరుగుల ఖాతా తెరిచిన అభిషేక్... ముకేష్ చౌదరీకి సిక్స్‌తో స్వాగతం పలికాడు. మాథ్యూ షార్ట్ మూడో ఓవర్లో కూడా ఫ్రంట్‌ఫుట్‌పై వచ్చి భారీ సిక్స్ బాదాడు. కంబోజ్ మరో ఓవర్లో బ్యాక్ టు బ్యాక్ బౌండరీలతో అలరించాడు. ఇక మాథ్యూ షార్ట్ వేసిన 5వ ఓవర్లో అభిషేక్ ఆకాశమే హద్దుగా రెచ్చిపోయాడు. వరుసగా మూడు బౌండరీలు బాదిన అభిషేక్... చివరి రెండు బంతులపై రెండు సిక్సర్లతో విధ్వంసం సృష్టించాడు. చివరి బంతిని స్టాండ్స్‌లోకి పంపిన ఈచిచ్చరపిడుగు కేవలం 15 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. ఈ ఓవర్లో ఏకంగా 25రన్స్ సాధించాడు.తద్వారా సన్ రైజర్స్ తరఫున ఐపీఎల్‌లో వేగవంతమైన హాఫ్ సెంచరీ బాదిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. మొత్తంగా ఉప్పల్ మైదానంలో తన స్టయిల్ విధ్వంసంతో పూనకాలు తెప్పించాడు.అయితే.. ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ యశ్వీ జైస్వాల్ పేరిట ఉంది. 2023 సీజన్‌లో కేవలం 13 బంతుల్లోనే ఈ ఫీట్ సాధించాడు.

ఐపీఎల్ తరహాలో తెలంగాణ టీ20 లీగ్

హైదరాబాద్, ఏప్రిల్18: ఐపీఎల్ తరహాలో తెలంగాణ టీ20 లీగ్‌ను నిర్వహించేందుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సన్నద్ధమైంది.జూన్‌లో జరగనున్న ఈటోర్నమెంట్‌లో జట్ల యాజమాన్యం కోసం టెండర్ ప్రక్రియను హెచ్‌సీఏ ప్రారంభించింది. జట్టు యాజమాన్య హక్కులు మొదటి 5ఏళ్ల కాలానికి ఇవ్వబడతాయి. ఆ తర్వాత ప్రతి 3 ఏళ్లకు ఒకసారి రెన్యూవల్ చేస్తారు. ఒక్కో జట్టుకు కనీస బిడ్ ధర 3 కోట్లుగా నిర్ణయించారు. ఆటగాళ్ల జీతాలు, సిబ్బంది ఖర్చులు, వసతి, జెర్సీల ఖర్చులను ఫ్రాంచైజీ యజమానులే భరించాలి. కొత్త జట్లు కొనుగోలు చేసేందుకు ఆసక్తి ఉన్న సంస్థలు ఏప్రిల్ 28లోపు టెండర్ పత్రాలు సమర్పించాలి. ఏప్రిల్ 30న షార్ట్‌లిస్ట్ చేసిన ఫ్రాంచైజీలను ప్రకటించనున్నారు. ఈ టోర్నీలో మొత్తం 8 ఫ్రాంచైజీలు పాల్గొనున్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, నల్గొండ, మెదక్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ ప్రాంతాలను ప్రాతిపాదించారు. ఆఖరికి బిడ్డింగ్ ద్వారా 8 జట్లను ఖరారు చేస్తారు. ఈ టోర్నీ 21 రోజులు పాటు ఉప్పల్ మైదానం వేదికగా జరగనుంది. మొత్తంగా 32 మ్యాచ్‌లు జరుగుతాయి.

పంజాబ్ జైత్రయాత్రకు బ్రేక్ పడేనా?

న్యూచండీఘర్: శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో పంజాబ్ కింగ్స్.. ఈ ఐపీఎల్ సీజన్‌లో విజయవంతమైన జట్టుగా కొనసాగుతోంది. నేడు జరిగే రెండో మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది.ముంబైపై ఛేజింగ్‌లో అదరగొట్టిన పంజాబ్ కింగ్స్ ఈ మ్యాచ్‌కు ఫుల్‌జోష్‌తో సిద్ధమైంది.ఆడిన 5మ్యాచ్‌ల్లో నాలుగింట గెలుపొందగా, ఓ మ్యాచ్ వర్షార్పణం అయింది. మరోవైపు లక్నో వరుసగా రెండో మ్యాచ్ పరాజయాలతో ఉంది. చివరి మ్యాచ్‌లో ఆర్సీబీ చేతిలో 5 వికెట్ల తేడాతో ఓడింది. మార్క్‌రమ్, మిచెల్ మార్ష్, రిషబ్ పంత్ తమ స్థాయికి తగ్గ బ్యాటింగ్ కనబరచడంలో విఫలమవుతున్నారు. ముకుల్ చౌదరీ ఆశాకిరణంగా ఉన్నాడు.మహ్మద్ షమీ ప్రభావంతంగా బౌలింగ్ చేస్తూన్నా మిగతా బౌలర్లు విఫలమవుతున్నారు.ఈఏడాదివరుస విజయాలతో జోరుమీదున్న పంజాబ్‌ను లక్నో నిలువరించాలంటే బ్యాటింగ్, బౌలింగ్‌లో బ్రహ్మాండంగా రాణించాల్సి ఉంటుంది.

ఐపీఎల్‌లో నేటి మ్యాచ్

పంజాబ్ కింగ్స్	రాత్రి
V/S	7.30
లక్నో సూపర్ జెయింట్స్	గం.లకు

2025లో స్వల్ప తేడాతో రన్నరప్‌గా నిలిచిన పంజాబ్ ఈసారి ట్రోఫీ అందుకోవాలనే దృఢ సంకల్పంతో కనిపిస్తోంది. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని ఈ జట్టు మరోసారి ఆధిపత్యాన్ని చాటాలని భావిస్తోంది. ప్రభ సిమ్రాన్ సింగ్, ప్రియాన్ష్ ఆర్యా ఫ్లయింగ్ స్టార్ట్‌లు అందిస్తున్నారు. సర్పంచ్ సాబ్ శ్రేయాస్ అయ్యర్ మూడు హాఫ్ సెంచరీలతో సహా నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 203 రన్స్ చేశాడు. కూపర్ కానోలీ, మార్కస్ స్టోయినీస్, శశాంక్ సింగ్ కూడా పరుగుల వేటలో ఉన్నారు. అర్షదీప్ సింగ్, వైశాక్, చాహల్, బార్ట్‌లెట్, మార్కో జాన్సెన్ రూపంలో ప్రత్యర్థిని కట్టడిచేసే బౌలింగ్ సొంతం.

19వేల 221కోట్లకు పెరిగిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లాభాలు

ముంబయి, ఏప్రిల్ 18: ప్రైవేటురంగంలోని రెండో అతిపెద్ద బ్యాంకు అయిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నాలుగోత్రైమాసికంలో నికరలాభం 9 శాతం వృద్ధి సాధించింది. తక్కువ కేటాయింపుల కారణంగా నికరలాభాలు రూ.19,221 కోట్లకు పెరిగాయి. గత ఏడాది ఇదేకాలంలో 18,663.75 కోట్లు సాధించిన బ్యాంకు ఈసారి 19 కోట్ల పైచిలుకు నికరలాభం ఆర్జించింది. నికరవడ్డీ ఆదాయం కూడా పెరిగింది. 3.2శాతం పెరిగి 33,080 కోట్లుగా ఉంది.అదే గత ఏడాది ఇదే కాలంలో 32,070 కోట్లు మాత్రమే.

బ్యాంకు ఇతర రాబడులు నాలుగో త్రైమాసికంలో 13,200 కోట్లుగా ఉన్నాయి. వార్షిక పద్ధతిలోచూస్తే 9.7శాతంగా ఉన్నాయి. ఫీజులు, కమిషన్ల రూపంలో 8.1శాతం వార్షిక వృద్ధితో 9220 కోట్లు ఆర్జించింది. విదేశీ కరెన్సీ ఇతర డెరివేటివ్‌ల విభాగంలో రాబడులు 3.5శాతం పెరిగి 1490కోట్లుగా ఉంది. మార్కెట్ లాభాల పరంగా కూడా రెట్టింపు వృద్ధిని నమోదుచేసింది. 390 కోట్లనుంచి 820 కోట్ల రూపాయలు ఆర్జించి 110.3శాతం వృద్ధి నమోదుచేసింది. ఇక రికవరీలు, డివిడెండ్లరూపంలో రాబడులు రూ.1670 కోట్లవరకూ ఉన్నాయి. నిర్వహణ వ్యయాలు కూడా 5.2 శాతంపెరిగి 17,560 కోట్లనుంచి రూ.18,480 కోట్లకు పెరిగాయి. రాబడి వ్యయం నిష్పత్తిపరంగాచూస్తే 39.9 శాతంగా ఉన్నాయి బ్యాంకు నికరవడ్డీ ఆదాయం 3.38శాతంపెరిగింది. నికరవడ్డీ మార్జిన్ బ్యాంకు లాభదాయకతను నిర్దేశిస్తుంది. ఇక బ్యాంకు తక్షణ కేటాయింపులు ఈత్రైమాసికంలో 18శాతం తగ్గాయి. గత ఏడాది ఇదేకాలంలో 2837.86 కోట్లుకేటాయిస్తే ఈసారి నాలుగోత్రైమాసికంలో 2609,.57 కోట్లు కేటాయించింది.మొత్తం రుణ నిష్పత్తి వ్యయం 0.35శాతంగా ఉంది. బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 1.15శాతంగా ఉన్నాయి. బ్యాంకు డిపాజిట్లు రూ.28.51 లక్షలకోట్లుగా ఉన్నాయి. డిసెంబరు త్రైమాసికంతో పోలిస్తే 3.6శాతంపెరిగాయి. కాసా డిపాజిట్లు కూడా రూ.9.18 లక్షలకోట్లుగా ఉన్నాయి. మొత్తం మార్చి 31వ తేదీనాటికి డిపాజిట్లు రూ.31.05 లక్షలకోట్లు కాగా 14.4శాతం వృద్ధినిసాధించింది. కాసా డిపాజిట్ నిష్పత్తికూడా 12.3శాతం పెరిగింది. సేవింగ్స్ ఖాతా డిపాజిట్లు రూ.7.05 లక్షలకోట్లు, కరెంటుఖాతా డిపాజిట్లు రూ.3.54 లక్షలకోట్లుగా ఉన్నాయి. కాలపరిమితి డిపాజిట్లు రూ.20.45 లక్షలకోట్లుగా ఉన్నాయి. బ్యాంకు సగటు అడ్వాన్సులు రూ.29.64 లక్షలకోట్లుగా ఉన్నాయి.స్థూల అడ్వాన్సులు రూ.29.60 లక్షల కోట్లుగా ఉన్నట్లు బ్యాంకుప్రకటించింది.

ఐసిఐసిఐ నికరలాభం 12,630 కోట్లు

ముంబయి, ఏప్రిల్ 18: ప్రైవేటురంగంలోని బ్యాంకింగ్ దిగ్గజం ఐసిఐసిఐ బ్యాంకు నాలుగో త్రైమాసికంలో నికరలాభం 8.5శాతం వృద్ధిని నమోదుచేసింది.మార్చితో ముగిసిన చివరి త్రైమాసికంలో రూ.13,701.7 కోట్ల లాభం ఆర్జించినట్లు ప్రకటించింది. గత ఏడాది ఇదేకాలంలో 12,629.58కోట్ల నుంచి 8.5శాతం వృద్ధిని నమోదు చేసింది. బ్యాంకు నికరవడ్డీ ఆదాయం ఈ త్రైమాసికంలో 8.4 శాతం ఎరిగి రూ. 22,979 కోట్లకు పెరిగింది. అదే గత ఏడాది ఈ కాలంలో రూ.21,193 కోట్లు ఉంది. నికర వడ్డీ మార్జిన్‌కూడా 4.30శాతంనుంచి 4.32శాతానికి పెరిగింది. నికరవడ్డీ ఆదాయంలో ట్రెజరీ రాబడులు మినహాయిస్తే ఆ మొత్తం 5.6శాతంపెరిగి రూ.7415 కోట్లకు చేరింది.

బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సందీప్ బాత్రా మాట్లాడుతూ ట్రెజరీ నష్టాలు అనేవి మార్కెట్ కదలికలను బట్టి ఉంటాయన్నారు. ఆన్‌షోర్ మార్కెట్‌లో బ్యాంకు ఆర్బీఐ మార్గదర్శకాలను అనుసరించి తగ్గించిందని, దీనివల్ల ట్రెజరీ రాబడి రూ.109 కోట్లు తగ్గిందని చెప్పారు. అలాగే బ్యాంకు కేటాయింపులు కూడా తగ్గాయి. నాలుగో త్రైమాసికంలో గత ఏడాది 891 కోట్లనుంచి 96 కోట్లకు తగ్గాయి. దీనివల్ల స్థిరాస్థి ప్రమాణాలు కూడా పెరిగి రికవరీలు మెరుగు పడ్డాయి. మార్చి 31వ తేదీనాటికి బ్యాంకు తక్షణ కేటాయింపులు కింద రూ.13,100 కోట్లు చూపించింది. రిజర్వు బ్యాంకు మార్గదర్శకాలను అనుసరించి మూడో త్రైమాసికంలోనే రూ.1283 కోట్లు అదనపు స్థిరాస్థిప్రమాణాల కేటాయింపులు చేసింది. ఈ కేటాయింపులు ప్రాధాన్యతారంగాల్లో వ్యవసాయ రంగ పోర్టుఫోలియోకింద ఉన్నాయి.

బ్యాంకు డిపాజిట్లు కూడా 11.4శాతంపెరిగి 17.95 లక్షల కోట్ల రూపాయలకు చేరాయి. కరెంటు ఖాతా సేవింగ్స్ ఖాతాల నిష్పత్తి 38.6 శాతంగా ఉంది. అలాగే బ్యాంకు అడ్వాన్సులు కూడా 15.8శాతంపెరిగి రూ.15.54లక్షలకోట్లకు చేరాయి. రిటైల్ రుణరంగం 9.5శాతం వృద్ధిచెందింది. మొత్తం రుణపోర్టుఫోలియోలో 50.4 శాతం రిటైల్‌రుణాలే ఉన్నాయి. బ్యాంకు స్థిరాస్థి ప్రమాణాలు కూడా మెరుగయ్యాయి. స్థూల నిరర్థక ఆస్తులు 1.4శాతంగా ఉన్నాయి. నికర నిరర్థక ఆస్తుల నిష్పత్తికూడా ఈ త్రైమాసికంలో 0.33శాతం మాత్రమే ఉన్నట్లు తెలిపింది.ఏడాది మొత్తానికి ఐసిఐసిఐ నికరలాభం రూ.50,147 కోట్లకు పెరిగింది. బ్యాంకు బోర్డు డైరెక్టర్లు ప్రతి ఈక్విటీ వాటాకు రూ.12 డివిడెండ్ చెల్లింపులు సిఫారసుచేసారు. అలాగే దేశీయ మార్కెట్లనుంచి రూ.25వేలకోట్లు ప్రైవేట్ ప్లేస్‌మెంట్‌క ఇందనిధుల సమీకరణకు కూడా ఆమోదం లభించింది.విదేశీ మార్కెట్లకు డిపాజిట్‌పత్రాల రూపంలో రూ.1.50 బిలియన్ డాలర్లు జారీచేయాలని నిర్ణయించారు. అలాగే ఐసిఐసిఐ గ్రూప్ రిస్క్ అధికారి కింద ఉన్న శ్రీనివాస్ పదవీకాలాన్ని 2028 జులై31వరకూ పొడిగిస్తూ నిర్ణయించారు.

ఒక్క నెలలోనే కస్టమ్స్ వద్ద నిలిచిపోయిన

5 టన్నుల పసిడి, 8 టన్నుల వెండి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: కస్టమ్స్ విభాగం అధికారులవద్ద ఈనెల 1వ తేదీనుంచి ఇప్పటివరకూ ఐదు టన్నుల బంగారం, ఎనిమిది టన్నుల వెండి చిక్కుకునిపోయి ఉన్నట్లు తేలింది. డిజిఎఫ్‌టి అధికారుల అలసత్వంకారణంగాను, దిగుమతి అనుమతులు జాప్యం వల్ల టన్నులకొద్దీ విలువైన ఖనిజాలు కస్టమ్స్ అధీనంలోనే ఉండిపోయాయి. బులియన్ దిగుమతులకు ప్రభుత్వ అనుమతుల్లో జాప్యం వల్లనే ఇలా నిలిచిపోయినట్లు చెపుతున్నారు. అక్షయ తృతీయ కారణంగా బులియన్ రంగానికి భారీ స్థాయిలో దిగుమతులు వస్తుంటాయి. బ్యాంకులకు దిగుమతులుచేసుకునేందుకు కేంద్రం 15 బ్యాంకులకు అనుమతులిచ్చింది. దీనితో ఇపుడు ఈకస్టమ్స్ అధీనంలో ఉన్న బంగారం, వెండినిల్వలకు విముక్తి లభిస్తుందని అంచనావేస్తున్నారు.

గతనెలాఖరు వరకూ మాత్రమే బ్యాంకులకు బంగారం వెండి దిగుమతులకు అనుమతులున్నాయి. ప్రభుత్వ అనుమతి జాప్యం కారణంగా ఈనెలలో మొత్తం ఐదు టన్నుల బంగారం, ఎనిమిది టన్నుల వెండినిల్వలు కస్టమ్స్ వద్దనే నిలిచిపోయాయి. దీనికితోడు దేశంలోని వివిధ పోర్టుల్లో కూడా దిగుమతులు నిలిచిపోయాయి. ఈ జాప్యాంపై అటు డిజిఎఫ్‌టి, కస్టమ్స్ అధికారులు ఒకరిపై ఒకరు నెపం నెట్టుకొస్తున్నారని తేలింది. వాణిజ్యశాఖ నోటిఫికేషన్‌ప్రకారం 15 బ్యాంకులు దిగుమతులు చేసుకునేందుకు అనుమతులు పెందాయి. ఏప్రిల్ ఒకటినుంచి 2029 మార్చి 31వ తేదీవరకూ ఈ అనుమతులు అమలులో ఉంటాయి. సెజ్‌లు, లేదా ఎగుమతి ఆధారిత యూనిట్లనుంచి కాకుండా దిగుమతులు నిర్వహిస్తున్న వారికి ప్రత్యేక ప్రభుత్వ లైసెన్సులు తీసుకోవాలిస ఉంటుందని కూడా వెల్లడించింది. అక్షయతృతీయ కారణంగా చేసుకున్న దిగుమతులు నిలిచిపోవడంతో బ్యాంకులు కూడా ఆందోళన వ్యక్తంచేసాయి. ప్రభుత్వ అనుమతులతో ఇపుడు కస్టమ్స్ వద్ద ఉన్న ఈ దిగుమతులకు విముక్తి లభించనున్నది.

జియో ఫైనాన్షియల్స్ రాబడులు 1020 కోట్లు

ముంబయి, ఏప్రిల్ 18: జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ నాలుగోత్రైమాసికంలో 14శాతం నికరలాభాలు తగ్గాయి. లాభాలు మార్చితో ముగిసిన త్రైమాసికంలో రూ.272.2 కోట్లుగా ఉన్నట్లు కంపెనీ ప్రకటించింది. గత ఏడాది ఇదేకాలంలో కంపెనీకి రూ.316 కోట్లు లాభాలు వచ్చాయి. మొత్తం ఆదాయం కూడా 1020 కోట్లుగా ఉంది. అయితే గత ఏడాది వచ్చిన రాబడులు 518 కోట్లకు రెట్టింపుస్థాయిలో రాబడులు వచ్చాయి. మొత్తంవ్యయం మాత్రం 169కోట్లనుంచి ఒక్కసారిగా 720కోట్లకుపెరిగింది. ప్రతి ఈక్విటీ వాటాకు రూ.0.60 చొప్పున డివిడెండ్‌ప్రకటించింది. గ్రూపు చీఫ్ ఫైనాన్షియల్ అధికారిగా అన్నపూర్ణ వెంకటరమణన్‌ను నియమించింది. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లు రూ.243.95 వద్ద వారాంతంలో కొనసాగాయి. మొత్తం నిర్వహణ రుణ ఆస్తుల విలువలు రూ.25 వేల కోట్లుగా ఉన్నాయి. జియో పేమెంట్ సొల్యూషన్స్ మొత్తం చెల్లింపుల విలువలు రూ.50వేల కోట్లుగా ఈ ఏడాదిలోనమోదయ్యాయి. జియోఫైనాన్స్ యాప్‌లో 23 మిలియన్లమంది వినియోగదారులున్నారు. బిజినెస్‌ద్వారా రూ.1390 కోట్లు ఆర్జించింది. 54శాతం నికర ఆదాయాల్లో వృద్ధినమోదుచేసింది. దేశంలోమొత్తం 19వేల పిన్‌కోడ్‌ప్రాంతాలకు తమ సేవలు అందుతున్నట్లు ఎండి సిఇఒ హితేష్ సేథియా వెల్లడించారు. జియో పేమెంట్స్ బ్యాంకు డిపాజిట్‌బేస్ 544 కోట్లుగా ఉంది. 84శాతం వార్షిక వృద్ధిని సాధించింది.

మెటాలో 8 వేల మందికి ఉద్వాసన

శాన్‌ఫ్రాన్సిస్కో, ఏప్రిల్ 18: ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా మరోసారి భారీ ఉద్యోగాల కోతకు సిద్ధమవుతోంది. ఈ ఏడాది చేపట్టనున్న తొలగింపుల ప్రక్రియలో భాగంగా తొలి విడత లేఆఫ్స్‌ను మే 20న నిర్వహించనున్నట్టు తెలుస్తోంది. ఈ మొదటి రౌండ్‌లో ప్రపంచవ్యాప్తంగా సుమారు 10 శాతం అంటే దాదాపు ఎనిమిదివేల మంది ఉద్యోగులను తొలగించనున్నారని తెలుస్తోంది. కంపెనీ సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీపై వందల బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెడుతున్నారు. ఏఐ ఆధారంగా కంపెనీ పనితీరును సమూలంగా మార్చాలన్న ఆయన వ్యూహంలో భాగంగానే ఈ లేఆఫ్స్ చోటుచేసుకుంటున్నాయి. ఏఐ సాయంతో తక్కువ మంది ఉద్యోగులతో ముఖ్యంగా మేనేజ్‌మెంట్ స్థాయిలను తగ్గించి, అధిక సామర్థం సాధించాలని కంపెనీ భావిస్తోంది.

గ్లోబల్ మార్కెట్‌లో టెక్కీల కలవరం

ఐదేళ్లలో 10 లక్షల మందికి ఉద్వాసన



న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: గ్లోబల్ టెక్ మార్కెట్‌లో లేఆఫ్స్ కలకలం రేపుతోంది. మల్టీనేషనల్ కంపెనీ ఒరాకిల్ ఏకంగా 25వేలమంది ఉద్యోగులను తొలగించడం ఆందోళన కలిగించింది. భారత్‌లోనే 12వేల మంది బాధితులు ఉన్నారు. ఈక్రమంలో ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్స్ తాజా నివేదిక ఐటీ నిపుణులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. తాజా నివేదిక ప్రకారం 2021 నుంచి ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా టెక్ రంగంలో సుమారు 10 లక్షల మందికి పైగా ఉద్యోగాలు కోల్పోయారు. ఈ ఏడాది మొదటి త్రైమాసికంలోనే 80వేల మందిని కంపెనీలు ఇంటికి పంపాయి. 2026 చివరి నాటికి ఈ సంఖ్య 3 లక్షలు దాటే అవకాశం ఉందని ఒక అంచనా. ఒరాకిల్ 25వేలమందికిపైగాఉద్యోగుల తొలగించగా, అమెజాన్ దాదాపు 16వేల మందికి ఉద్వాసన పలికింది. ఇక మెటా విషయానికి వస్తే ఈ కంపెనీ సుమారు 2400 మందికిపైగా తొలగించింది. ఈ మొత్తం లే